పద్మపత్ర శతం[2] - నూరు తామర రేకులు उपर्युपरि विन्यस्य - ఒక రేకు మీద ఒకరేకు దొంతరగా నిల్పి सकृत्- ఒక మాటు, सूचिसंभेदात् - సూది చాత పొడవంగాను యంత యంత కాలమవునో ఆ కాలము క్షణమని చెప్పబడును - యీ క్షణం భరతశాస్త్రం మర్యాదను క్షణమని తెల్సుకొనేది - తర్కశాస్త్రం మొదలయిన మతాలయందైతేను, క్రియా క్రియతో విభాగో విభాగాత్పూర్వా సంయోగా నాశ ఉత్పన సంయోగోత్పత్తిः అనేటి న్యాయం చాతను ఒక రేకు పొడిచిన[3] కాలం నాల్గు క్షణాలాయ గనుక నూరు రేకులు పొడిచిన కాలమునానూరు క్షణాలాయనని తెల్సుకొనేది.

लवःक्षणैरष्टाभिस्स्यात् काष्ठाह्यष्टलवात्मिका।
अष्टौ काष्ठाः निमेषास्यान्निमेषैरष्टभिःकला[4]॥ 23॥

लवःक्षणैरष्टाभिस्यात् - ఆ క్షణాలు 8 అయితేను ఒక లవ అని యెడి కాళమవును. काष्ठा व्याष्टलवात्मिका - ఆ లవ కాళాలు 8 అయితేను ఒక కాష్ఠమనేది కాళమవును. अष्टौ काष्ठा निमेषा स्यात् - అష్టా కాళాలు 8 అయితేను ఒక నిమేష కాళమవును. निमेषैरष्टभिःकला - ఆ నిమేష కాళాలు 8 అయితేను ఒక కళ అనేటి కాళమవును.

कलाभ्यां [च][5] चतुर्भागश्चतुर्भागावनुद्रुतम्।
अनुद्रुताभ्यां बिन्दुश्च बिन्दुभ्यां तु लघुर्भवेत्।
लघुद्वन्द्वं गुरुश्चैकस्त्रिलघुः प्लुतमुच्यते[6]॥ 24॥

ఆ కళా కాళాలు రెండు అయితేను ఒక చతుర్భాగమవును. రెండు చతుర్భాగాలు అయితేను ఒక అనుద్రుతమవును. రెండు అనుద్రుతాలు అయితేను ఒక [द्रुतమవును. రెండు द्रुతాలు అయితేను ఒక][7] లఘువు అవును. రెండు లఘువులు గూడితేను ఒక గురు అవును. మూడు లఘువును గూడితేను ఒక

1. BK- p.132
2. A,B - omit
3. A,C - పెట్టిన
4. BK- p.132
5. Based on BK reading, p.132
6. BK- p.132
7. Suggested on the basis of the context, since this part is missing in the manuscripts.

ప్లుతమవును. ఇది కాలమనేటి ప్రాణమవును. ఈ కాలమనేటి ప్రాణం తాళంతోను సాక్షాత్సంభవించి చండితాళానకు నిర్వాహకం గాను ప్రాణమని తెలుసుకునేది.

[మార్గాः]

యికను మార్గమనేటి ప్రాణం రొండోది నిరూపిస్తూన్నాడు.

क्रियासमूहरूपायाः कलायाः स्थानमेव यत्।
तालमार्ग इति प्रोक्तः स चापि बहुधा स्मृतः[1]॥ 25॥

దక్షణమార్గమందు యెన్మిది క్రియలు ఒక కళ వార్తిక మార్గమందు నాల్గు మాత్రలు ఒక కళా యీ తీరున క్రియా సముదాయమే కళగా చెప్పుచున్నాడు గనుక. క్రియా సమూహరూపమైన కలాయాः - కళకు స्थానమేవ - స్థానమైన, यत् - యే వస్తువ ఆ వస్తువే तालमार्ग - తాళానకు మార్గమని प्रोक्तः- చెప్పంబడినది. स च - ఆ మార్గము बहुधा - అనేక మార్గాలుగాను स्मृतः- చెప్పంబడినది. ఆ అనేక మార్గాలకు భేదాలు చాత చెప్పేది కొరకు **శార్ఙ్గదేవునికి** సమ్మతమైన మార్గాలు చెప్పుచున్నాడు.

मार्गास्स्युस्तत्र चत्वारो ध्रुवश्चित्रश्च वार्तिकः।
दक्षिणश्चेति तत्रस्यात् ध्रुवके मातृका कला।
शेषेषु द्वे चतस्रोऽष्टौ क्रमान्मात्राः कला भवेत्॥ 26॥

ధ్రువమనిన్ని చిత్రమనిన్ని వార్తికమనిన్ని దక్షిణమనిన్ని, मार्गाः - మార్గాలు, चत्वारः నాల్గు విధాలు. स्युः - అవును, तत्र - ఆ నాల్గు మార్గాలలోనుంన్ను ధ్రువకే - ధ్రువమనేటి మార్గమందు मातृका - ఒకమాత్ర कला - కళా, स्यात् - అవును. शेषेषु - చిత్ర వార్తిక దక్షిణ మార్గాలయందు, क्रमात् - క్రమాననే, द्वे రెండున్ను चतस्रः - నాల్గున్ను, अष्ट - యెనిమిదిన్ని అయిన మాత్రలు కళా कला भवेत् - అవును. **ఇందుకు తాత్పర్యం** - ధ్రువమార్గమందు కళ అనంగాను ఒక లఘువు చిత్రమార్గమందు రెండు మాత్రలు, ఒక కళగాగూడేది. [వార్తిక మార్గమందు నాలుగు మాత్రలు ఒక కళగాగూడేది]. దక్షిణమార్గమందు యెన్మిది మాత్రలు ఒక కళగాగూడేది. యీ కళల మార్గాలు క్రియాల చాత నడిపించేది. **తాళకలావిలాసంవారికి** సమ్మతమైన మార్గాలను చెప్పుచున్నాడు.

[2]देशियोग्याः प्रदर्श्यन्ते मार्गाश्चत्वार एव च [3]।
चित्रश्चित्रतरश्चैव तथा चित्रतमः पुनः।
अतिचित्रतमश्चैव तेषां रूपमुदीर्यते[4]॥ 27॥

---

1. BK- p.486
2. C-Missing from here
3. BK- हि
4. BK- p.485

చిత్రమనిన్ని చిత్రతరమనిన్ని చిత్రతమమనిన్ని, అతిచిత్ర-తమమనిన్ని चत्वारः - నాల్గు, देशियोग्याः - దేశి తాళాలకు యోగ్యమైన मार्गः - మార్గాలు, प्रदर्श्यन्ते - చూపంబడుచున్నది. అని **తాళకలావిలాసంవారు** నాల్గు మార్గాలు చెప్పినారు. **సంగీతవిద్యావినోదం** వార్కి సమ్మతమైన మార్గాలను చెప్పుచున్నాడు.

दक्षिणो वार्तिकश्चित्रस्तत्र चित्रतरस्स्मृतः।
तथा चित्रतमश्च स्यात् अतिचित्रतमो मतः[1]।
षडेवं कथिता मार्गास्तत्स्वरूपं निरूप्यते[2]॥ 28॥

దక్షిణమనిన్ని,వార్తికమనిన్ని,చిత్రమనిన్ని,చిత్రతరమనిన్ని,చిత్రతమమనిన్ని, అతిచిత్రతమమనిన్ని ఆరు మార్గాలు కలవని **సంగీతవిద్యావినోదంవారు** చెప్పినారు. **జైనమతం వారి** మార్గాలను చెప్పుచున్నాడు[3].

दक्षिणो वार्तिकश्चैव चित्रश्चित्रतरस्तथा।
तथा चित्रतमश्चैव ह्यतिचित्रतमस्तथा॥ 29॥
चतुर्भागस्मृति[त्रुटी]श्चैवनुतृश्री[त्रुटी]र्घर्षणस्तथा।
अनुघर्षणकश्चैव स्प[व]रश्चापि प्रकीर्तितः॥ 30॥
सर्वेषां मतमाश्रित्य मार्गाः द्वादशगाः स्मृताः।
एतेषां मार्गभेदानां कलाभेदान्प्रचक्ष्महे।
तदर्धार्धार्धभेदेन शास्त्रतस्संप्रदायतः[4]॥ 31॥

దక్షిణమనిన్ని, వార్తికమనిన్ని చిత్రమని, చిత్రతరమని, చిత్రతమమని, అతిచిత్రతమమని,చతుర్భాగమనిన్ని,త్రుటియెని,అనుత్రుటియెనిన్ని,ఘర్షణమని, అనుఘర్షమని, స్వరమని, పన్నెండు మార్గాలు, సకల భరతులయొక్క మతాలు అనుసరించి చెప్పంబడు. एतेषां - ఈ, मार्गभेदानां - పన్నెండు మార్గాలకున్ను, कलाभेदान् - కళాభేదాలను, प्रचक्ष्महे - వివరింపుచున్నాడు. అదెటివలనంటెను, శాస్త్రంచాతనున్ను, సంప్రదాయంచాతనున్ను, तदर्धार्धभेदेन - దక్షిణమార్గమందు వకకళకు, యెన్ని క్రియాలు వచ్చునో ఆ క్రియాలు సగము వార్తిక మార్గానకు వచ్చును. ఆ వార్తిక మార్గ క్రియాల్లో సగం చిత్రతర [చిత్ర] మార్గానకు వచ్చును. యీ ప్రాకారాననే స్వరమనేటి పంనెండు మార్గం పర్యంతం అర్ధించుకొంట రాగాను పంనెండు మార్గాలకున్ను న్యూనాధిక భావం చాతను పంనెండు కళలు యేర్పడెను. ఈ అర్థమే మరిన్ని వివరించి చెప్పుచున్నాడు.

तत्र दक्षिणमार्गस्य मात्राष्टकमुदाहृतम्।
वार्तिके तु चतुर्मात्राः चित्रमार्गो द्विमात्रिकः॥ 32॥

1. B- तमः
2. BK- p.485
3. C-Missing upto this
4. BK- p.485

एकमात्राश्चित्रतरो ध्रुव[द्रुत]श्चित्रतमो मतः।
अतिचित्रतमे मार्गे सुधृतः[अनुद्रुतः] परिकीर्तितः॥ 33॥
चतुर्भागे तदर्धं स्यात् पलाशकलिकाकृतिः।
त्रुटौ[टी] तदर्धभागानुत्रुटौ[टी] स्यात्तु तदर्धकम्॥ 34॥
एतदर्धं घर्षणे तु तदर्धं चानुघर्षणे।
एतदर्धं स्वर[रे] प्रोक्तं सूक्ष्मतत्वार्थवेदिभिः [1]॥ 35॥

तत्र - ఆ పంనెండు మార్గాలలోనున్ను, दक्षिणमार्गस्य - దక్షిణమార్గానకు, मात्राष्टकं - యనిమిది మాత్రాలు, उदाहृतम् -వచ్చును. वार्तिकस्य - వార్తికమార్గానకు, चतुर्मात्राः - నాల్గు మాత్రాలు వచ్చును. చిత్రమార్గము - द्विमात्रिकः - రెండు మాత్రలు గలది. चित्रतरः - చిత్రతర మార్గము एक मात्रः - ఏకమాత్ర గలది. चित्रतमे - చిత్రతమమార్గమందు द्रुतो मतः - ఒక द्रुत వచ్చును. अतिचित्रतमे मार्गे - అతిచిత్రతమమనేటి మార్గమందు अनुद्दृतः- అనుదృత వచ్చునని परिकीर्तितः - చెప్పబడెను. चतुर्भागे - చతుర్భాగమనేటి మార్గమందు पलाशकलिकाकृतिः - మోదుగమొగ్గువంటి ఆకారం గలిగింది. तदर्धं - అనుదృతలో సగము, स्यात् - వచ్చును. त्रुटी - తృటీ మార్గమందు, तदर्ध भागः - చతుర్భాగానకు వచ్చినందులో సగం వచ్చును. अनुत्रुटी - అనుత్రుటి మార్గమందు, तदर्ध- త్రుటికి వచ్చునందులో సగం వచ్చును. घर्षणे तु- ఘర్షణ మార్గమందు, तदर्धं - అనుత్రుటితి వచ్చినందులో సగం వచ్చును. अनुघर्षणे - అనుఘర్షణ మార్గమందు, एतदर्धं - ఘర్షణానుకు వచ్చినందులో సగం వచ్చును. स्वरे - స్వర మార్గమందు, तदर्धं - అనుఘర్షణానుకు వచ్చినందులో సగం వచ్చును. सूक्ष्मतत्वार्थवेदिभिः- కాలసూక్ష్మం యెరింగిన భరతజ్ఞాల చాతను, प्रोक्तं - పలుకంబడినది. [2]అయితే మార్గాలు పండెండయితేను ప్రయోగానకు యేలరాక వున్నది అంటే చెప్పుచున్నాడు.

दक्षिणादिनवानां च तालकालो नियामकाः।
इतरेषां त्रयाणां च जिह्वायां स्वरतो मतः।
ते द्वादशविधा मार्गा अस्माभिरुदिताश्शुभाः[3]॥ 36॥

दक्षिणादिनवानां च - దక్షిణ మార్గం మొదలుకొని అనుతృటి పర్యంతం మున్ను తొమ్మిది మార్గాలకు, तालकालः - తాళానుకు వచెచేటి కాలాలు नियामकाः - జ్ఞాపకాలు, इतरेषां त्रयाणां - ఘర్షణం మొదలైన మూడు మార్గాలకున్ను, जिह्वायां- జిహ్వాయందు स्वरतः - స్వరము జ్ఞాపకమని, मतः - తెలుసుకొనేది. అని **జైనమతంవారు చెప్పినారు** గనుక. **తాళకలావిలాసం** వారు దక్షిణ-వార్తికాలు విడి, చిత్ర, చిత్రతర, చిత్రతమ,

1. BK- p.485, 486
2. C-Missing from here
3. BK- p.486

అతిచిత్రతమాలనేటి నాల్గు మార్గాలను అనుద్ధతం దనుకాను చెప్పినారు, **సంగీతవిద్యావినోదం వారు.**

दक्षिणो वार्तिकश्चित्रस्तत्र चित्रतरस्मृतः।
तथा चित्रतमश्च स्यात् अतिचित्रतमो मतः।
षडेवं कथिता मार्गाः तत्स्वरूपं निरूप्यते [1]॥37॥

ఆ ఆరు మార్గాలను చెప్పినారు. దక్షిణమని, వార్తికమని, చిత్రమని, చిత్రతరమని, చిత్రతమమని అతిచిత్రతమమని ఆరు మార్గాలకు చెప్పినారు. యీ ప్రకారం మతభేదం చాత అనేక మార్గాలు చెప్పి వుండంగాను **శార్ఙ్గదేవుండు** ధ్రువ, చిత్ర, వార్తిక, దక్షిణాలనేడి నాల్గు మార్గాలు చెప్పినందుకు **తాత్పర్యం** - ఏక మాత్రికయిన చిత్రతరమార్గానకు ధ్రువమనేటి వేరు పేరు పెట్టి ఆ ధ్రువం మొదలుగా నాల్గు మార్గాలు చెప్పునందువల్ల ధ్రువశబ్దాన్కు [2]ధృవः ధృవతమः చిత్రతమో మార్గోన్నస్తితి ధృవः[3] అనేటి వ్యుత్పత్తి చాతను చిత్రతర, చిత్రతమాలు రెండున్ను అర్థాలు ఆయెను. అనుద్రుతాదికంగల అతిచిత్రతమం మొదలైన కడమ యేడు మార్గాలున్ను లక్ష్యాలయందు కనిపించవు గనుక. ద్రుతగర్భిన చిత్రతమాంతముగా ఐదు మార్గాలున్ను చెప్పెను. అనుద్రుతము ద్రుత లఘువుల మీదం విరామమై నిలుచుగాని ప్రత్యేక తాళానకు అంగమై వుండదు. చతుర్భాగాదులైతే మరేమి చెప్పవలెగనుక అని **శార్ఙ్గదేవుండు** దక్షిణ వార్తిక చిత్రాలు మూడు మార్గాలున్ను ధ్రువ శబ్దంచాత చిత్రతర చిత్రతమాలల రెంటిని తీసుకొని ఐదు మార్గాలే నిర్ణయించినాడు. యీ ప్రకారాననే **సంగీతమార్గ వారున్ను** చెప్పినారు -

चित्रतरश्चित्रतमश्चित्रो वार्तिकदक्षिणौ।
कालविच्छिरिति ज्ञेयौ तालमार्गास्तु पञ्चधा॥38॥

చిత్రతర, చిత్ర[తమ], విచిత్ర[చిత్ర], వార్తిక, దక్షిణాలనే ఐదు మార్గాలు చెప్పినారు. **చతురసభావిలాసం వార్కి** సంమ్మతమైన మార్గాలు.

आलापमठे|मण्ठे|[4]स्त्वर्धेन्द्वसूरि[5]भिस्तु विरुच्यते।

ఆలాపమఠే[మంఠ] అనేటి తాళము अर्धेन्द्वः - వొక్క అనుద్రుతి అంగంగా గలిగినది सूरिभिः - విద్వాంసులచాతను, विरच्यते - పలుకంబడెను, అని అనుద్రుతం ప్రత్యేకం తాళంగా కల్పించినారని **సంగీతవిద్యావినోదం వారు** ఆరు మార్గాలు చెప్పినారు.

---

1. BK- p.485.This verse is the same as verse no. 28.
2. A-Missing from here
3. A-Missing upto this
4. This is suggested because the name of the tāla could probably mean one among the tāla-s with the suffix "manṭha"
5. A-शि

आलापमठे[मण्ठ] तालोऽस्ति मार्गदेशे[शी]विभेदतः।
तस्मात् पञ्चविधा मार्गाः परे पाण्डित्यशालिनः॥ 39॥

ఆలాపమఠే[మంఠ] అనేటి తాళము మార్గదేశి తాళాలయందు ప్రసిద్ధం కాదు గనుక. ఆ తాళం పుచ్చుకుని ఆరు మార్గాలు చెప్పినందు వల్ల తమ పాండిత్యం చూపుట కాని లక్ష్యమందు కనిపించదు. పన్నెండు మార్గాలవారైతేను కేవలం పాండిత్య పరులనేటిదిగాని లక్ష్యజ్ఞులు గాదని తెలుసుకునేది. మరిన్ని లక్ష్యజ్ఞులైన వారు అనుద్రుతం మొదలుగా ఆరు మార్గాలకు తెలియవచ్చుననిరాయనా, ఆ ఆరో మార్గమైన అతిచిత్రతమమున్ను ధ్రువ శబ్దం చాతనే వచ్చునని తెలుసుకునేది[1]. యీ మార్గము తాళానకు యెతిన ప్రాణమయ్యని అని ఆక్షేపం చేసి పరిహరిస్తున్నాడు.

तालो[ल]संबन्ध हीनोऽयं मार्गस्तत्प्राण एव च [न]।
अपि क्रियासमूहस्य चाश्रयत्वेन सम्मतः॥ 40॥

तालो[ल]संबन्ध हीनः - తాళంతో సంబంధం లేనటువంటి अयं मार्गः- ఈ చెప్పంబడిన మార్గము, तत्प्राण एव - ఆ తాళానకు ప్రాణము, न - కాదు. ప్రాణ మల్లాను ప్రాణితోడ సంబంధించి వుండవలె గనుక తాళ సంబంధిగాక వున్న మార్గము తాళానకు ప్రాణము గాదని ఆక్షేపము. యిందుకు పరిహారం. तथापि - అదైనాగానిన్ని- क्रिया समूहस्य - తాళ జ్ఞాపకమైన క్రియాసముదాయానకు आश्रयत्वेन[2] - ఆశ్రయమౌటచాతను తాళ సంబంధి అయిన క్రియతో సంబంధించ గనుక. మార్గమున్ను ప్రాణమని తెలుసుకునేది. ఇది మార్గమనేటి ప్రాణము.

[क्रिया]

క్రియా అనే ప్రాణము

मार्गो देशीगतत्वेन तत्राद्यस्य क्रिया द्विधा[3]।

ఆ కాల స్వరూపమైన తాళము, మార్గ తాళము దేశి తాళమని రెండు విధాలు చెప్పంబడెను. तत्र - ఆ రెండు తాళాలలోనుంన్ను आद्यस्य - మార్గ తాళం యొక్క क्रिया - క్రియా द्विधा - రెండు విధాలు. అది యే ప్రకారమంటే చెప్పుచున్నాడు.

निश्शब्दा शब्दयुक्ता च निश्शब्दा तु कलोच्यते[4]॥ 41॥

నిశ్శబ్ద క్రియ సశబ్ద క్రియ అని మార్గ క్రియల్లో రెండు విధాలు. నిశబ్ద క్రియకు కళ యనే పేరు చెల్లుగనుక ఆ నిశ్శబ్ద క్రియలు చెప్పుచున్నాడు.

---

1. C-Missing upto this
2. A,B-आश्रयमेन
3. BK- p.155
4. Cf. SR,5,4

स्यादावापोऽथ निष्क्रामो विक्षिप्तोधप्रदे[वे]शकः।
निश्शब्दे ते[निश्शब्दोऽत्र] चतुर्योक्त[धोक्तः][1] [2]सशब्दा च चतुर्विधा[3]॥ 42॥

निश्शब्द - నిశ్శబ్ద క్రియా, ఆవాపమని, నిష్క్రమమని, విక్షిప్త, ప్రవేశకమని చతుర్థ - ఈ నాలుగు విధాలన్ను ఉక్త - పలుకంబడును. సశబ్ద క్రియ చెప్పుచున్నాడు.

धृत[ध्रुव] शम्या तथा तालः सन्निपात इतिरितः।
पातः कला च संज्ञेया तासां लक्ष्माभिदध्महे [4]॥ 43॥

[5]सशब्दः -సశబ్ద క్రియ ధ్రువ, శమ్య, తాళ, సన్నిపాత - అని చతుర్థా - నాల్గు విధాలని పలుకంబడెను. ఆ సశబ్ద క్రియకు పాతము కళ అని రెండు పేర్లు కలవు. तासां- ఆ సశబ్ద నిశ్శబ్ద క్రియలకు, लक्ष्म - లక్షణమును, अभिदध्महे - వివరించేము.

आवापस्तत्र हस्तस्योत्तानस्यांगुलि कुञ्चनम्।

तत्र - ఆ క్రియలలోను, उत्तानस्य - దిలకలగా యత్తంబడినటువంటి[6] हस्तस्य - పతాకహస్త యొక్క, अंगुलि कुञ्चनम् - వ్రేళ్లు ముణుచుకుంచున్ను హస్తము కుంచించుట आवापः- అవాపమనంబడును[7].

निष्क्रामोऽधस्तलन्यस्यदंगुलीनां प्रसारणम्[8]॥ 44॥

अधस्तस्य - అరచేయి క్రిందుగా నిలిపిన ముష్టి హస్తం యొక్క अंगुलीनां - వ్రేళ్ల యొక్క प्रसारणम् - హస్తంతో గూడా చాపుట నిష్క్రమः క్రియా అనిపించుకునును[9].

क्षेपो दक्षिणपार्श्वश्चोत्तानस्य प्रसृतांगुलैः[10]।

उत्तानस्य - బేలకలుగా చాంపబడినటువంటిన్ని प्रसृतांगुलैः- చాంపబడిన వేళ్లుగలటువంటిన్ని, अस्य - ఈ హస్తంయొక్క दक्षिणपार्श्वे- దక్షిణ పార్శ్వమందు, क्षेपः - ప్రసరించేననుట विक्षेपः- విక్షేపమనిపించుకొనును.

विवर्तनं च हस्तस्य प्रविको[प्रवेशो]ऽधोमुखस्य च॥ 45॥

---

1. Readings are suggested based on BK- p.155
2. A,B-Missing from here
3. A,B-Missing upto this. BK- p.155, cf. SR,5,5
4. cf.SR,5,6
5. C- Commentary missing; from here the commenatary portion is either not found or given as a gist or summary in a single sentence. Thus it does not coincide with the other manuscripts
6. A - Missing
7. C- Commentary missing
8. cf. SR,5,7
9. C- Commentary worded differently
10. cf. SR,5,8ab

అదో ముఖంగా నిలిపిన, हस्तस्य - హస్తం యొక్క विवर्तनं - దక్షిణంగా రాని చుట ప్రవేశమనంబడును. యీ నాలుగున్ను మార్గ క్రియల్లో, నిశ్శబ్ద క్రియలు సశబ్దాలైన మార్గ క్రియలు చెప్పుచున్నాడు[1].

ध्रुवो हस्तस्य पातस्याच्चोटिकाशब्दपूर्वकः[2]।

चोटिकाशब्दपूर्वकः - చిటికె వేశి, हस्तस्य - హస్తం యొక్క, पातः- వ్రాల నిచ్చుట, ध्रुवः- ధ్రువ అనేటి క్రియ అనిపించుకొనును[3].

शम्या दक्षिणहस्तस्य तालो वामकरस्य तु।
उभयोस्सन्निपातस्य तासां मार्गवशान्मितिः [4]॥ 46॥

दक्षिणहस्तस्य - దక్షిణ హస్తమందు యెడమచేతి ఘాత శమ్య అనిపించుకొనును. वामकरस्य तु - యెడమ హస్తమందు కుడిచేతి ఘాత तालः - తాళమనిపించుకొనును. उभयोः - అభిముఖంగా నిలిపిన రెండు హస్తాల యొక్క ఘాత సన్నిపాతమవును. तासां - ఆ క్రియలకు, मार्गवशात् - ధ్రుత[వ] చిత్రలు మొదలైన मार्गवशान्मितिः - ప్రమాణమవును. యివి నాల్గున్ను సశబ్ద మార్గ క్రియలు - యిక దేశి క్రియలు చెప్పుచున్నాడు.

ध्रुवका सर्पिणी कृष्या पद्मिनी च विसर्जिता।
विक्षिप्ता च पताका च मात्रा स्यात्पतिताष्टमी[5]॥ 47॥

[6]ధ్రువక అని, సర్పిణీ, కృష్య, పద్మిని, విసర్జితా, విక్షిప్తా, పతాకా, పతిత - అని దేశి క్రియలు యెనిమిది, मात्रास्यात्पतिताष्टमी - అనంగాను దక్షిణ మార్గమందు యెనిమిది మాత్రలు గనుక. యీ యెనిమిది మాత్రలున్ను क्रमादष्टौ च दक्षिणे - అనేటి వచనం చాతను యెనిమిది దేశి క్రియలు అవుచున్నవి గనుక యెనిమిదో మాత్ర పతిత అనిపించుకునును.

सशब्दा ध्रुवका ज्ञेया सर्पिणी वामगामिनी।
कृष्या दक्षिणतः पातः पद्मिनी स्यादधोगतः[7]॥ 48॥
विसर्जिता बहु[हि][8]र्याता विक्षिप्ता कुञ्चितात्मिका।
पताका चोर्ध्वगमना पतिता करपातना[9]॥ 49॥

---

1. C- Commentary worded differently
2. cf. SR,5,9ab
3. C- Commentary missing
4. cf. SR,5,9cd-10ab
5. BK- p.156, cf. SR,5,12
6. C- Commentary worded differently
7. cf. SR,5,13
8. Based on the reading of BK and commentary
9. BK- p.156, cf. SR,5,14

[1]सशब्दा - హస్తం కూడిన హస్తం క్రియ, ध्रुवका ज्ञेया - ధ్రువకమని తెలియదగినది. **ఇందుకు తాత్పర్యం** వ్రాయుచున్నాడు.

पताका कर[2]हस्तस्य चांगुलीनां तलस्य च।
घात शब्देनयुक्ता या ध्रुवना[का][3] सैव कथ्यते॥ 50॥

पताका करहस्तस्य - పతాక హస్తం యొక్క అంగులీనాం - వేళ్లను తలస్య చ - ఆ హస్తం యొక్క అరచెయ్యెందు, घात शब्देनयुक्त - ఘాత వల్ల బుట్టిన శబ్దంతోడను కూడిన హస్త క్రియను ధ్రువకమనంబడును[4]. యీ ధ్రువక చోటికేకంటి వేరని తెలుసుకునేది.[5] सर्पिणी वामगामनी - పతాక హస్తంచాత యడమ భాగం చూపబడిన హస్తక్రియ సర్పిణి అనిపించుకొనును. कृष्या दक्षिणतः पातः - కుడి దిక్కు చూపుచూ అరచెయ్యి మీదుగా వ్రాలనిచ్చిన హస్తక్రియ క్రుష్య అనిపించుకొనును. पद्मिनी स्यादधोगतः - అరచెయ్యిలో గాను అధోముఖముగా పతాక హస్తక్రియ పద్మిని అనిపించుకొనును. विसर्जिता बहिर्याता - అరచెయ్యి క్రిందుగా పట్టిది పాటుగా నిలిపిన పతాక హస్తం యొక్క ఊర్ధ్వంగా నడిపించిన క్రియ విసర్జిత అనిపించుకొనును. विक्षिप्ता कुञ्चितात्मिका - అరచెయ్యి కిందుగా పతాక హస్తం నిల్పి తన దిక్కుకు కుంచించుట విక్షిప్తమనంబడును. पताका चोर्ध्वगमना - ఊర్ధ్వాగ్రంగా నిలుపంబడిన పతాక హస్తం యొక్క ఊర్ధ్వాగమనము పతాకమనంబడును. पतिता करपातना - అరచెయ్యి మీదుగా నిల్పిన పతాక హస్తం యొక్క పడుట పతిత అనంబడును. యీ యెనిమిది దేశి క్రియలన్నును ధ్రువక సశబ్ద క్రియనుంన్ను సర్పిణి మొదలైన యేడు క్రియలుంన్ను నిశబ్ద క్రియలని తెలుసుకొనేది. యీ క్రియలు ప్రయోగించి స్థలం చెప్పుచున్నాడు.

ध्रुवपाते प्रयोज्यास्ता नावापादौ कदाचन[6]।

ध्रुवपाते - ధ్రువ, శమ్య, తాళ, సన్నిపాతలనెడి సశబ్దాలైన[7] మార్గక్రియ-లయెందు ताः - ఆ ధ్రువక సర్పిణి మొదలైన[8] దేశిక్రియలు యెనిమిదిన్ని प्रयोज्याः - కూర్చదగినది. आवापादौ - ఆవాప, నిష్క్రామ, విక్షేప ప్రవేశాలనెడి నాలుగు నిశబ్ద క్రియల యందుంన్ను कदा चन - యన్నడును न प्रयोज्याः - కూర్చదగినవి కావు. యిక్కడ ध्रुवपाते అనేటప్పుడు హతా అంటేను సశబ్ద క్రియలకల్లా గ్రహణం కాంగాను ధ్రువాను సశబ్ద క్రియలలోనిది గనుక. ధ్రువకు గ్రహణమాయ గనుక, ध्रुवपात అనేటి చోట ధ్రువకు వేరే గ్రహణముయేల అంటెను ముందర గ్రంధాల యందున్ను పాత

1. C- missing from here
2. B- नार
3. Based on the reading of BK-p.156
4. A - Missing
5. A - తెలుపుమనెదిः
6. SR,5,15ab
7. A - Missing from here
8. A - Missing upto this

శబ్దం చాతను శమ్య మొదలైన మూడు క్రియలనే పుచ్చుకుంచున్నాడు గనుక పాత అంటే ధ్రువకు గ్రహణం గాక పొయ్యినని ధ్రువకు పృథిక్ గ్రహణం చేశినాడు.

మూలం[1].

ध्रुवके मात्रका कला शेषेषु द्वे चतस्रोऽष्टौ क्रमान्मात्रकला भवेत्।

అని సంఖ్యా నియమముతో కూడిన మాత్రలను చెప్పినందు వల్లను ఆ సంఖ్యతో కూడిన మాత్రలు యివి అనేటి నియమం లేకపోయినని శంక రాంగాను ఆ సంఖ్యతో కూడిన మాత్రలున్ను పేరు చెప్పుచున్నాడు.

ध्रुवकापतिते[ता] चित्र[त्रे]वार्तिका[के] त्वादिमे उभे।
अन्त्ये द्वे च प्रयु[यो]क्तव्ये क्रमादष्टौ च दक्षिणे[2]॥51॥

चित्र[त्रे] - చిత్ర మార్గమందు ध्रुवका पतिते[ता] - ధ్రువక పతితలనేటి రెండు క్రియలున్ను ఒక కళగా వచ్చును. వార్తిక మార్గమందు आदिमे उभे - మొదటివైన ధ్రువక సర్పిణులు రెండు अन्त्ये द्वे च - కడపటివైన పతాక పతిత రెండున్ను కూడా నాలుగు క్రియలున్నుఒక కళగా వచ్చును. ध्रुवकापतिते चित्रे అనేటి గ్రంథం చాతను చిత్ర మార్గమందుంన్ను వార్తిక మార్గమందున్ను దక్షిణ మార్గమందున్ను వచ్చేటి క్రియల పేరు చెప్పుటాయగాని ధ్రువ మార్గమందు వచ్చేటి క్రియ పేరు చెప్పంబడలేదు. ध्रुवके मात्रका कला అనేటి వాక్యంచాతను ధ్రువ మార్గమందు ఒక మాత్ర కళా చెప్పంబడే గాని ఆ మాత్రల పేర్లు చెప్పలేదు గనుక. ధ్రువ మార్గమందు యే క్రియ వచ్చునని ఆక్షేపించి పరిహరింబడుచున్నాడు.

ध्रुवे च मात्रानिर्देशो यद्यपि स्फुटं नोच्यते [3]।
तथापि पारिशेष्येण ध्रुवकैन निगद्यते॥52॥

ध्रुव - ధ్రువ మార్గమందు निर्देशः - యాక్రియ వచ్చునని स्फुटं - స్ఫుట మౌనట్టుగాను నోచ్యతే - చెప్పంబడలేదు. तथापि - అటైనాగానిన్ని पारिशेष्येण - పారిశేష్యే ప్రమాణంచాతను ध्रुवकैन - ధ్రువక అనేటి మార్గక్రియల్లోను సశబ్దక్రియ ప్రయోగింపందగినదని తెలుసుకొనేది. पारिशेष्य - మనంగాను ధ్రువ వ్యతిరేకమైన శమ్య తాళ సన్నిపాతాలు అక్కడక్కడ తరచుగా ప్రయోగింప్పందగినది గనుక, ధ్రువపాతానకు యెక్కడాను ప్రయోగం లేకపొయ్యి గనుక. ధ్రువ మార్గమందు ध्रुवके -ఏకమాత్రమై ప్రయోగింపందగినదని తెలుసుకునేది. కాగానే గ్రంథకారుడున్ను యీయర్థం మనస్సున బెట్టుకు ध्रुवके मात्रकाः कला అనిపలికెను. యిందుకు అర్థం. ध्रुवके - ధ్రువ మార్గమందు मात्रका - ఒక మాత్ర कला - ధ్రువకా అనేటి మార్గ సశబ్ద క్రియలలోని క్రియ ఆయనని తెలుసుకునేది. యిది క్రియ అనేటి ప్రాణములు.

---

1. This is a quotation from SR,5,10.
2. This verse is incomplete in A and the reading is found in B. SR,5,15cd-16ab
3. A,B read स्फुटमुच्यते, present reading is based on the commentary

యీ క్రియలు హస్తమందువున్నదౌకుంచుంన్ను తాళానకు జ్ఞాపకం గనుక తాళ ప్రాణమని తెలుసుకునేది.

[अङ्गं]

యికను అంగమనే ప్రాణము.

యికను అంగమనేటి ప్రాణము చెప్పుచున్నాడు. **చూడామణి వారి మతము.**

प्रस्तारे तालसंबन्धिन्यक्षरं स्याच्चतुर्विधम्।
संज्ञया तत्परिज्ञेयं द्रुतं लघु गुरु प्लुतम्[1]॥ 53॥

తాలసంబన్ధిని ప్రస్తారే తాళము వ్రాశి చూచేటప్పుడు అక్షరం - తాళసంబంధియైన అంగము, चतुर्विधम् स्यात् - [2]నాలుగు విధాలు అవును. तत्[3] - ఆ నాలుగు విధాలయిన అంగము, ద్రుతమనిన్ని, లఘువనిన్ని, గురువనిన్ని, ప్లుతమనన్ని, संज्ञया - ప్రత్యేకం పేర్లచాతను, परिज्ञेयं - తెలియదగినది. **ఇందుకు తాత్పర్యం** - అనుధృతము, ధృత లఘువుల మీద విరామమై నిలుచుగాని ప్రత్యేక అంగమై లక్ష్యమందుండదని అనుధృతం విడ్చి, నాలుగే అంగాలని **చూడామణి మతం** వారు అంగీకరించినారు. **ఆంజనేయ మతంవారు** యీతీరుననే చెప్పినారు[4].

[5]विरामद्रुतमात्रारव्य दीर्घल्प्लुत इति क्रमात्।
तालाक्षरं परिज्ञेयं विधायानुद्रुतं द्रुते॥ 54॥

द्रुत इत्युपलक्षणम् [?] - ద్రుతయందుగాని లఘువందుగాని अनुद्रुतं - అనుద్రుతను విధాయా - విరామంగాను నిల్పి క్రమాత్- క్రమాననే, विरामद्रुत- విరామద్రుతనున్ను, మాత్ర - లఘువున్ను, దీర్ఘా- గురువున్ను, ప్లుతా - ప్లుతమనేటి పేర్లు కలది, తాలాక్షరం - తాళాంగమని, परिज्ञेयं - తెలియదగినది. అని నాలుగే అంగాలని చెప్పినారు గనుక.[6] **తాళకళావిలాసం వారి మతం చెప్పుచున్నాడు.**

अनुद्रुतो द्रुतश्चैव लघुर्गुरु ततः परम्।
प्लुतश्चेतिक्रमेणैव तालाङ्गानि च पञ्चधा[7]॥ 55॥

[8]అనుద్రుత, ద్రుత, లఘువు, గురువు, ప్లుతమని క్రమేణైవ - క్రమంచాతనే, తాలాఙ్గాని - తాళాంగాలు, पञ्चधा - ఐదు విధాలని చెప్పినారు గనుక **ఇందుకు తాత్పర్యం** - కట్టలయందు వుదుట మొనగాలు గొనిపించెటప్పుడు వుదుమే ద్రుత

1. BK - p.250, cf. Saṅgītacūdāmaṇī, p.8, verse -60
2. A - Missing from here
3. A - Missing upto this
4. C - this commentary is worded differently like a summary
5. C - Missing from here
6. C - Missing upto this.
7. BK - p.250
8. C - this commentary is worded differently like a summary

కాలమున్ను మొనగాలు అనుద్రుతకాలం నడుచు గనుక. నాట్యమందు అనుద్రుత ప్రత్యేకం రాంగాను అనుద్రుత ప్రత్యేకం తాళమై వుండవలెను. లేకుంటె అంగమైనా అయివుండిగాని ద్రుత లఘువుల మీద విరామమై వుండదనేటి అభిప్రాయం చాతను, ఐదు అంగాలని **తాళకలావిలాసంవారు** చెప్పినారు. యీ అంగాలకు ఆకారాలు చెప్పుచున్నాడు.

అనుద్రుతస్వరూపం యత్తద్బాలేన్దుకలాత్మకమ్।
ద్రుతస్తు వలయాకారో లఘురూర్ధ్వశరాకృతిः।
గురుర్వక్రధనుర్జ్ఞేయः ప్లుతస్తు శిఖరో గురుः॥ 56॥

[1]అనుద్రుతస్వరూపం - అనుద్రుతాకారం బాలేన్దుకలాత్మకమ్ - విదియ నాటి చంద్రుని వలెనే వుండవలెను. ద్రుతస్తు - ద్రుతైతేనో, వలయాకారः - వలయంవలెనే వుండవలెను. లఘుः - లఘువు, అర్ధశరాకృతిः - అంపకలలో సగంవలెనే వుండును. గురుः - గురువు వక్రధనుర్జ్ఞేయः- వలయితమైన అగ్రంగలిగిన ధనుస్సు వలెనె వుండును. ప్లుతः - ప్లుతము, శిఖరः - శిఖరేఖతో గూడిన గురువు యొక్క ఆకారం కల్గినది. వీటి ఆకారాలు - U, O, I, S, Ś. మరి ఒక ప్రకారం గురువు "8". యీ [ఇవి] ఆకారాలు[2]. యీ అంగాలకు అధిదేవతలు చెప్పుచున్నాడు.

ద్రుతేऽస్మిన్ దేవతా శమ్భుः లఘోరద్రిపతేస్సుతాः।
గౌరీశివౌ చ గురుణి ప్లుతే బ్రహ్మాదయः త్రయः॥ 57॥

అస్మిన్ద్రుతే- యీ ద్రుతయందు, శమ్భుः - ఈశ్వరుడు అధిదేవత. లఘు - లఘువందు, అద్రిపతేస్సుతాः - పార్వతి అధిదేవతా గలది. గౌరీశివౌ- పార్వతీపరమేశ్వరులు గురువుకు రెండు లఘువులు గనుక. వారిలిద్దరు అధిదేవతలని తెలుసుకునేది. ప్లుతే - ప్లుతమందు బ్రహ్మాదయస్త్రయः - బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురున్ను అధిదేవతలు. ఇది **ఐదు అంగాల వారి మతము**. యీ ఐదు అంగాలకున్ను ప్రత్యేక నామధేయాలు చెప్పుచున్నాడు.

అనుద్రుతం చార్ధచన్ద్రం వ్యఞ్జనం చానునాసికమ్।
అవ్యక్తం చేతి పఞ్చైతే పర్యాయాస్స్యురనుద్రుతే॥ 58॥

అనుద్రుతమనన్ని, అర్ధచంద్రమనన్ని, వ్యంజనమనిన్ని, అనునాసికమనిన్ని, అవ్యక్తమనిన్ని, యీ అయిదుంన్ను అనుద్రుతానుకు పేర్లని తెలుసుకునేది. యికను ద్రుతకు -

అర్ధమాత్రం ద్రుతం వ్యోమం బిన్దుశ్చ వలయం ద్రుతే।

అర్ధమాత్రమని ద్రుతమని వ్యోమమని బిందువని వలయమనేటి యీ ఐదున్ను ద్రుత పేర్లని తెలుసుకునేది. యిక లఘువుకు.

---

1. C - this commentary is worded differently like a summary
2. A - Missing

मात्रकं सरलं ह्रस्वं लघुश्चैव कला लघुः॥ 59॥

मात्रकं सरलं ह्रस्वं लघुः - మాత్ర, సరళ, హ్రస్వం, కళా, లఘువు - యీ ఐదు లఘు పేర్లని తెలుసుకునేది. యికను గురువుకు.

द्विमात्रकं गुरुर्वक्रं दीर्घं च यमलं गुरौ।

ద్విమాత్రం, గురువు, వక్రం, దీర్ఘం, యమళం - యీ ఐదున్ను గురువు పేర్లు. యికను ప్లుతానకు.

प्लुतं त्रिमात्रकं तद्वत्त्यंगं सामोद्भवं प्लुते॥ 60॥

ప్లుతం, త్రిమాత్రకం, సామోద్భవం, తద్వత్త్యంగం - యీ నాలుగున్ను ప్లుతం పేర్లు. యీ అనుద్రుత, ద్రుత, లఘు, ప్రమాణం తెలిసేటందుకు వర్ణ ప్రమాణం చెప్పుచున్నాడు.

[1]अनुद्रुतस्त्वेकवर्णो द्रुतो वर्णद्वयात्मकः।

अनुद्रुतः - అనుద్రుతము, एकवर्णः "क" అనేటి ఒక లఘ్వక్షరోచ్చారణ కాలం గలిగినది. द्रुतो वर्णद्वयात्मकः - ద్రుతము వర్ణద్వయా "క", "చ" అనేటి రెండు లఘ్వక్షరోచ్చారణ కాలం గలిగినది. అనుద్రుతో ద్రుతయందు వ్యంజనాది విశేష సంజ్ఞలు గలిగినందుకు జ్ఞాపకం చెప్పుచున్నాడు.

अनुद्रुतस्त्वेक वर्णः प्रक्रमाद्व्यञ्जनं भवेत्।
वर्णद्वय द्रुत तस्माद्व्यञ्जनाख्या ततो न हि॥ 61॥

अनुद्रुतः - అనుద్రుతము, व्यञ्जनं भवेत् - వ్యంజనమనే పేరు గలిగింది అవును. అది యేతీరంటే - జ్ఞాపకం చెప్పుచున్నాడు. एकवर्ण प्रक्रमात् - एकवर्ण - ఒకవర్ణం యొక్క प्रक्रमात् - ఉచ్చారణకాలం గలుగుటవల్లను. **ఇందుకు తాత్పర్యం** - प्रक्रमात् अचः स्वरः हलो व्यञ्जनानि అనేటి వ్యాకరణ సూత్రం చాతను అచ్చులకు స్వర సంజ్ఞానున్ను క ఖ లైన హల్లులకు వ్యంజన సంజ్ఞానున్ను విధించినాడు గనుక. క ఖ లంన్ని వ్యంజనాలని పించుకునేదనుకు ఒక వ్యంజమోచ్చారణ కాలం గలిగి అనుద్రుత వ్యంజనమనిపించుకునెను. ద్రుతము వర్ణద్వయము క చ అనేటి రెండు లఘ్వక్షరోచ్చారణ కాలం గలిగింది. तस्मात् - అదికారణం వల్లను ततः - ఆ ద్రుతయందు व्यञ्जनाख्या - వ్యంజనమనేటి సంజ్ఞ, न हि - లేదు. ఇందుకు భావం. హల్లులకు వొకొక్క అక్షరానకు వ్యంజన సంజ్ఞగాని రెండు అక్షరాలు గూర్చి ఆ యక్షరాలు యందున్ను व्यसर्जवृत्तिः - అయిన వ్యంజన సంజ్ఞ లేదు గనుక. రెండు అక్షరాలు గలదని ద్రుతయందు వ్యంజన సంజ్ఞలేదని తెలుసుకునేది. లఘు గురు ప్లుతాదులకు విశేష సంజ్ఞకు జ్ఞాపకం చెప్పుచున్నాడు.

गपयोर्व्यापकः यद्वत् अस्ति निश्शब्दसंयुतम्।
तद्वदस्ति लघुर्मात्रा व्यापकाख्या ततो न हि॥ 62॥

1. C - Missing from here

गयो - గురు ప్లుతాదుల యందు, यद्वत् - ఏ తీరుగనైనానేమి వ్యాపకం సశబ్దక్రియతో గూడిన లఘువు अस्ति - కద్దు, तद्वत् - ఆ తీరుననే, लघुः - లఘువుకున్ను సశబ్దక్రియతో గూడుట కద్దు. అయినాగానిన్ని గురు ప్లుతాదులలో వుండేటి సశబ్ద లఘువు వ్యాపక సంజ్ఞ కద్దుగాని ప్రత్యేకంమంగమైన ఏక లఘువు సశబ్ద లఘువు. అయినాగానిన్ని ఏక లఘువుకు వ్యాపక సంజ్ఞ లేదు అందుకు జ్ఞాపకం చెప్పుచున్నాడు. निश्शब्दसंयुतम् - గురు ప్లుతాదులతో ఉండే సశబ్ద లఘువు ఒక నిశబ్ద లఘువుతో గూడి వృద్ధి బొంది గురువు ఆయను. రెండు నిశ్శబ్ద లఘువులతో గూడి వృద్ధి బొంది ప్లుతమాయ గనక. ఆ లఘువుయందు వ్యాపక సంజ్ఞయం కద్దు. ఒక సశబ్ద లఘువందు వృద్ధి బొంద లేదు గనుక. మాత్రాలనేటి సంజ్ఞగాని వ్యాపకమనేటి సంజ్ఞలేదని తెలుసుకునేది. ఆరో అంగం **కద్దనే వారి మతం** చెప్పుచున్నడు.

हंसपादं काकपादं षष्ठांगं केचिदूचिरे।
चतुर्भिर्लघुभिर्युक्तं निश्शब्दे चित्रतालके[1]॥ 63॥

నాలుగు నిశ్శబ్ద లఘువులతో గూడినది హంసపాద, కాకపాదమని పలుకంబడును. యీ అంగము అనుద్రుత ద్రుత లఘు గురు ప్లుతాదులయ్యి ఐదు అంగాలకంటె వేరే అయ్యి ఆరో అంగము కద్దు. యీ అంగము మార్గతాళాలయందు రాదు. చిత్ర తాళాలయందు వచ్చునని, केचित् - **తాళకలావిలాసం వారున్ను చతురసభావిలాసం వారున్ను** के उचिरे - చెప్పినారని తెలుసుకునేది. లఘువుకు భేదం చెప్పుచున్నాడు.

चतुर्वर्णै त्रिभिर्वर्णैस्सप्तवर्णैश्च पञ्चभिः।
नववर्णैर्लघुर्भिन्न चतुरश्रादि जातिमान्[2]॥ 64॥

చతురశ్ర లఘువు తిశ్ర మిశ్ర ఖండ సంకీర్ణ లఘువులని ఐదు జాతుల లఘువులు కలవని చెప్పుచున్నాడు. నాలుగు లఘ్వక్షరాలు ఉచ్చరించిన కాలం గలిగింది చతురశ్ర లఘువు. మూడు లఘ్వక్షరాలు ఉచ్చరించిన కాలం తిశ్ర లఘువు. ఏడు లఘ్వక్షరాలు ఉచ్చరించిన కాలం గలిగింది మిశ్ర లఘువు. ఐదు లఘ్వక్షరాలు ఉచ్చరించిన కాలం ఖండ లఘువు. తొమ్మిది లఘ్వక్షరాలు ఉచ్చరించిన కాలం గలిగింది సంకీర్ణ లఘువు. యీ ఐదు జాతుల లఘువులు కలవని యిది **తాళకలావిలాసం వారి మతం, నృత్త చూడామణి వారి మతం.**

पञ्चवर्णैर्लघुश्चैक सर्वजातीयतालके।
अन्येषां कल्पनामात्रं न तु लक्ष्यानुसारतः॥ 65॥

---

1. BK- p.6, 250
2. BK- p.250

చతురశ్ర, తిశ్ర, మిశ్ర, ఖండ, సంకీర్ణ జాతులు గల తాళాలయందు వుండేటి లఘువు ఒకటి గాని అనేకము గావు. ఆ ఒక[1] లఘువున్ను ఐదు[2] లఘ్వక్షరోచ్చారణ గలిగింది అటు గనుక. లఘువు వొక్కటి చతురశ్ర తిశ్ర మిశ్ర ఖండ సంకీర్ణ లఘువులు గలవని కల్పించుట తమ పాండిత్యం చూపుటగాని न तु लक्ष्यानुसारतः - లక్ష్యమందు ఐదు[3] జాతుల లఘువులు వుండంగా చెప్పుటగాదని **నృత్తచూడామణి వారు** పలుకుదురు. **ఆంజనేయ మతం వారు** లఘువులు రెండు విధాలని చెప్పినారు.

लघुश्च द्विविधः प्रोक्तः स्वतन्त्रजातिभेदतः।
चतुर्वर्णैस्त्रिभिर्वर्णैस्तयोर्मितिरुदीरिता [4] **॥ 66॥**

లఘువులు రెండు విధాలుంన్ను యే తీరంటి చెప్పుచున్నాడు. स्वतन्त्रजातिभेदतः - స్వతంత్ర జాతులనంగాను చతురశ్ర త్రయశ్ర జాతులు రెండివల్లనున్ను, చతురశ్ర లఘువున్ను త్రయశ్ర లఘువున్ను అనేటి, రెండు లఘువులు గలవు. ఆ రెండు లఘువుల కున్ను కాలమానం चतुर्वर्णैः - నాలుగు లఘ్వక్షరాలు వుచ్చరించిన కాలం కలది చతురశ్ర లఘువున్ను మూడు లఘ్వక్షరాలు ఉచ్చరించిన కాలం తిశ్ర లఘువుకు వచ్చునని యీ రెండు లఘువులకున్ను మితి తెలుసుకునేదని **ఆంజనేయ మతం వారు** చెప్పినారు. యీ లఘు భేదం ఆశ్రయంచిన కళాంశిక కళవరం కడకట్టు మొదలయినవి కూర్చేటందుకు

कलांशिकाश्च पाटस्यात् प्रयोगो लघुभेदतः।
सर्वजातीयतालानां तन्मूलत्वाच्च तस्य हि॥ 67॥

सर्वजातीयतालानां - చతురశ్ర తిశ్ర మిశ్ర ఖండ సంకీర్ణ జాతులు తాళాల యొక్క కళాంశికాదులు గీత ప్రబంధాదులు మొదలైనవాంటియందు పాటక్షర ప్రయోగం ఆయా లఘు కాలమనుసరించి చేశేది గద. యిందుకు భావము. **తాళకలావిలాసం వారికి** ఐదు జాతుల లఘువులు గలవు గనుక. చతురశ్ర జాతి తాళానకు కళాంశికాదులు కూర్చేటప్పుడు నాలుగు లఘ్వక్షర కాలాలు గల లఘువును అనుసరించి కూర్చవలెగాని త్రయశ్ర మిశ్ర లఘువులననుసరించి కూర్చరాదు. త్రయశ్ర లఘు కళాంశికాదులు గూర్చేటప్పుడు మూడు లఘ్వక్షర కాలం లఘువును అనుసరించి కూర్చవలెను. యీ తీరుననె మిశ్ర ఖండ సంకీర్ణ జాతులకున్ను ఆయా లఘు కాలభేదమనుసరించె కళాంశికాదులు కూర్చివలెను. **నృత్తచూడామణి వారి మతమందు** సకశ్ర[ల] తాళాలకున్ను ఐదు అక్షరకాలం ఉచ్చరించె కాలం గల లఘువు ఒకటి గనుక. చతురశ్రాది జాతులతోను యే జాతి తాళానుకు కళాంశికాదులు గూర్చినాను పంచ లఘ్వక్షరోచ్చారణా కాలప్రమాణమె అనుసరించి కూర్చేది. **ఆంజనేయ మతం వారికి** విశేషం కద్దు. వారి మతమందు చతురశ్ర త్రయశ్ర

1. A - Missing
2. A - Missing
3. A - Missing
4. BK- p.250

లఘువులని రెండు విధాలు గలవు గనుక. చతురశ్ర జాతి తాళ కళాంశికాదులు చతురశ్ర లఘువుననుసరించిన్ని, త్రయశ్ర జాతి తాళానుకు ఆ లఘు భేదం చాత కళాంశికాదులు గూర్చేది. మిశ్ర జాతికి చతురశ్ర మాత్రలు నాలుగున్ను త్రయశ్ర జాతి మాత్రలు మూడున్ను కూడా యేడు మాత్రలు మిశ్ర జాతి తాళామాయె గనుక. నాలుగు మాత్రల పర్యంతమున్ను ఆ చతురశ్రం అనుసరించిన్ని కడదు మూడు మాత్రలకన్ను త్రయశ్ర జాతిననుసరించి కూర్చేది. ఖండ జాతి తాళాన్కు త్రయశ్ర జాతి మాత్రలు మూడున్ను చతురశ్ర మాత్రలు రెండుంన్ను కూడా ఐదు మాత్రలు ఖండ జాతి తాళమాయను గనుక. మూడు మాత్రల పర్యన్తమున్ను త్రయశ్ర లఘువుననుసరించి కడమ రెండు మాత్రలకున్ను చతురశ్ర లఘువు ననుసరించి కూర్చేది. సంకీర్ణ జాతి తాళానకు కూర్చేటప్పుడు మిశ్ర మాత్రలు యేడున్ను చతురశ్ర మాత్రలు రెండున్ను కూడా తొమ్మిది మాత్రలున్ను సంకీర్ణ జాతి తాళమాయ.[1] నాలుగు మాత్రలు గనుక చతురశ్ర లఘువుననుసరించిన్ని, మూడు మాత్రలు గనుక త్రయశ్ర లఘువుననుసరించిన్ని, కడమ రెంటికిన్ని చతురశ్ర లఘువుననుసరించిన్ని, కళాంశికాద్యక్షరాలు కూర్చేది. యీ తీరున మత భేదాలచాత లఘు భేదాలు తెలిసి కళాంశికాదులుకూర్చవలెనని తెలుసుకునేది. యిప్పుడు అంగమనేటి ప్రాణాలకున్ను కాలమనేటి ప్రాణానకున్ను భేదం లేదు గనుక, యీ రెండు తాళానుకు ప్రాణాలు యే తీరున అయ్యనని శంకించి పరిహరింపుచున్నాడు[2].

अङ्गस्य कालभेदो नास्तीति यद्यपि तद्ध्रुवम्।
अपि कालत्वमङ्गत्वं[3] क्रमव्युत्क्रमभेदतः[4] ॥ 68 ॥

అనుద్రుత, ద్రుత, లఘు, గురు, ప్లుత అనేటి అంగాలు తాము అనుద్రుత కాలము లఘుకాలము గురు కాలము ప్లుత కాలము గాని మరి ఒకటి కాదు గనుక. అంగాలనంగా కాలమే ఆయ గనుక. కాలాంగాలకు భేదము లేదు గనుక కాలాంగాలు రెండున్ను ప్రాణాలనే మాట కూడదు. ధ్రువం నిశ్చయము. ఇదిని ఆక్షేపము వస్తేను ఇందుకు పరిహారం. तथापि - అటైనగానిన్ని కాలము అంగమున్ను ప్రత్యేకమని తెలుసుకునేది. అదియేతీరంట చెప్పుచున్నాడు. क्रमव्युत्क्रमभेदतः - క్రమాన నడిచిన కాలము కాలమనేటి ప్రాణమున్ను, వ్యుత్క్రమాన నడిచె కాలము అంగమని కాలాంగాలకు భేదం తెల్సుకునేది. యిందుకు భావము. అనుద్రుతలు రెండైతేను ఒక ద్రుత. ద్రుతలు రెండైతే ఒక లఘువు. లఘువులు రెండైతే గురువు అని, యీ తీరున క్రమాన నడిచిన కాలము కాలమనేటి ప్రాణము అంగమైతేను తాళమందు గుర్వు నడిచిన తర్వాత లఘువు నడుచునుకున్ని దిక్కుల ప్లుత నడిచి లఘువుగాని ద్రుతగాని నడుచు గనుక. వ్యుత్క్రమా నడిచిన కాలము అంగమనేటి

1. A - Missing
2. C - Missing upto this
3. A, B - कालत्वमङ्गत्वे
4. BK- p.250

ప్రాణమని కాలాంగలుకు భేదంలేదని తెల్సుకునేది. యీ అంగమనేటి ప్రాణము తాళావయవమవుచున్న తాళసంబంధి గనుక. తాళ ప్రాణమని తెలుసుకునేది. యిది అంగమనేటి ప్రాణము.

[ग्रहः]

యింకను గ్రహ ప్రాణానకు లక్షణం.

[1]ग्रहशब्दो घञन्तो[2] वा कर्मसाधकनयेन[3] वा।
आद्ये नृत्तादिसंबन्धो ग्रह इत्यभिधीयते।
अन्ते नृत्तादिकं चैव ग्रह इत्यभिधीयते॥ 69॥

గ్రహ అనేటి శబ్దము ఘఙ ప్రత్యయాన్యమోలె కర్మ సాధనమో ఘఙ ప్రత్వయాన్యమైన పక్షమందు గ్రహణమెవ గ్రహ అనేటి వ్యుత్పత్తిచాతను గ్రహమంటె సంబంధం వచ్చు గనుక. తాళానకు నృత్త గీత వాద్యంతోటి గ్రహమని చెప్పంబడును. కర్మ సాధనమైన పక్షమందు గృహ్యన్తేస్వ సంబంధితయా నృత్తాదికమని హేళేన అనేటి వ్యుత్పత్తిచాతను నృత్త గీత వాద్యాలు మూడున్ను గ్రహమనే తెలుసుకునేది. యీ గ్రహంయెన్ని విధాలని అడ్డంగాను గ్రహంభేదం చెప్పుచున్నాడు.

समादितोनागतश्च ग्रहस्ताले त्रिधा मतः।

ताले - తాళమందు సమ గ్రహమనిన్ని అతీత గ్రహమనిన్ని అనాగత గ్రహమనిన్ని గ్రహాలు మూడు విధాలు గలవు, యీగ్రహాలలోను సమ గ్రహానకు లక్షణం చెప్పుచున్నాడు.

गीतादि समकालस्तु समपाणिस्समग्रहः[4]॥ 70॥

गीतादि - నృత్త గీత వాద్యాలతోడను, समकालः సమానమైన కాలంగలటువంటిన్ని, समपाणिः - యిక్కడ పాణిః అనంగాను హస్తము అర్థం కాదు. హస్త ఘాతల చాత తెలియదగిన తాళమే అర్థం చేసుకోవలె గనుక. సమానమైన పాణిః తాళము గలిగిన గ్రహము సమగ్రహమనంబడును. యిందుకు భావము. నృత్త గీత వాద్యాలతోడను, ఆదిమధ్యావసానాల యందు న్యూనాధిక భావంలేకనది సంబంధించి నడిచే నాయనా ఆ సంబంధం ఘఙ ప్రత్యయాన్తమైన పక్షమందు సమగ్రహమనంబడును. కర్మసాధనమనేటి పక్షమందు నృత్త గీత వాద్యాలే తాళంతో ననుసరించగా సంబంధించినదౌ కొంచున్ను సమగ్రహమనంబడును. అతీత గ్రహానకు లక్షణం.

आदौ पाणिपतितस्यागीतादौ [पाणिरतीतः स्याद्गीतादौ][5] च प्रवर्तते [6]।

1. C- Missing from here
2. BK - घञन्तो
3. BK - एव, p.187
4. BK - p.187
5. Reading is suggested based on BK
6. BK - p.188

నృత్త గీత వాద్యాల యొక్క आदौ - ఆదియందు, पाणिः - పూర్వమైన తాళాంగలటువంటి यः - యే గ్రహమైన నేమి గలదో, सः - ఆగ్రహము అతీత గ్రహమనంబడును. యిందుకు భావం. తాళము మొదట నడిచిన తర్వాత గీతాదులు అంత్యమందు సరిగా నడిచేనా ఆ గ్రహం అతీత గ్రహమనంబడును. అది యేతీరంటే తాళము కొంత గాలము నడువంగాను ఆతాళము కొంత అతిక్రమించనించి వెనక గీతాదికము తాముతోడ సంబంధించె గనుక अतीतः अतिक्रान्तः గ్రహ అనేటి అర్థం చాతను భావసాధన పక్షమందు ఆ సంబంధం అతీత గ్రహమనిపించుకొనును. కర్మసాధన పక్షమందు తాళము ముందుగాను నడువంగాను ఆ తాళంతోడను వెనక సంబంధించి సమంగా తీరిన నృత్తగీత వాద్యాలు అతీత గ్రహమనంబడును. అనాగత గ్రహానకు లక్షణం చెప్పుచున్నాడు.

अनागतः प्राक्त्ववृत्ता[1] [प्राक्प्रवृत्तौ][2] ग्रहस्सोपरिपाणिकः[3] ॥ 71 ॥

अहर् - తొలిసారి, प्रवृत्त - ప్రవృత్తించిన, ग्रह - గ్రహాము నృత్త గీత వాద్యాలు గలటువంటిన్ని [उ]परिपाणिकः - ఉపరి నృత్త గీత వాద్యాలు కొంతనేపునడిచిన తర్వాత पाणिकः - తాళంగలటువంటి द्वियः - యే గ్రహం గలదో सः - ఆ గ్రహము అనాగత గ్రహమనంబడును. ఇందుకు భావం. మొదులు గీతాదులు నడిచి అటు తర్వాత గీతాదులతో తాళం సంబంధించి అంత్యమందు సరిగా తీరెనా ఆ సంబంధము ఘఙ ప్రత్యయ పక్షమందు [4]అనాగత గ్రహమనంబడును. కర్మసాధన పక్షమందు[5] నృత్తాది ప్రారంభ సమయమందు తాళం ఆగతం కాదుగనుక అనాగతమాయను అటువంటి అనాగతంతోడ సంబంధించిన నృత్త గీత వాద్యాలున్ను అనాగత గ్రహమనంబడునని తెల్సుకునేది. గ్రహాలు మూడు అనేటి మాట **సంగీతరత్నాకరం, నృత్తచూడామణి, తాళకలావిలాసం, సంగీతవిద్యా వినోదం, సంగీతమణిదర్పణం, చతురసభావిలాసం, కాత్యాయనమతం, జయన, ఆంజనేయమతం** మొదలైన మతం వార్కి యేక సంమతమనే తెల్సుకునేది. యీ ప్రకారం గాక **సంగీతార్ణవం** మొదలైన గ్రంథాలయందు చెప్పిన క్రమం.

समोऽतीतोऽनागतश्चेत्युक्तस्तूलग्रहास्त्रिधा ।
तालस्य गीतवाद्यादौ साम्योऽनतिसमग्रहः ।
अतीतेऽनागते तस्मिन् अतीतानागतग्रहाः ॥ 72 ॥

తాళానకు మూడు గ్రహాలు గలవు. అవి యేవి అంటే చెప్పుచున్నాడు. సమ గ్రహమున్ను అతీత గ్రహమున్ను అనాగత గ్రహమున్ను యీ మూటికిన్ని లక్షణం చెప్పుచున్నాడు. गीतवाद्यादौ - గీతవాద్య నృత్తాల యొక్క ఆది మధ్యావసానాల

1. B- प्रास्त्व
2. Reading is suggested based on BK
3. BK - p.188
4. A - Missing from here
5. A - Missing upto here

యందు తాళము సరిగా నడిచేనాయనా అది సమ గ్రహము. తాళము ముందుగా నడవగాను గీతాదులు వెనక సంబంధించి నడిచేనాయనా అతీత గ్రహము. గీతాదులు ముందుగా నడువగాను తాళము వెనక సంబంధించి నడిచేనాయనా అది అనాగత గ్రహమని, యీ తీరున మూడు గ్రహాలలన్ను వివరంచి విషయ[మ] గ్రహం కద్దని చెప్పినారు అందుకు లక్షణం.

अतीतोवा[1]नागतोवा विषमग्रहशब्दभाक्।
ग्रहाश्चत्रुर्विधाः प्रोक्ताः तत्रातीतस्तु[2] संकुतः॥ 73॥

లెస్సగా అతీతమైతేను అతీత గ్రహమున్ను లెస్సగా అనాగతమైతేను అనాగత గ్రహమన్ను కొంత అతీతమై కొంత అనాగతమాయనా అది విషమ గ్రహమని చెప్పినారు. ఈ మతము అర్థము, పాకాయ అర్థం. ప్రసవాయ అనేటి న్యాయం వలెనె అత్యంతమున్ను విరుద్ధమైనది అది యేతీరంటే చెట్టునవున్ను దంతొరకాయ విత్తనానకు కావలెనని చెట్టున సగం వుండనిచ్చి వండుకొను సగం కోసుకున్న భంగిని కొంత అతీత గ్రహమున్ను క్రొంత అనాగత గ్రహమున్ను అంటె లక్ష్యమందు తెలియరాదు గనుక. విషమ గ్రహ లక్షణం ఇది గాదని తెలుసుకునేది **భరత సూత్ర** వ్యాఖ్యాతలైన **భట్టుడు లోలటుండు త్రిశంకు పర్ది** మొదలైన వారు విషమ గ్రహానుకు వేరే లక్షణం చెప్పినారు[3].

आद्यन्तयोरनियमो विषमश्च प्रकीर्तितः।
मात्राधिक्यं च तस्यैव क्वचित् केचित् [केचित्क्वापि][4] प्रचक्षते[5]॥ 74॥

సమ గ్రహ, అతీత గ్రహ, అనాగత గ్రహాల్కు యే నియమం చెప్పినాండో ఆ తీరు నియమం లేక నడిచిన గ్రహం విషమగ్రహమనంబడును. [6]మరిన్ని కొందరు చెప్పిన లక్షణం చెప్పుచున్నాడు[7]. मात्राधिक्यं च तस्यैव - గీతాదులకంటెను తాళ మాత్రలు రెండైనా మూడైనా నాలుగైనా అతీతమైతేను అతీత గ్రహమున్ను, యిన్ని మాత్రలే అనాగత మైతేను అనాగత గ్రహమున్ను, అయిదారు యేడెనిమిది మాత్రలు గీతానకంటె అతీతమైవా అనాగతమైనా అది విషమ గ్రహమని केचित् - **రంగరాజు** మొదలైన భరత భాష్యవ్యాఖ్యాతలు प्रचक्षते - చెప్పుదురని తెలుసుకునేది. యీ విషమ గ్రహాన్కు భేదం వేరే చెప్పెను[8].

---

1. B - दा
2. B - पितस्तु
3. C - Missing upto this.
4. Suggested reading is based on the reading in BK
5. BK - p.188, C - त्वेचित् त्वचि विचक्ष्महे
6. A - Missing from here
7. A - Missing upto this
8. C - commentary is worded differently

[1]गीतस्याद्यन्तयोस्तालो न्यूनोऽन्यूनो भवेत् द्वयम्।
समादिरधिकोन्त्यश्च अन्त्ये न्यूनसमाधिकः[2]॥ 75॥
अधिकादिन्यूनमिति न्यूनादिश्चरमाधिकः।
इत्यादि बहुभेदास्तु कथिता विषमग्रहे[3]॥ 76॥

నృత్త గీత వాద్యాలకు తాళము సమగ్రహంగా నడవక విషమంగా నడచేది యీతీరున అని తెలుసుకోవలెను. నృత్తాదులకంటేను తాళము ఆదియందున్ను అంతమందున్ను తక్కువ ఆయనా అది ఒక విషమ గ్రహమని తెలుసుకునేది. నృత్త గీతాదులకంటేను తాళము ఆద్యంతాలు యందు మించివుండేనాయనా అది ఒక విషమమని తెల్సుకునేది. నృత్త గీతాదుల తోడను తాళము ఆది యందు సరిగా అంతమందు మించెనాయనా అదిని ఒక విషమ గ్రహమని తెల్సుకునేది. నృత్త గీతాదుల తాళము ఆదియందు కుంచమై అంతమందు మించెనా అదిని ఒక విషమ గ్రహం. ఇవి మొదలైన విషమ గ్రహ భేదాలు **భట్టులొల్లటాదులు** చాలా చెప్పినారని తెల్సుకునేది. ఇప్పుడు యే లయ ఇందుకు యే గ్రహం వచ్చునని అడగగాను చెప్పుచున్నాడు.

लयाः क्रमात्समाद्यौ स्युर्मध्यद्रुतविलम्बिताः[4]।

సమ, అతీత, అనాగత అనేటి గ్రహాలు మూటియందున్ను మధ్య ద్రుత విలంబిత అనేటి లయలు క్రమాననే నడుచును. సమ గ్రహమందు మధ్య లయాను అతీత గ్రహమందు ద్రుత లయాను అనాగత గ్రహమందు విళంబిత లయాను వచ్చును. ఇందుకు భావము. వార్తిక మార్గమందు మధ్య లయ గనుక. వార్తిక మార్గమందు యేక కళకు నాలుగు క్రియలు వచ్చు గనుక. ఆ నాలుగు క్రియల పర్యన్తమున్ను నడిచిన కళాకాలము గీతకాలమున్ను సరి గనుక, ఆ గీతకాలమును ఆ తాళకాలమనుసరించి వుండుగనుక గీతకాలమును విడిచి తాళకాలము ముందు నడవదు. తాళకాలమును విడిచి గీత కాలము ముందు పోదు. గీత కాల తాళ కాలాలు సరిగానే నడంచుగనుక ఈ భావం చాతను మధ్యలయయందు సమ గ్రహం వచ్చునని తెలుసుకునేది. యిందుకు ద్రుష్టాంతం.

सखिना च यथा लोके सखा गच्छति वै समम्॥ 77॥

యెటువలెనైన నేమి లోకమందు ఒక చెలికాండు ఒక చెలికాని కంటెను వెనక ముందు గాక సరిగానె పోవును. ఆ తీరుననే మధ్య లయ యందు గీత తాళ కాలాలు సరిగా నడ్చుగనుక. ఆ మధ్య లయయందు సమ గ్రహం వచ్చును. చిత్ర మార్గమందు ద్రుతలయ గనుక చిత్ర మార్గమందు రెండు క్రియలు నడుచు గనుక.

---

1. C - Missing from here
2. BK - p.188
3. BK - p.188
4. BK - p.188

చిత్ర మార్గ కళాకాలం కొంచమాయ గనుక. తాళకాలము వెనక చిక్కును గీత కాలము తాళకాలానకంటెను ముందర నడుస్తూ వుండును గనుక. ఆ గీతాదుల అనుసరించె నిమిత్తమై తాళము వేగిరంగా నడువంగాను ద్రుతలయ ఆయను. చిత్ర మార్గ కళాకాలం కొంచము గనుక తాళము వెన్క చిక్కగాను ద్రుతలయ వచ్చిన స్థలమందు అతీత గ్రహం వచ్చును. ఇందుకు ద్రుష్టాంతం.

एकसखत्पुरो गच्छेत्त्वरया त्वरया तं प्रगच्छति।

యెటువలెనైనానేమి, లోకమందు ఒక చెలికాండు ముందుర మించి పోతేను[1], మరి ఒక చెలికాండు ఆ వెనకగాను వేగాన పోయి ఆ చెలికాణ్ణి గూడుకొనును. ఆ తీరుననే చిత్ర మార్గమందు గీతం ముందు మించి వుండుగనుక వెనక చిక్కిన తాళం గీతంతో కూడుకునే నిమిత్తమై త్వరచాత నడువంగాను ద్రుతలయ ఆయను. అప్పుడు తాళం గీతానకంటెను వెనకనుండె గనుక. ద్రుతలయ యందు అతీత గ్రహ, దక్షిణ మార్గమందు విలంబలయ నడుచు గనుక. ఆ మార్గం యెనిమిది క్రియలు నడిచే పర్యంతమున్ను వొక్క కళాకాలం గనుక అధికమాయ గనుక. ఆ దక్షిణ మార్గకళా కాలం అనుసరించిన తాళకాలం అధికంగనుక గీతకాలానకంటెను మించును. గీత కాలము వెనక చిక్కును అప్పుడు ఆ తాళము గీతమును అనుసరించె నిమిత్తమై మెల్లనే నడువంగాను దక్షిణ మార్గమందు విడంబ లయ ఆయను. గీతం నడువంగాను తాళం మించుటవల్లను అనాగత గ్రహ మాయగనుక విలంబ లయ యందు అనాగత గ్రహం నడుచున్ను. యిందుకు ద్రుష్టాంతం.

पश्चाद्गतं सखायां च प्रगो मन्दगो भवेत्॥ 78॥

प्रगोगः - ముందుగా పొయ్యే చెలికాండు వెనక చిక్కి వచ్చేటి చెలికాని గూడు కొనె నిమిత్తం యే తీరుననైనానేమి మెల్లనే పోవును ఆ తీరున తెల్సుకునేది. యీ తీరున మూడు లయల యందున్ను మూడు గ్రహాలుంన్ను నడుచునని తెల్సుకునేది. ఈ గ్రహము తాళానకు యే తీరున ప్రాణ మాయనంటెను చెప్పుచున్నాడు[2].

नृत्तं गीतं तथा वाद्यं तालं चापि विशेषतः।
अलंकरोति तत्रस्थस्तस्मात् प्राणो ग्रहो मतः॥ 79॥

ग्रह - గ్రహము, तत्रस्थ - నృత్త గీత వాద్య తాళాలయందు వున్నదౌకుంచుమున్ను, ఆ నృత్త గీత వాద్యలనున్ను విశేషించి తాళముంన్ను అలంకరించగాను గ్రహము తాళ ప్రాణమని తెల్సుకునేది. ఇది గ్రహమనే ప్రాణం[3].

[जातिः]

యింకను జాతి ప్రాణ లక్షణము.

---

1. A - పోలేదు
2. C - Missing upto this
3. C - Commentary differently worded

अनुगायां मिते धर्मकारणं जातिरुच्यते।

अनुगायां मितेः - అనుగతబుద్ధికి కారణమైన ధర్మము జాతియనంబడును. యెటువలెనైనానేమి లోకమందు అనేక మనుష్యులయందు వీండు మనుష్యుండు అనేటి అనుగత[1] బుద్ధిచాత మనుష్యత్వమనేటి జాతి సిద్ధించెను. ఆ తీరున అనేక తాళాలయందు యిదిన్ని తాళము అనేటి అనుగతబుద్ధికిది[2] తాళస్వ[రూ]మనేటి జాతి కద్దని తెల్సుకునేది. ఇప్పుడు సకల మనుష్యులయందున్ను మనుష్యమనేటి ఒక జాతి వున్నాగానిన్ని ఆ మనుష్యుల యందు బ్రాహ్మణత్వ, క్షత్రియత్వ, వైశ్యత్వ, శూద్రత్వం, మొదలైన అవాన్తర జాతులు గలిగినట్టు సకల తాళాలయందున్ను తాళత్వమనే వ్యాపార ఒక జాతివుంన్నాగానిన్ని[3] చతురశ్ర, త్రయశ్ర మొదలైన అవాన్తర జాతులు మత భేదాల చాత కలవని చెప్పుచున్నాడు.

[4]चत्रश्रः तथा त्र्यश्रः इति तालो द्विधा मतः।

చతురశ్ర జాతి గల తాళం ఒకటిన్ని త్ర్యశ్ర జాతి గల తాళం ఒకటిన్ని కూడా రెండు జాతులు గల తాళాలు రెండు గలవు. ఆ రెండు జాతులు గల తాళాలేవంటి చెప్పుచున్నాడు.

चच्चत्पुटश्चाचपुट इति नाम तयोः क्रमात्[5]॥ 80॥

చతురశ్ర గల తాళం పేరు చచ్చత్పుటము, త్రయశ్ర జాతి గల తాళం పేరు చాచిపుటం, అని యీ రెండు జాతులు గల తాళాల పేరు చెప్పినట్టాయనా యీ రెండు జాతుల వల్లనున్ను సంకీర్ణ జాతులు బహువిధాలై వుండును అని చెప్పుచున్నాడు.

युग्मस्य यो त्रयो भेदाषड्युग्मस्य प्रकीर्तिताः।
तेषामन्योन्य संसर्गात्संकीर्णो बहवो मताः[6]॥ 81॥

युग्मस्य - చచ్చత్పుట చాచపుటాల యొక్క యేవైనానేమి त्रयो भेदाः - ఏక కళా ద్వికళా చతుష్కళాలనేటి మూడు భేదాలుంన్ను कीर्तिताः- తెలుపంబడెను. युग्मस्य ఆ చచ్చత్పుట చాచపుటాల యొక్క यः - యెవైనానేమి षड्भेदा - చచ్చత్పుటం చతుష్కలకు పదహారు గురువులు గనుక. అవి వర్ధమాన క్రమమప్పుడు ఆ పదహారు గురువులున్ను చతుష్కళగా గూడుకునేది ఆ ముప్పైరెండు గురువులు ద్విగుణిస్తేను, అరవై నాలుగు గురువులాయ గనుక. ఆ అరవై నాలుగు గురువులు ఆ అరవైనాలుగు ద్వికళగా గూడేది ఆ అరవైనాలుగు గురువులు ద్విగుణించంగా నూట

1. A,B - అసంగత
2. C - చాత
3. C - జాతి
4. C - Missing from here. The manuscript reads only a few verses here and there and the text is not continuous. Hence the same has not been consulted for further edition of the work.
5. BK - p.227
6. BK - p.227

ఇరువై యెనిమిది గురువులాయగనుక ఆ నూట ఇరువై యెనిమిది గురువులంన్ను చతుష్కళగా గూడుకునేది. యిప్పుడు చెప్పిన ఏకకళ, ద్వికళ, చతుష్కళలు, ద్వికళ క్రమాన వచ్చెగనుక. యీ మూడున్నుఆరు విధాలాయను. చచ్చత్పుటానుకు యెనిమిది లఘువులైతేను ఏక కళాను యెనిమిది గురువులైతేను ద్వి:కళాను పదహారు గురువులయితేను చతుష్కళాను అని మూడు భేదాలుంన్ను ప్రత్యేకం కలవు. కూడా చచ్చత్పుటానకు తొమ్మిది భేదాలు గలవు. చాచపుటానకున్ను యీ తీరుననెన్ని తొమ్మిది భేదాలు కలవు तेषां - ఆ తొమ్మిది భేదాల యొక్క अन्योन्य-संబంధం వల్లను बहवः - అన్యోన్య విధాలుగా అనేక విధాలయిన సంకీర్ణ తాళాలు పుట్టెనని చతురశ్ర త్రయశ్ర జాతి కళా భేదాల యొక్క సౌకర్యంచాతను కొంన్ని సంకీర్ణ జాతి తాళాలు పుట్టుగనుక, చతురశ్ర త్రయశ్ర సంకీర్ణ జాతులు మూడే అని అందురు ఈ చచ్చత్పుట చాచిపుటల వల్ల పుట్టిన సంకీర్ణ జాతి తాళాలకు యెన్ని గురువులు వచ్చునంటె చెప్పుచున్నాండు.

पञ्चसप्तनवापि स्युः दशैकादश तत्कलाः।

तत्कलाः - तत् - ఆ చచ్చత్పుట చాచిపుట తాళాలవల్ల పుట్టిన సంకీర్ణ జాతి తాళాల యొక్క కళా గురువులు కళా శబ్దం గురువులకుంన్ను లఘువులకుంన్ను చెల్లుగనుక. కళలంటేను యిక్కడ గురువులాయ గనుక. ఆ గురువులు पञ्च- ఐదున్ను, सप्त - యేడుంన్ను, नव - తొమ్మిదిని, दश- పదిన్ని, एकादश - పదకొండున్ను, स्युः - వచ్చును. **ఇందుకు తాత్పర్యం** - చతురశ్రంలో సగమున్ను త్ర్యశ్రంలో కూడగాను ఐదు గురువులు గల సంకర జాతి ఆయను. చతురశ్ర త్ర్యశ్రాలు రెండున్ను కూడితేను యేడు గురువులు గల సంకర జాతి ఆయను. ఆ యేడు గురువులలోనున్ను చతురశ్రంలోన్వి రెండు గురువులు కలయంగాను తొమ్మిది గురువులు గల సంకీర్ణ జాతి ఆయను. ఆ యేడు గురువులలోనిన్ను త్ర్యశ్రం గురువులు మూడు కలయంగాను పది గురువులు గల సంకర జాతి ఆయను. ఆ యేడు గురువులలోనున్ను చతురశ్ర జాతి వినా లఘు గురువులు కలయంగాను పదకొండు గురువులు గల సంకర జాతి ఆయనని తెల్సుకునేది. యీ చచ్చత్పుట చాచపుటాల యొక్క సంకీర్ణ[1] భేదాలనే మరింన్ని చెప్పుచున్నాడు.

तालाश्चत्वार इत्यन्ये चतुर्दशकलादिकाः।

चतुर्दश कलादिकाः - పద్నాలుగు గురువులు మొదలుగా గలటువంటి సంకర జాతి తాళాలు నాలుగు విధాలు[2] గలవని కొందరు పెద్దరు అందురు. అది యే తీరంటేను పద్నాలుగు గురువులు గలది ఒక భేదమున్ను పదిహేను గురువులు గలది ఒక[3] భేదమున్ను పదహారు గురువులు గలది ఒక భేదమున్ను పదిహేడింటిది

1. B - సంకర
2. A - omits
3. B - Manuscript ends here.

ఒక భేదమున్ను అని నాలుగు సంకర భేదాలని తెల్సుకునేది. షట్పితా పుత్రికం మొదలైన మూడు తాళాల వల్ల బుట్టిన సంకర జాతి తాళాలకు ఉపయోగం చెప్పుచున్నాడు.

अन्येषां चैव सङ्कीर्णं गान्धर्वेऽभिदधुर्बुधाः[1] **॥ 82 ॥**

अन्येषां - షట్పితాపుత్రికం మొదలయిన మూడు తాళాలు వల్ల బుట్టిన सङ्कीर्णाः - సంకీర్ణ తాళాలను గాంధర్వ గానమందు వచ్చును. నాట్యమందురావని పెద్దలు చెప్పుదురు. యీ తీరున చతురశ్ర త్రయశ్ర సంకీర్ణ జాతులు మూడు అని **పూర్వుల మతము. నాలుగు జాతుల వారి మతం** చెప్పుచున్నాడు.

चच्चत्पुटादिभेदा[हि] सप्तखण्डभिदाः परे।

చచ్చత్పుటం మొదలైన ఐదు తాళాలున్ను ఒకటొకటి పెట్టిన "स्यात्पमध्यान्महतः" అనేటి శ్లోకానుసారం చాతను ప్రస్తరించంగానైన తాళభేదాలు యేమైనానేమికలవో ఆ తాళ భేదాలు खण्डभिदाः- ఖండ జాతి తాళాలని పలుకంబడును. యిందుకు భావము. వొక్క గురువు పెట్టిన ఆ తర్వతను రెండు ప్లుతాలు పెట్టి ప్రస్తరించంగాను ద్రుతాంతమందు ఆరువేలు నూట ముపైఆరు తాళాలు పుట్టెను. అందులోను చచ్చత్పుటం యిన్నూట యెనిమిదొ తాళం చతురశ్ర జాతిది. ఆ చచ్చత్పుటం పెట్టి ప్రస్తరించిగాను ఆ మీద బుట్టిన తాళాలు ఆరువేలునిరవై యెనిమిది తాళాలు పుట్టెను. అవి ఖండజాతి తాళాలు అనిపించును. కూడాను చతురశ్ర త్రయశ్ర ఖండ సంకీర్ణ తాళాలు పుట్టెను. **యివి కొందరి మతము.** యీ మతమందు చచత్పుటం యెన్మిది మాత్రలుగలది గనుక అవిన్ని చతురశ్ర జాతి నివేకాని ఖండ జాతివి అనే మాట యుక్తమై యుండదని దూషణందోస్తున్నది గనుక **యీ మతం మంచిది కాదని** తెల్సుకునేది. **తాళకలావిలాసం వారు చెప్పిన క్రమం.**

त्रिभिर्वर्णैश्चतुर्वर्णैः पञ्चवर्णैस्तथैव च।
सप्तवर्णैश्च नवभिः त्र्यश्रादिश्च विकल्पयेत्॥ 83॥

మూడు లఘ్వక్షరోచ్చారణ కాలం గలది త్రయశ్ర లఘువు, అటువంటి లఘువు గురువు ప్లుతం గలిగింది త్రయశ్ర జాతి తాళము. నాలుగు లఘ్వక్షరోచ్చారణ కాలం గలది చతురశ్ర లఘువు, అటువంటి లఘువు గురువు ప్లుతాలు గలిగింది, చతురశ్ర జాతి తాళము. ఐదు లఘ్వక్షరోచ్చారణ కాలం గలిగింది, ఖండ లఘువు అటువంటి లఘు గురు ప్లుతాలు గలిగింది, [ఖండ జాతి తాళము. ఏదు లఘ్వక్షరోచ్చారణ కాలం గలిగింది, మిశ్ర లఘువు అటువంటి లఘు గురు ప్లుతాలు గలిగింది, మిశ్ర జాతి తాళము. తొమ్మిది లఘ్వక్షరోచ్చారణ కాలం గలిగింది,] సంకీర్ణ లఘువు అటువంటి లఘు గురు ప్లుతాలు గలిగింది సంకీర్ణ జాతి తాళమని అక్షరోచ్చారణ కాలభేదాల చాత లఘు భేదాలు గల్పించ జాతి శబ్దాలు చెప్పినారు. ఆ మతమున్ను లక్ష్యమందు

1. BK - p.226

యీతీరు లఘువులు యెక్కడా లేవు గనుక. లక్ష్య విరుద్ధమని తెల్సుకునేది. **జైన మతం వారి భేదం** చెప్పుచున్నారు.

चतुरश्रत्र्यश्रमिश्रखण्डसङ्कीर्णजातयः ।
चतुस्त्रिसप्तभिः पञ्च नवभिस्स्युरनुद्रुतैः॥84॥

अनुद्रुतैः - అనుద్రుతాల చాతను నిఱుప లక్షణం. అనుద్రుత ద్రుత లఘువు గురువులతో యేవైనా పుచ్చుకో వచ్చును. ప్లుతాలు పుచ్చుకోరాదు అటుగనుక. నాలుగుగా అనుద్రుత ద్రుత లఘు గురువులు వచ్చేనా, అది చతురశ్ర జాతి. మూడేశి లెక్క అనుద్రుత ద్రుత లఘు గురువులు వచ్చేనా అది త్రయశ్ర జాతి తాళం, యేడేశి అనుద్రుత ద్రుత లఘు గురువులు వచ్చేనా అది మిశ్ర జాతి, అయిదేశి అనుద్రుతాళతో అంగాలు వచ్చేనా యనా త్రయశ్ర [ఖండ] జాతి తాళం. ద్రుతాద్యంగాలలో యేడింటి లెక్కగా యేవి వచ్చేనాను అది మిశ్ర జాతి తాళం, అయిదేశి ద్రుతాద్యంగాలలోను వచ్చేనా ఏవి ఖండజాతి యనంబడును. అనుద్రుతాద్యంగాలలో ఒకటి ఒకటి తొమ్మిదేశి వుండేనా అది సంకీర్ణ జాతి యనంబడును. అని అనుద్రుతల యొక్క సాంఖ్య నియమం చాత జాతి భేదాలు చెప్పి మరింన్ని కొంత విశేషం చెప్పినారు.

ब्राह्मणश्चतुरश्रस्स्यात् त्र्यश्रः क्षत्रिय एव च।
मिश्रखण्डौ वैश्यशूद्रौ संकरः संकरो भवेत्।

చతురశ్ర జాతి అనంగా బ్రాహ్మణ జాతింన్ని, త్రయశ్ర మంటె క్షత్రియ జాతిన్ని, మిశ్రమంటె వైశ్యజాతింన్ని, ఖండమంటె శూద్ర జాతింన్ని, సంకరమంటె సంకర జాతింన్ని, అని చతురశ్రాది జాతులకు బ్రాహ్మణ్యాది జాతులు ప్రతి నామాలు అని యీ తీరున జాతి భేదాలు చెప్పినారు గనకు. యీ మతం మంచిది కాదని చెప్పుచున్నాడు.

मात्रा भेदेन जातिश्चेन्मिश्रत्वं नैव युज्यते॥85॥

నాల్గు, మూడు, యేడు, ఐదు, తొమ్మిది అనుద్రుతలు వస్తేను చతురశ్రాది జాతులు ఆయనా మిశ్రజాతి లోను చతురశ్ర త్రయశ్రలు కూడలేదు గనుక. మిశ్రమనేటి మాట కూడక పోవును త్రయశ్ర జాతివి మూడు మాత్రలున్ను చతురశ్రంలో సగమున్ను కూడంగాను ఖండమాయనని వివరించక ఐదు మాత్రలు వస్తే ఖండమని చెప్పితేను. ఖండమనేటి మాట కూడక పోవును. చతురశ్రంతో సగమున్ను మిశ్రం కూడితేను సంకీర్ణమని వివరించక తొమ్మిది మాత్రలని సంకీర్ణమంటె సంకీర్ణమనే మాట కూడక పోవును. అటుగనుకనే యీ ఐదు జాతులకున్ను బ్రహ్మ క్షత్ర వైశ్య శూద్రాది ప్రతి నామాలుంన్ను యుక్తం కాదు. వైశ్యజాతి స్వతంత్ర జాతిగనుక వాన్కి మిశ్రమనేమాట చెల్లదు శూద్ర జాతి స్వతంత్ర జాతిగనుక. దానికిన్ని ఖండజాతియనే పేరు చల్లదని దూషణం వల్ల **జైనమతం మంచిది కాదు. తాళకలావిలాసం వారి మతం** చెప్పుచున్నాడు.

रुद्रस्य च कलास्तिस्रस्ताभ्यस्त्र्यश्र समुद्भवः।
चतुष्कला महेशस्य चतुरश्राभिधस्ततः।
चतुरश्रखण्डत्र्यश्रोर्युक्तत्वात्खण्ड संज्ञकः॥ 86॥
चतुरश्रखण्डखण्डो मिश्राख्यः समुदीरितः।
मिश्रस्तु समखण्डेन युक्तस्संकीर्ण उच्यते[1]॥ 87॥

రుద్ర దేవునికి అనేక కళలు గలవు గనుక. మూడు కళల వల్ల మూడు గురువులు గల త్రయశ్ర జాతి వుంటెను నాలుగు కళల వల్ల నాలుగు గురువులు గల చతురశ్ర జాతి పుట్టెను. త్రయశ్రము మూడు గురువులున్ను చతురశ్రంలోని ఖండము రెండు గురువులున్ను ఐదు గుర్వులో ఖండజాతి ఆయను. ఖండ ఐదున్ను చతురశ్రంలోని ఖండ రెండున్నూ కూడా యేడు గుర్వలు కాగాను మిశ్రజాతి ఆయను అని యీ ప్రకారాన ఐదు జాతులకున్ను అక్షరాలు చెప్పినారు. ఇప్పుడు చెప్పిన శ్లోకాలలోను చతురశ్ర ఖండ త్రయశ్ర యీ అనేటి పాదాలున్ను తొమ్మిది అక్షరాలు అనాది సంప్రదాయం వల్ల వచ్చినది గనుక. తత్వరానిదని తెల్సుకునేది. **తాళకళావిలాసం వారు** చతురశ్రము విడిచి త్ర్యశ్రము ముందుగా జెంది(పి)[చెప్పి] నందుకు భావము చెప్పుచున్నాడు.

पतिहीना सती लोके पुत्रान् न लभते यथा।
तत् [तद्वत्] त्र्यश्रविहीनेऽपि समस्ते न मातृकाः॥ 88॥

త్రయశ్రము పురుషుండు చతురశ్రము స్త్రీ గనుక. లోకమందు పతి లేని సతి పుత్రలగన్నట్టు త్రయశ్రము తోడ నేడచాశిన. समः चतुरश्र मातृकाः - తాళాన్ను ననూ తేచనుడు అటుగనుక త్రయశ్రములేని చతురశ్రము వ్యర్థముగనుక త్రయశ్రము ముందు వివరింపంబడెను. యీప్రకారాన ఐదు జాతులకున్ను తెలువడెనని తెల్సుకునేది. యీ **తాళకళావిలాసంవారి మతమున్ను** యుక్తంగాదని దూషిస్తూన్నాడు.

ग्रन्थे तालकलापूर्वे विलासादावुदीरितम्।
यज्जातिपञ्चकं तत्र प्रथमे वा द्वितीयके।
कलाभ्यां तस्य जनने प्रमाणं नैव विद्यते॥ 89॥

తాళకళావిలాసమనేటి గ్రంథమందు యేదైనానేమి ఐదు జాతులు ప్రతిపాదింపంబడెగాన ఐదు జాతులలోనుంన్ను మొదలిదైన త్రయశ్ర చతురశ్ర జాతి తాళాలయందు तस्य - ఆ ఈశ్వరుని యొక్క कलाभ्यां - కళలవల్ల जनने - పుట్టెటందుకు प्रमाणं - ప్రమాణమును नैव विद्यते - లేదు గనుక. త్రయశ్ర చతురశ్రయాలు ఈశ్వరుని కళలవల్ల పుట్టెనని కల్పించరాదు. మరింని దూషణం.

तथा खण्डादि जातीनां तत्कला जननं भवेत्।

1. cf. TKV, p.1

త్రయశ్ర చతురశ్ర జాతులవలెనే ఖండ [మిశ్ర] సంకీర్ణ జాతులున్ను ఈశ్వరుని ఐదు కళల వల్ల యేడు కళల వల్లన తొమ్మది కళల వల్ల పుట్టెనని కల్పించవచ్చు గనుక. త్రయశ్ర చతురశ్రయాల వల్ల ఖండాదులు పుట్టెననేది మాటలేక పోవును మరిన్నిదూషణ.

खण्डसङ्कीर्णमिश्राः स्युः पृथग्लक्षणलक्षिताः॥ 90॥
तदयुक्तं खण्डमिश्रसङ्कीर्णानां परस्परम्।
मेलनाज्जायमानत्वात् सङ्कीर्णे खण्डमिश्रयोः॥ 91॥
अन्तर्भावस्तयोस्तस्मात् पृथक्त्वान्नोपपद्यते।
खण्डस्त्ववाक्त्वं वाचं च मिश्रः तदस्ति वा॥ 92॥

త్రయశ్ర చతురశ్ర జాతి తాళాల వల్ల ఖండ మిశ్ర సంకీర్ణ జాతి తాళాలు మాత్ర భేదాలచాతనే వేరే వేరే లక్షణాలు గలవి గనుక. మూడు అనేటి మాట యుక్తం గాదు. అవి యే తీరంటె చెప్పుచున్నాడు. త్రయశ్ర చతురశ్రల యొక్క పరస్పర సంకరం వల్ల ఖండ మిశ్ర సంకీర్ణ జాతులు కావాయ గనుక. తాళ జాతులు త్రయశ్రచతురశ్ర సంకీర్ణ జాతులు మూడే కాని ఐదు కావాయను త్రయశ్రముంన్ను కూడగాను చతురశ్రంలోను సగముంన్ను కూడగాను ఖండమాయగాని రెండు జాతులున్ను కొదవగాకుండా కూడినవిగావుగనుక, ఖండజాతి వేరే అంగీకరించినాగానిన్ని మిశ్రము సంకీర్ణలోనే అంతర్భవించుగాని వేరే జాతి కాదు. గనుక, చతురశ్ర త్రయశ్ర ఖండ సంకీర్ణ జాతులు అనేటి నాలుగు జాతులేకాని ఐదు జాతులు కావాయను. యివి మొదలైన దూషణలవల్ల తాళజాతులు అయిదనేటి **తాళకళావిలాసంవారి మతముంన్ను** మంచిదిగాదని తెల్సుకునేది.

चतुरश्रस्तथा त्र्यश्रः खण्डस्संकीर्ण एव च।
तालजातिश्चतुर्था स्यात् मिश्रस्तु न पृथग्भवेत्॥ 93॥

అని **శాహి(బ్ర్ద)దేవుండు** చతురశ్రముంన్ను త్రయశ్రముంన్ను ఖండసంకీర్ణములుననిన్ని తాళజాతులు చతుర్థా -నాల్గు విధాలు, స్యాత్- అవును. మిశ్రస్తు - మిశ్ర జాతి అయితేను సంకరజాతిలో అన్తర్భూతమంతే కాని పృథక్ - ప్రత్యేకము जाति न भवेत् - కాదుగనుక. తాళజాతులు నాల్గు విధాలు త్ర్యశ్రం విడిచి చతురశ్ర జాతి ముందుగా జెప్పిన త్రయశ్ర జాతి తాళానకు వివరించెనందకు అవకాశం గల్గి వుండును. **శాఙ్గదేవునికి** తాత్పర్యం చప్పుచున్నాడు.

शते पञ्चाशान्यायेन चतुरश्रस्य संग्रहे।
त्र्यश्रोऽपि संगृहीतस्स्यात् ततोऽपि सम उच्यते॥ 94॥

చతురశ్ర జాతి తాళము ముందుగా జెప్పితేను. త్రయశ్ర జాతి తాళానకు వివరించేటందుకు అవకాశం గలిగి వుండును. అది యే తీరంటే शते पञ्चाशान्यायेन - అని లోకమందు వకనికి యాటైముందుగా బుచుకుంటెను ఆ యాటైగాక

నూరు గావలశి పక్షమందు యాభైలో నూరు లేవుగనుక. ఆ నూరే ముందుగా బుచుకుంటేను నూరింట యాభై దొరికినట్లు చతురశ్ర ముందు వివరింస్తేను. చతురశ్ర త్ర్యశ్రాలు రెండుంన్ను సంభవించుననేటి **తాత్పర్యం** చాతను చతురశ్రము ముందు వివరింపబడెనని తెల్సుకునేది.

मिश्रादिशब्दसामर्थ्यात् मिश्रं सङ्कीर्णखण्डयोः।
अन्तर्भावे तयोस्तस्मात् पृथक्त [थक्त्वं][1] नोपपद्यते[2]॥ 95॥

మిశ్ర జాతి సంకీర్ణ జాతికంటెను వేరే కావలెను; అది యే తీరంటె చెప్పుచున్నాడు. मिश्रादिशब्दसामर्थ्यात् - మిశ్రాది శబ్ద సంకీర్ణ శబ్దాల యొక్క सामर्थ्यात् - స్వారస్యం వల్లను అది యే తీరంటె రెండు జాతులు గూడితేను మిశ్రముంన్ను మూడు జాతులుం గూడితేను సంకీర్ణముగనుక ఈ స్వారస్యం చాతను మిశ్రము సంకీర్ణములోను అంతర్భవించదు. యీ తీరున భేదం వుంనాగానిని మిశ్రము సంకీర్ణములోను అంతర్భవించునని చెప్పితేను బోధకం చెప్పుచున్నాడు. मिश्रं - మిశ్ర జాతియందు सङ्कीर्णखण्डयोः - సంకీర్ణ ఖండ జాతులకు अन्तर्भावे- అంతర్భావమ వుచునుండుగాను, तयोः - సంకీర్ణ ఖండ జాతులకు तस्मात् - ఆ మిశ్రజాతి తాళాన కంటెను पृथक्त्वं - వేరేయెగుట, नोपपद्यते- లేక పోవును. యిందుకు భావము. మిశ్రములో సంకీర్ణము అంతర్భవించునని చెప్పితివాయనో మిశ్రంలోనే ఖండ సంకీర్ణలు అంతర్భవించునని చెప్పవచ్చు గనుక. **శార్ఙ్గదేవునికి** ఖండ సంకీర్ణలుంన్ను వేరే జాతులుకాక పోవునని దూషణలు వస్తుంన్నవి గనుక, **శార్ఙ్గదేవుని మతముంన్ను** సాధారణమని తెలుసుకునేది. **చూడామణి మతము** చెప్పుచున్నాడు.

चतुरश्रादि शब्दानां योगरूढ्या प्रवर्तनात्।
चतुरश्रादि जातीनां न परसार[परस्पर][3]संकराः[4]॥ 96॥

చతురశ్రాది శబ్దాలు ఒక్క జాతి శబ్దాల వలెనే యోగరూఢిచాతనే ప్రవర్తించినవి. అది యే తీరంటేను, లోకమందు పంకజం అని ఉచ్చరిస్తేను పంకమందు పుట్టినది కమలము అని యోగరూఢి దొంచినట్లు చతురశ్రం అని అంటెను, నాల్గు లఘువుల తాళము యోగరూఢి చాత జోచంగాను ఆ తాళము చతురశ్ర జాతిది అని తెల్సుకునేది. త్రయశ్రమని అంటేను మూడు లఘువుల తాళము యోగరూఢి చాత దోచంగాను ఆ తాళము ఖండజాతి కలదని తెల్సుకునేది. యీ తీరున రెండు జాతులు కూడుకుంటేను మిశ్రమనింన్ని మూడు గూడుకుంటే సంకరమనింన్ని తోస్తువున్నది గనుక. చతురశ్రాది శబ్ద స్వారస్యాల వలనే ఐదు జాతులుంన్ను

1. Reading based on BK - p.227
2. BK - p.227
3. Based on the reading given in BK
4. BK - p.227

యేర్పాటాయ గనుక. ఒక జాతి లోను ఒకజాతి అంతర్భవించుమని శంకించరాదు గనుక. తాళజాతులు ఐదు గలవని నిర్ణయించినారు. ఇది గాక మాలాజాతి కద్దని చెప్పుచున్నారు.

जातिभ्रष्टाश्च ये ताला: मालाताला: प्रकीर्तिता: [1]।

ఇప్పుడు వివరించిన జాతులు లేని తాళాలు మాలా జాతి తాళాలనంబడును. ఆ మాలా జాతి తాళాలకు నియమం చెప్పుచున్నాడు.

अव्यक्तसंहिता: पञ्चजातय: पूर्वचोदिता:।
एकादशादि भेदेन मालाताला: प्रकीर्तिता:[2] ॥ 97॥

पूर्वचोदिताः - పూర్వమందు, चोदिताः - వివరింపబడిన, पञ्चजातयः- ఐదు జాతులు గల తాళాలున్ను अव्यक्तसहितः- పూర్వమందు చెప్పంబడిన నియమంగాక వొక్కక్క అనుద్రుతతోగూడేనా అది మాలా జాతి తాళాలని प्रकीर्तिताः - పలుకంబడెనని తెల్సుకునేది. మరిన్ని భేదం చెప్పుచున్నాడు. एकादशादि भेदेन - పదకొండు మాత్రలు, పదిహేను మాత్రలు, పదిహేడు మాత్రలు యీలాగున గల తాళాలు మాలాజాతి తాళాలని మాత్ర భేదంచాత తెల్సుకునేది. యీ ప్రకారాన జాతులు నిరూపించి యీ ఐదు జాతుల లఘువులకున్ను ప్రత్యేక నామాన్తరాలు చెప్పుచున్నాడు.

जघन्यां त्र्यश्रमात्रं च मध्यमां चतुरश्रकाम्।
शुद्धोत्तमां च खण्डां तु मिश्रं चोत्तममध्यमाम्।
सङ्कीर्णमात्र जानीयात् उत्तमोत्तम संज्ञया॥ 98॥

త్రయశ్ర జాతి లఘువును జఘన్యాం అనేటి సంజ్ఞ గల దాన్ని గానుంన్ను చతురశ్ర జాతి లఘువును మధ్యమాం అనంన్ని ఖండ లఘువును శుద్ధోత్తమాం అనిన్ని మిశ్ర జాతి లఘువును ఉత్తమ మధ్యమాలనిన్ని, సంకీర్ణ జాతి లఘువును ఉత్తమోత్తమమనిన్ని जानीयात् - ఈ అయిదు జాతుల లఘువులనున్ను ఈ అయిదు ప్రతినామాలుగల వాటిని గాను తెల్సుకునేది. ఈ నామాన్తరాలు అంగాలు నిరూపించెటప్పుడే నిరూపించవలెను. ఆయినాగానిన్ని జాతిని రూపింస్తేగాని యే నామధేయాలున్ను ఆ లఘువులకు సిద్ధంచవు గనక. ఇక్కడ నిరూపించినాడని తెల్సుకునేది. యీ తీరున యీ జాతి తాళానకు ప్రాణమాయనంటెను చెప్పుచున్నాడు.

तालानां नृत्तगीतानां परस्परविभेदिका।
तालादीन् रञ्जयित्वाशु जातिप्राण इतीरित:॥ 99॥

जातिः - జాతి तालानां - తనకు ఆశ్రయమైన తాళానకుంన్ను नृत्तगीतानां - తాళ సంబంధి అయ్యి నృత్త గీతాళకున్ను परस्परविभेदिका - అన్యోన్యభేదం

1. BK - p.227
2. BK - p.227

సంపాదించి వున్నది గనుకనున్ను తాళాసను ప్రకాశింజేశి ఆ తాళ సంబంధి అయ్యిన నృత్త గీతాదుల ప్రకాశింప్పంజాయంగాను प्राणः - తాళ ప్రాణమని, ईरितः - పలుకంబడెనని తెలుసుకునేది. ఇది జాతి అనేటి ప్రాణము. ఇకను కళ అనేటి ప్రాణము నిరూపించగలవాడై తాళాలకు పాదభేదాలు చెప్పుచుంన్నాడు.

[कला]

[**కళ అనేటి ప్రాణము**]

जातिभेदेन तालानां पादभागोऽप्यनेकधा।
चतुरश्र[श्रः] चतुष्पादः त्र्यश्रः पादत्रयं भवेत् [1] **॥ 100 ॥**

तालानां - తాళానకు जातिभेदेन - చతురశ్ర త్ర్యశ్రాది భేదంచాతను पादभागः - పాదభేదము, अनेकधा - అనేక విధాలు, भवेत् - అవును. ఆ భేదమే చెప్పుచున్నాడు. चतुरश्रः - చతురశ్రాది జాతిగల చచ్చత్పుటాది తాళము, चतुष्पादः - నాలుగు పాదాలు గలద. యీ తాళముంన్ను ఏక కళగాని ద్వికళ గాని, చతుష్కళగాని, అయినప్పుడు నాలుగు పాదాలు గలది. లేక అర్ధకళ పాదకళ నీచకళాదులు గలిగినది ఆయనా ఆ రెండు పాదాలు ఒక్క పాదము గలిగినది అవుగాని, నాల్గు పాదాలు లేవని తెలుసుకునేది. त्र्यश्र - త్రయశ్ర జాతి తాళమందు, पादत्रयं - మూడు పాదాలు, भवेत् - వచ్చును. యీ తీరుననే ఖండజాతి తాళానకు రెండు పాదాలంన్నర మిశ్ర జాతి తాళానకు మూడు పాదాలంన్నరను. సంకీర్ణ జాతి నాలుగు పాదాలంన్నర యేక కళాదులు గల్గినప్పుడు నియమంగాన వచ్చును. అర్ధకళ పాదకళాదులు అయితే యెన్నే శి పాదాలు రావని తెల్సుకునేది. కళా అనంగానే దందిన కళా శబ్దానకు అర్థం చెప్పుచున్నాడు.

कलाशब्दः क्रियायां च काले लघुनिवर्तते।
तत्र चैवकलत्रादौ [चैककश्चादौ] कला वक्त्रं [वक्रे] प्रदी[गी]यते [2] **॥ 101 ॥**

తాళానకు క్రియలు పెట్టేటప్పుడు కళలు చూపుచుంనాడు అనేటి వ్యవహారం వుంనది గనుక. कलाशब्दः -కళా శబ్దము, क्रियायां - క్రియలు చూసేటప్పుడు సశబ్ద: నిశబ్ద క్రియలయెందు వచ్చును. చతుర్భాగంలో నగం కళా కాలగనుక కాలమనేటి ప్రాణం నిరూపించేటప్పుడు, काले - కళాకాలమందు వచ్చును లఘువు యెందు కళలనేటి వ్యవహారం వున్నది గనుక. అంగాలు నిరూపించేటప్పుడు ,लघु - లఘువు యెందు వచ్చును. ఏక కళ, ద్వి:కళ, చతు:కళలనేటి వ్యవహారం వున్నది గనుక తాళకళలు నిరూపించేటప్పుడు वक्रे - గురువందు వచ్చునని తెల్సుకునేది. తాళము ఏక కళ, ద్వి:కళ, చతుష్కళలని యీ మూడు భేదాలుంన్ను యే తీరున తెలుసుకోవాలంటెను చెప్పుచున్నాడు.

---

1. BK - p.121
2. Suggested readings are based on BK - p.121

तेषु वक्रप्रमाणेन तालोऽप्येककलादिकः[1]।

तेषु - పాద భాగాలయెందు ,वक्रप्रमाणेन - वक्र - గురువు యొక్క ప్రమాణేన- సంఖ్యా నియమంచాతను, तालोऽपि - తాళముంన్ను, एककलादिकः - ఏకకళ, ద్వికళ, చతుష్కళల కలదని పలుకంబడును. యిందుకు భావము. తాళంయొక్క వొక్కొక్క పాదమందు వొక్కొక్క గురువు వచ్చేనాయనా ఆ తాళము ఏకకళ అనంబడును. వొక్కొక్క పాదమందు రెండేశి గురువులు వచ్చేనాయనా ఆ తాళము ద్వి:కళ యనంబడును. వొక్కొక్క పాదమందు నాలుగేశి గురువులు వచ్చేనా యనా అది చతుష్కళ యనంబడును. ఈ అర్థం మార్గతాళాల యెందు కలగ జెప్పుచున్నాడు.

तत्र चच्चत्पुटं प्रोक्ता चतुरश्रं मनीषिभिः।
स त्रिधैककलापूर्वं द्विःकलश्च चतुष्कलः॥ 102॥

चच्चत्पुटः - చచ్చత్పుట తాళము चतुरश्राः- చతురశ్ర జాతిదని, मनीषिभिः - విద్వాంసులచాతను, प्रोक्तः - పలుకంబడినది. सः - ఆ చచ్చత్పుటం పూర్వ-తొలుసారి एककलः - ఏకకళవై యుండును. అటుమీదట ద్వికఃళలైయుండును, అటుమీదట చతుష్కళలై వుండును, అని మూడు విధాలు తెల్సుకునేది. ఏక కళైన చంచత్పుట స్వరూపం చెప్పుచున్నాడు.

एककालो नामगतैः गतैस्तत्र यथाक्षरः।

तत्र - ఏక కళ, ద్వికళ, చతుష్కళలనయిన చచ్చత్పుటల లోను ఏక కళైన చచ్చత్పుటం नामगतैः - చచ్చత్పుట మనేటి నామమును పొందినటువంటి, गतैः - గురు లఘు ప్లుతాళ చాతను, यथाक्षरः - యథాక్షర మనిపించుకొనును.

अक्षराणामनतिक्रमो यथाक्षरम्। अव्ययीभावः यथाक्षरमस्यास्तीति मत्वर्थी ये अकारे वा अर्श आदिभ्योऽजिति अच्प्रत्यय एव यथाक्षरमिति रूपं सिद्धम्॥

ఈ యథాక్షర చచ్చత్పుటము एककलः ఏకకళ అనిపించుకొనును. యిందుకు భావము. చచ్చత్పుట మనేటి పేరున వుండేది అక్షరాల యొక్క స్వరూపం విచారింస్తేను. ఏక కళైన చచ్చత్పుటానకు వుండేది గురు లఘు ప్లుతాలుంన్ను ఏక కళ చచ్చత్పుటాన్ను లక్షణముంన్ను యేర్పడుచున్నది. అది యే తీరంటెను చచ్చత్పుట మనేటి నామమందు 'च' అనేటి సంయోగముదాన వుండగాను మొదటి 'च' కారం గురు ఆయను. [च्च] అనేటి సంయోగము పరానవుండంగాను రెండో 'च' కారం ముంన్ను గురువు ఆయను. 'त्पु' అనేటి సంయోగము పరాన లేదు గనుక, లఘువాయను. 'टं' అనేటి సానుస్వరం విసర్గసంమిశ్రం అనేటి లక్షణానుసారన వొంటినుంన్న గలదిన్ని రెండుసుంన్నలు గలదన్ని గుర్వు గనుక. గురువై రాగాను. चच्चत्पुटेत्संतं[त्वन्त्यं]प्लुतं विधुः అనేటి విశేష వచనానుసారాన అంతమందు వుండేది 'टं' అనేటి ప్లుతమాయను. యీ తీరున నామ కళాలైన అక్షరాలచాతనే రెండు

1. BK - p.121

గురువులుంన్ను వొక్క లఘువుంన్ను వొక్క ప్లుతమున్ను యేర్పాడాయను యీ యథాక్షర ఏకకళ చచ్చత్పుటానకు లక్షణం.

ताले चच्चत्पुटे ज्ञेयं गुरूद्वन्द्वं लघुप्लुतम्॥ 103॥

అనేటి లక్షణం యేర్పాటాయెగనుక తెల్సుకునేది. SSIŚ - యిది యథాక్షరైకకళ చచ్చత్పుటం. యీ చచ్చత్పుటానకు నాలుగు పాదాలుగనుక యీ నాలుగు పాదాలయందున్ను నాలుగు గురువులుగా నన్వయించ వచ్చునని తెల్సుకునేది. యిక ద్వికళ చచ్చత్పుటం చతుష్కళ చచ్చత్పుటం చెప్పుచున్నాడు.

चच्चत्पुटे स्वपादेषु द्विकले द्विकलो मतः।
चतुष्कलस्वपादेषु कलानां तु चतुष्टयम्[1]॥ 104॥

चच्चत्पुटं स्वपादेषु - స్వ - తన యొక్క. పాదేషు - పాదాల యందుంన్ను, द्विकले - వొక్కక్క పాదమందు రెండేశి గురువులు వుండేనా, అది ద్వికళయనంబడును. నాలుగు పాదాల యందున్ను వొక్క పాదమందుంన్ను कलानां तु चतुष्टयम् - నాలుగేశి గురువులు వుండేనా, అది చతుష్కళని పించుకొనును. యందుకు ప్రస్తారాలు - SSSSSSSS - యిది ద్వికళ చచ్చత్పుటం. SSSSSSSSSSSS SSSS - యిది చతుష్కళ చచ్చత్పుటం. ప్రస్తారాల మీద పాదభాగం తెలిశేది కొరకు అడ్డ గీటు తీయవలెనని సంప్రదాయం తెల్సుకునేది. చచ్చత్పుటానకు మరింన్ని మూడు కళలు గలవని వివరింప గలవాడై పారిభాషిక మాత్ర: అని ఒక మాత్ర విశేషం చెప్పుచున్నాడు.

पादभागैश्चतुर्भिस्तैर्मात्र[2]स्यान्मद्र[3]कादिषु[4]।

मन्द्र[मद्र]कादिषु - మంద్ర[మద్ర]కాది గీతాలయందు, ते - అయి, चतुर्भिः - నాలుగైనా, पादभागैः - పాద భాగాల చాతను मात्र - పారిభాషక మాత్రాస్యాత్[స్యాత్] - అవును, నాలుగు పాదాలు గల ద్వికళ చచ్చత్పుటమున్ను, యిందుకు భావము. నాలుగు పాదాలగల యే కళ చచ్చత్పుటమున్ను మాత్రా అనంబడును. నాలుగు పాదాలగల ద్వికళ చచ్చత్పుటమున్ను మాత్రా అనంబడును. నాలుగు పాదాలగల చతుష్కళ చచ్చత్పుట తాళమున్ను మాత్రా అనంబడును. పారిభాషక మాత్రా అనంగాను **భరతజ్ఞులయ్యి** పెద్దలు పాదాలతో గూడిన తాళము, మాత్రా అని, పేరు పెట్టి పిలువంగాను పారిభాషక మాత్రా అనంబడును. లఘువులవలే గురువులు సగం కాంగాను మాత్రా అయ్యిదిగాదని తెలుసుకునేది. యీ మాత్రా మద్రకాది తాళయందుంన్ను ఆగి తాను గుణమైన నాట్యమందుంన్ను ప్రయోగింపవచ్చును. అటుగనుక చతుష్కళై చచ్చత్పుట తాళమున్ను పారిభాషక మాత్రా ఆయగనుక

1. BK - p.121
2. A,B - तेन्मा, Reading based on BK -p.121
3. A,B - मन्द्र, Reading based on BK -p.121
4. BK - p.121, c.f. SR,5,21cd

యీ తీరున మాత్రలు బుచ్చుకుని చచ్చత్పుటానకు మరింన్ని ఏక కళ, ద్వికళ, చతుష్కళలు గలవని చెప్పుచున్నాడు.

अन्यत् भेदत्रयं चच्चत्पुटात्वस्ति चतुष्कलात्।
द्विगुणद्विगुणत्वेनाष्टाविंशत् शतावधिः॥ 105॥

चच्चत्पुट - చచ్చత్పుటమనేటి తాళమందు चतुष्कलात् - ముందు చెప్పిన యేక కళ, ద్వికళ, చతుష్కళల కంటేను अन्यत् - వేరే అయ్యి, भेदत्रयं - మూడు భేదాలు, अस्ति - కద్దు. అది యే తీరంటే చెప్పుచున్నాడు. अष्टाविंशति शतावधिः - నూట యిరువై యెనిమిది పర్యంతమున్ను, द्विगुणद्विगुणत्वेन - యినుమడి యినుమడి చేసి వుండి. యిందుకు భావము. చతురశ్ర జాతి చచ్చత్పుట తాళం చతుష్కళకు పదహారు గురువులు గనుక. ఆ పదహారు గురువులు ఒక మాత్రగా చేసుకుని, అటువంటి మాత్రలు రెండేశి అయితేను ఒక పారిభాషక గురువాయను, ఆ పారిభాషక గురువుకు వచ్చిన స్వభావ గురువులు లెక్క చేస్తేను ముప్పైరెండు గురువులాయను. యీ పారిభాషక గురువులుగల చచ్చత్పుటం యనంబడును. యీ కళ పేరు ద్విగుణిత కళైక కళ యనంబడును. యీ యేక కళ మరింన్ని ద్విగుణింస్తేను పారిభాషక మాత్రలు నాలుగాయను. పారిభాషక గురువులు రెండాయను యీ రెండు గురువులుకు వచ్చిన స్వభావ గురువులు అరవైనాలుగాయను. యీ రెండు పారిభాషక గురువులోగల చచ్చత్పుటము ద్వికళ యనంబడును. యీ ద్వికళ మరింన్ని యినుమడింస్తేను పారిభాషక మాత్రలు యెనిమిది ఆయను. ఆ యెనిమిది గూడిన పారిభాషక గురువులు నాలుగు ఆయను. ఆ నాలుగు గురువులకు వచ్చిన స్వభావ గురువులు నూట యిరవై యెనిమిది ఆయనుయ. యీ నాలుగు పారిభాషక గురువులు గల చచ్చత్పుటము చతుష్కళ యనంబడును. యీ కళకు పేరు ద్విగుణిత చతుష్కళైక కళ చతుష్కళ. యేక కళనుండి ఆరుమార్లు ద్విగుణక్రమాన యెచ్చించ్చంగాను నూట యిరువై యెనిమిది గురువులాయ గనుక. యిది చతురశ్ర జాతి తాళాన్కు పరమావధి. యీ నూట యిరువై యెనిమిది గురువులనుండిన్ని అర్ధార్ధ క్రమాన ఆరుమార్లు తగ్గిస్తేను యేక కళ దగ్గిర నిలుచును. ఆ పరమావధి వర్ధమాన ప్రయోగం. యీ తగ్గించేది హ్రాస్వ ప్రయోగం అనంబడును. యీ వర్ధమాన ప్రయోగం నూట యిరవై యెనిమిదిన్ని ద్విగుణక్రమాన మరింన్ని వృద్ధి బొందంపంబడుగాక అని శంక రాంగాను సంప్రదాయ మతానుసారాన పరిహారం చెప్పుచున్నాడు.

वर्धमाना च नष्टा च तत्कला द्विधा पुनः।
यः कला कालमारभ्य गुरुपर्यन्त वृद्धिगा।
आद्या तद्विपरीते तु बुधैर्नष्टकलोच्यते॥ 106॥

तत्कला- ఆ తాళ కళా, वर्धमाना च - వర్ధమాన కళ అనిన్ని, नष्टा च - నష్టకళ అనిన్ని, पुनः - మరిన్ని द्विधा - రెండు విధాలు గలవు. ఆ రెంటిలోనుంన్ను

వర్ధమాన కళకు లక్షణం చెప్పుచున్నాడు. यः- యేకకళైనా నేమి, कला कालमारभ्य - కళ అనేటి కాలం మొదలుకొని गुरुपर्यन्त वृद्धिगा - గురువు పర్యంతముంన్ను ద్విగుణ క్రమాన వృద్ధి బొందనాయనా, सा - అది, आद्या - వర్ధమాన కళ యనంబడును. నష్ట కళకు లక్షణం చెప్పుచున్నాడు. तद्विपरीते तु - యీ క్రమాన వృద్ధి గాక విపరీతమైతేను గురువునుండి కళా కాల పర్యన్తమున్ను అర్ధార్ధక్రమాన తరుగుచూ వచ్చేనా सः - అది ह्रस्वैः - పెద్దలచాతను, नष्टकला- నష్టకళ అని పలుకంబడును. యిందుకు భావము. రెండు కళాకాలాలు ఒక చతుర్భాగము. రెండు చతుర్భాగాలు ఒక అనుద్రుతము. రెండు అనుద్రుతలు ఒక ద్రుత. రెండు ద్రుతాలు ఒక లఘువు. రెండు లఘువులు ఒక గురువు. యీ తీరున కళాకాలం మొదలుకుని గురు పర్యన్తం వృద్ధి బొందంచంగాను. వర్ధమాన కళ గురువు మీద ప్లుతమున్ను గురువు మీద కాకపాదం వుంన్నాగానిన్ని రెండు గురువులు గూడితే ఒక ప్లుతం కాదు గనుకనున్ను. రెండు ప్లుతాలు గూడితే ఒక కాకపాదం కాదు గనుకనున్ను. ద్విగుణ క్రమాన గురువు మీద వృద్ధి లేక గురువందు వృద్ధి నిలిచెను. ఇది వర్ధమాన కళ. యిక నష్టకళ. గురువు లఘువు ద్రుత అనుద్రుత చతుర్భాగం కళ అని యీ ఆరు భేదాలచాతను గురువు నుండి కళా కాలందనుకాను అర్ధంచుకురాగాను నష్టకళ అని తెల్సుకునేది. యీ తీరున కళాద్వయం చెప్పి చచ్చత్పుటానకు నూట యిరువై యెనిమిది గురువులు పరమావధి అయినందుకు జ్ఞాపకం చెప్పుచున్నాడు.

गुरूण्येककले ताले यावन्त्येवं लघु क्रमात्।
यावन्त्यश्च कलाभेदास्तावान्ति परमावधि[1]॥ 107॥

एककलैन ताले - చతురశ్ర జాతిఅయిన చచ్చత్పుట తాళమందు यावन्ति - యెన్ని, गुरूणि - గురువులు కలవు, एवं - ఈ ప్రకారాననే, लघु क्रमात् - లఘువుల యొక్క క్రమం వల్లను యిటనంగాను. ఆ గురువుల లెక్క చేస్తేను యెన్ని లఘువులాయను, ఆ లఘువుల లెక్కచేస్తే యెన్ని ద్రుతలాయను, ఆ ద్రుతలు లక్ష చేస్తేనే యెన్ని చతుర్భాగాలు ఆయను, ఆ చతుర్భాగాలు లెక్ష చేస్తేను యెన్ని కళాకాలాలవుచున్నదో, तावन्ति - అన్నిగురువులు, परमावधौ[धि] - పరమావధియందు వచ్చును. ఇందుకు భావము. చతురశ్ర జాతి చచ్చత్పుటానకు యేక కళ అయితేను నాలుగు గురువులు వచ్చును. ఆ నాలుగు గురువులు లెక్ష చేస్తే యెనిమిది లఘువులు, ఆ యెనిమిది లఘువులు లెక్ష చేస్తేను పదహారు ద్రుతాలు. ఆ పదహారు ద్రుతాలు లెక్ష చేస్తేను ముప్పైరెండు అనుద్రుతాలు. ఆ అనుద్రుతాలు ముప్పైరెంటికి అరవైనాలుగు చతుర్భాగములు, అరవైనాలుగు చతుర్భాగములకుంన్ను నూట యిరవై యెనిమిది కళాకాలాలాయ గనుక. వృద్ధి క్రమమప్పుడుంన్ను ద్విగుణ క్రమాన వృద్ధి బొందంచంగాను ఏకకళకు నాలుగు గురువులు గనుక. ఆ నాలుగు గురువులున్ను ద్విగుణ క్రమాన ఆరు మార్లు వృద్ధి

1. BK - p.121

బొందంచంగానయినవి. నాలుగు, యెనిమిది, పదహారు ముప్పైరెండు అరవైనాలుగు, నూటయిరవై యెనిమిది గురువులాయగనుక. చతురశ్ర జాతి తాళాన్కు పరమావధి నూటయిరవై యెనిమిది గురువులుగాని అధిక తక్కువలు రావని తెల్సుకునేది. యీ తీరుననే సకల తాళాలకు పరమావధి జాతి భేదంచాత తెల్సుకునేది. ఇప్పుడు సకల తాళాలకుంన్ను యేకకళ ద్వికళ చతుష్కళలు చెప్పంబడిగాని మధ్యే త్రికళయేల చెప్పంబడలేదని ఆక్షేపంచేశి పరిహరింపుచున్నాడు.

कलानिरूपणे तेषां त्रिःकला नोच्यते कथम्[1]।

తేషాం - తాళాల యొక్క, కలానిరూపణే - కళలు నిరూపించేటి సమయమందు, యేకకళ ద్వికళ చెప్పి చతుష్కళల వివరించెగాని త్రి కలా కథమ్ - యెట్టుగా, నోచ్యతే- వివరింపంబడకపాయను. త్రికళలేనందుకు జ్ఞాపకమేలేదని ఆక్షేపం. యిందుకు పరిహారం చెప్పుచున్నాడు.

तथाऽपि चत्तुरश्रस्य त्रिकलस्य चत्तुष्कलात्।
त्र्यश्राद्भेदस्य सिद्धयर्थं त्रिकला तेषु नोदिता [2]॥ 108॥

తథాఽపి - అటైనాగానిన్ని త్రికళ అంగీకరిస్తేను త్రికలస్య - త్రికళ అయిన చత్తురశ్రస్య - చతురశ్ర జాతి తాళానకు, చత్తుష్కలాత్ - చతుష్కళైన, త్ర్యశ్రాత్ - త్రయశ్రజాతి తాళానకంటెను. భేదస్య సిద్ధయర్థం - భేదముసిద్దించేటి కొరకు, తేషు -ఆ తాళాలయందు త్రికలా - త్రికళ, నోదితా - వివరింపంబడదాయను. యిందుకు భావము - యెనిమిది మాత్రలుగల చచ్చత్పుట తాళం చతురశ్ర జాతిది. యీ తాళానకు త్రికళ అంగీకరిస్తేను పన్నెండు గురువులు గలదాయను. చాచపుట తాళం ఆరుమాత్రలు గలది గనుక. త్రయశ్రజాతి తాళమూయెను. ఆ చతుష్కళ అయితేను పండెండు గురువులు ఆయను గనుక. చతురశ్ర జాతి తాళానకు త్రికళ అంగీకరస్తేను చచ్చత్పుట తాళము త్రికళముంన్ను చాచపుటం చతుష్కళకుంన్ను భేదంలేక పోవు గనుక. చతురశ్ర జాతి తాళానకు త్రికళ లేదని తెల్సుకునేది. త్రయశ్రజాతి అయ్యి చాచపుటానకుంన్ను త్రికళ అంగీకరస్తేను బాధకం చెప్పుచున్నాడు.

त्र्यश्रस्य त्रिकलस्तस्य द्विकला संकरान्न हि।
भवेद्भेदस्ततो भेदः त्र्यश्रेनोक्ता हि तत्कला॥ 109॥

త్ర్యశ్రః- త్రయశ్రజాతి తాళాము, త్రికలశ్చేత్ - త్రికళ గలదని అంగీకరస్తేవాయనా తస్య - ఆ త్రికళైనా త్రయశ్రజాతి తాళానకు ద్వికలాత్ - ద్వికళైన సంకరాత్ - సంకరజాతి తాళానకంటేను భేదః - భేదము, సభవేత్ - లేకపోవును. తతః - ఆ ద్వికళైన సంకరాత్ - సంకరజాతి తాళానకంటేను భేదాత్ - భేదంవల్లను, త్ర్యశ్రే - త్రయశ్రజాతి తాళమందు, తత్కలా - ఆ త్రికళా, నోక్తా - చెప్పబడదాయను. యిందుకు భావము. త్రిశ్ర జాతి అయ్యి చాచపుట తాళానకు త్రికళ అంగీకరస్తేను తొమ్మిది గురువులాయను గనుక. యీ

1. BK - p.121
2. BK - p.121

త్రికళైన చాచపుట తాళానకు సంకీర్ణ జాతి తాళాం ద్వికళైతేను తొమ్మిది గురువులు గనుక. ద్వికళలయ్యి సంకీర్ణ జాతి తాళానకుంనవి భేదంలేక పోవును. అటుగనుక యీరెంటికిన్ని భేదం కలిగేటి కొరకు, త్రయశ్రజాతి తాళలయందు యక్కడా త్రికళ అంగీకరించరాదు. యీ చతురశ్రత్రయశ్రలు రెండుంన్ను ప్రధానులు గనుక. ఈ రెంటియందు యెప్పుడు త్రికళలేక పోవునో అప్పుడే యీ జాతులు రెంటి వల్ల పుట్టిన ఖండ మిశ్ర సంకీర్ణ జాతులు గల తాళాలయందు త్రికళ శంకంకు అవకాశమేలేదని తెల్సుకునేది. ఇప్పుడు సకల తాళాలకున్ను క్షిప్తైకకళ అనేటి వొక్క కళ గద్దని చెప్పుచున్నాడు.

प्रत्येकं चत्तुरश्रादेश्चत्तुर्भागं च तत्कलाः।
एकं त्यक्त्वा त्रिभागास्स्युः क्षिप्तैका सन्निका [सज्ञिता][1] ब्तुधैः[2] ॥ 110 ॥

चत्तुरश्रादेः - చతురశ్రాది తాళాలకు, प्रत्येकं - వొక్కొక్క తాళానకు ఏకకళ ద్వికళ చతుష్కళలకుయెన్ని గురువులువచ్చునో,तत्कलाः-ఆ మూడుకళలగురువులున్ను లెక్క చేసి चत्तुर्भागं - నాల్గు పాళ్లుచేసి, एकं - ఒకభాగమును, त्यक्त्वा - విడిచి त्रिभागाः - కడమ మూడు భాగాలకు వచ్చిన గురువులు, ब्तुधैः - విద్వాంసుల చాతను क्षिप्तैका सज्ञिता - క్షిప్తైక కళ అనేటి పేరు గలదిగా చాయబడినది అని తెల్సుకునేది. యిందుకు భావము. చతురశ్ర జాతి చచ్చత్పుట తాళానకు యేకకళకు నాలుగు గురువులుంన్ను ద్వికళకు యెనిమిది గురువులుంన్ను చతుష్కళలకు పదహారు గురువులుంన్ను కూడంగాను యిరవైయెనిమిది గురువులాయను. యిందులో ఒక పాలు విడిచి మూడు పాళ్లు కూడంగాను యిరవై వక్క గురువాయగనుక. ఆ యిరవై వక్క గురువు గలదు క్షిప్తైక కళ చచ్చత్పుట తాళము. యీ తీరుననే చాచపుటనకు పదిహేను గురువులుంన్ను ఒక లఘువుంన్ను ఒక ద్రుతాను వస్తేను అది క్షిప్తైక కళ చాచపుటము. యీ తీరుననే సకల తాళాలకుంన్ను క్షిప్తైక కళ గద్దని తెల్సుకునేది.

ह्रस्वयोरेवमर्धार्धमानवो व्यञ्जनावधिः।

ఇప్పుడు హ్రాస[హ్రాస్వ] క్రమ మప్పుడు నిజ కళా విశేషాలు కలవని చెప్పుచుంన్నాడు. చతురశ్ర జాతి అయ్యి చచ్చత్పుటానకు యేకకళ అయిన అప్పుడు యెనిమిది మాత్రలు గనుక. ఆ యెనిమిది మాత్రలనుండిన్ని व्यञ्जनावधिः - అనుద్రుతందాకాను ఆరుమార్లు अर्धार्धमानवः - సగం సగం తగ్గించుకో రాగాను ఆరు భాగాలకున్ను వొక్కొక్క భాగానకు నిలిచిన మాత్రలు. మొదటి భాగానకు యెనిమిది మాత్రలు, రెండో భాగానకు నాలుగు మాత్రలు, [మూడో భాగానకు రెండు మాత్రలు] నాలుగో భాగానకు ఒక మాత్ర, అయిదో భాగానకు ద్రుత, ఆరో భాగానకు అనుద్రుత వచ్చును - అని తెల్సుకునేది. యీ ఆరు భాగాలకున్ను వొక్కొక్క భాగానకు నిలిచిన మాత్రలకు పేర్లు చెప్పుచుంన్నాడు.

---

1. Based on the Commentary
2. BK - p.121

आदौकला ततश्चार्धकला पादकला ततः।
नीचा नीचा तथा चैव ततो नीचतमा भवेत्॥ 111॥

యెనిమిది మాత్రలు గల చచ్చత్పుటాలకు యేకకళ, నాలుగు మాత్రలు గల చచ్చత్పుటం అర్ధకళ, రెండు మాత్రలు గల చచ్చత్పుటం పాదకళ, ఒక మాత్ర గల చచ్చత్పుటం నీచకళ, ద్రుతంగల చచ్చత్పుటం నీచతర కళ, అనుద్రుతంగల చచ్చత్పుటం, నీచతమ కళ అని, యీ ఆరు భేదాలకుంన్ను ఆరు నామాన్తరాలని తెల్సుకునేది. ఇప్పుడు చాచపుటానకు కళలు చెప్పుచున్నాడు.

त्र्यश्रो यथाक्षरश्चाचपुटोऽपि द्विः कलस्ततः।
चतुष्कलस्ततोऽपि स्यात् कलात्रयविशेषवान्॥ 112॥

चाचपुटोऽपि - చాచపుట తాళముంన్ను త్రయశ్ర జాతిది. यथाक्षर - నామమందు వుండేటి అక్షర స్వారస్యం చాతనే లఘు గురువులు గలది. అది యేతీరంటే - చాచపుటమన్న చోటను 'చా' గురువు, 'చ' అనేటి, ['పు' అనేటి] రెండున్ను లఘువులు, 'టం' విశేష వచనం లేదు గనుకనుంన్ను అనుస్వారంతో గూడినదింన్ని గనుకనున్ను గురువాయను. కూడా ఆద్యంతాలు గురువులుంన్ను మధ్య రెండు లఘువులు రెండున్నాయను. యీ అక్షరాలవల్లనే भगणो गुरुयुक्तश्चेत् भवेच्चाचपुटाभिधः అనేటి లక్షణముంన్ను తెలియంబడెను. यथाक्षरः - అంన్నదానవల్లను यथाक्षरः - చాచపుటము యేకకళని తెల్సుకునేది. యీ యేకకళ చాచపుటానకు ప్రస్తారం. S IIS ఆ తరువాతను ద్విగుణ క్రమాన వృద్ధి బొందంపంగాను ద్వి[యేక]కళ, ద్వికళ అవును. ద్వికళ ద్విగుణిస్తేను చతుష్కళ అవును. ఆ చతుష్కళ ద్విగుణింస్తేను, ద్విగుణిత చతుష్కళైక కళ అదింన్ని ద్విగుణింస్తేను ద్విగుణిత చతుష్కళ అనేటి కళా భేదాలుగలవని చచ్చత్పుటం వలెనె తెల్సుకునేది. యిందుకు పరమావధి తొంభై ఆరు గురువులు. యీ పరమావధికి జ్ఞాపకం పూర్వంవలెనె తెల్సుకునేది. యిందుకున్ను వృద్ధి హ్రాసాలు[హ్రాస్వాలు] వర్ధమాన కళ నష్టకళ నీచకళాదులు వాటి పాదభేదాదులున్ను త్రికళ లేకపోయినది మొదలైన విశేషాలు మునపటివలెనే తెల్సుకునేది. యికను షట్పితాపుత్రకకు కళలు చెప్పుచున్నాడు.

षट्पितापुत्रकस्य त्रिभेदश्चापि तथा त्रिधा।

षट्पितापुत्रकः - షట్పితాపుత్రక అనేటి తాళము त्रयश्रः -త్రయశ్ర జాతిది గనుక. तथा - పూర్వ ప్రకారాననే యధాక్షరమనింన్ని ద్వికళయనింన్ని చతుష్కళయనింన్ని మూడు భేదాలు గలది యధాక్షరమైన షట్పితాపుత్రక మందు विशेषोस्ति - విశేషం కద్దు. ఆ విశేషం చెప్పుచున్నాడు.

[यथाक्षरे विशेषोस्ति] प्लुतमाद्यन्तयोर्भवेत्॥ 113॥

आद्यन्तयोः - షట్పితాపుత్రక మనేటి నామం యొక్క ఆద్యన్తాలయందు పుట్టేది మొదటి అక్షరముంన్ను కడపటి అక్షరమున్ను ప్లుతం. प्लुतं भवेत् అవును.

అదియేతీరంటేను. 'ష' అనేటి మొదటి అక్షరం ప్లుతమాయను. 'ట్పి' అనేటి లఘువు 'తా' అనేటిది గురువు 'పు' అనేటిది సంయుక్త పరాన వుండంగాను గురువాయను. 'త్రి' అనేది లఘువు 'కం' అనేది కడపట అక్షరంగనుక ప్లుతం - యీతీరున నామాక్షరాలచాతనే గురు లఘు ప్లుతాలుంన్ను पलगागलपाश्चैव षट्पितापुत्रके मतः అనేటి లక్షణముంన్ను యేర్పాటాయనని తెల్సుకునేది. యిందుకు ప్రస్తారం - ŚISSIŚ - యిది యథాక్షర షట్పితాపుత్రకం. త్రయశ్రజాతి అయినాను చాచపుటంవలె మూడు పాదాలు గలది గాదు. పాదాలనేటందుకు విశేషం కద్దని చెప్పుచున్నాడు. पादोपि षट्पितापुत्रिकं - యొక్కపాదమున్ను षड्विधाश्चैव - ఆరు విధాలని षट्पितापुत्रिके - షట్పితాపుత్రక మందు मनः - సంమతము అన్నాడుగనుక. షట్పితాపుత్రక తాళానకు ఆరు పాదాలు గలవని తెల్సుకునేది. యీ యారు పాదాల యందుంన్ను ఏక కళ ద్వికళ చతుష్కళా భేదంచాతను వచ్చే గురువుల యొక్క సంఖ్యా నియమం చెప్పుచున్నాడు.

यथाक्षरश्चैककले षट्पितापुत्रिको मतः।
द्विकलोद्वादशकलो द्विगुणस्तु चतुष्कलो॥ 114॥

షట్పితాపుత్రకమనేటి తాళము, एक कले - యేకకళైయుండేటప్పుడు यथाक्षरः - అక్షరాను గుణమైన లఘు గురు ప్లుతాలు గలదై, मतः - సంమతము. द्विकले - షట్పితాపుత్రికం, ద్వికళైనప్పుడు द्वादशकलः - పండెండు గురువులు గలదై. యీ పండెండు గురువులుంన్ను ఆరు పాదాలయందుంన్ను రెండు గురువులు అన్వయించంగాను ద్వికళ అని తెల్సుకునేది. चतुष्कले - చతుష్కళ న్నుండగాను द्विगुणः - ద్వికళంటేను. యినుమడైన-యిరవై నాల్గు గురువులు గలది. యిందుకు భావము- షట్పితాపుత్రకము ఆరు పాదాలు గలదిగనుక. యేకకళైనప్పుడు ఆరు పాదాలయందుంన్ను నాలుగేశి గురువులు వచ్చునని తెల్సుకునేది. యీ షట్పితాపుత్రికానకు నామాన్తరాలు కలవని చెప్పుచున్నాడు.

उत्तमः पञ्चपाणिश्च तस्य संज्ञा द्वयं भवेत्।

उत्तमः - ఉత్తమమనిన్ని, पञ्चपाणिः - పంచమపాణి అనిన్ని, तस्य - ఆ షట్పితాపుత్రికానకు संज्ञा द्वयं - రెండు ప్రతి నామాలు, भवेत् - కలవని తెల్సుకునేది. ఇందుకు పరమావధ నూట తొంబై రెండు గురువులు కడమ కళా విశేషాలు చచ్చట్పటానకు వలెనె తెల్సుకునేది. ఉద్ఘటస్వరూపం చెప్పుచున్నాడు.

उद्घटोऽपित्र्यश्रभेदस्य[भेदःस]प्रस्तारेयथाक्षरः[1]॥115॥

उद्घटोऽपि - ఉద్ఘట తాళమున్ను त्र्यश्रभेदः - త్రయశ్ర జాతిగలది. सरिः - ఆ తాళమున్ను ప్రస్తారే- ప్రస్తరించేటప్పుడు यथाक्षरः - అక్షరాను గుణమైన గురువులు గలది. అది యే తీరంటేను. ఉద్ఘటం అనేటప్పుడు ['ఉ'] అన్నది సంయుక్త

1. cf. SR,5,24ab

పదానవుండంగాను గురువాయను. 'ద్వ' అన్నది సంయుక్తం పదాన వుండంగాను గురువాయను. 'టం'[ట్టం] అన్నది అనుస్వారంతో గూడంగాను గురువాయను. యీ 'ఉద్వటం' అనే నామాక్షర స్వారస్యాననే మూడు గురువులుంన్ను उद्वटो मगणश्चैकः - అనేటి లక్షణంముంన్ను యేర్పాటాయనని తెల్సుకునేది. యిందుకు ప్రస్తారాలు - S S S - యిది యథాక్షరోద్వట్టము. ఏక కళ యందుకు ద్వికళ చతుష్కళలు పరమావధి అందుకు జ్ఞాపకం. పాదభేదాలు కడమ కళా విశేషాలంనిన్ని చాచపుటం వలెనే తెల్సుకునేది. సంపక్వేష్టాకం చెప్పుచుంన్నాడు.

संपक्वेष्टाकोऽपि भेदः षट्पिता पुत्रिकस्य च।
तद्वद्यथाक्षरः कार्यः प्लुतमाद्यन्तयोः भवेत्[1]॥ 116॥

संपक्वेष्टाकोऽपि - సంపక్వేష్టాకమనేటి తాళమున్ను త్రయశ్ర జాతిది. షట్పితాపుత్రికం యొక్క, भेदः - భేదము सः - ఆ సంపక్వేష్టాకము तद्वत् - ఆ షట్పితాపుత్రికం వలెను, यथाक्षरः నామాక్షరాలననుసరించిన గురుప్లుతాళనున్ను లక్షణముంన్ను కలదిగాను कार्यः చాయదగినది. అది యేతీరంటేను చెప్పుచుంన్నాడు. आद्यन्तयोः - సంపక్వేష్టామనే నామం యొక్క ఆద్యంతాళ యందు వుండేటి అక్షరాలు प्लुतम् - ప్లుతమును, भवेत् - అవును. అంన్నాడు గనుక. 'సం' అనేటి ప్లుతమాయను. 'స్ప - అనేదింన్ని 'ద్వే' అనేదిన్ని సంయుక్తపదాన వుండగాను గురువులాయను 'ష్టా' - అనేదిన్ని గురువు 'కం' - అనేదింన్ని ప్లుతమాయను. యీనామాక్షరాల స్వారస్యంచాతనే - Ś S S S Ś - ఈ తీరుననే ప్రస్తారాలుంన్ను గురు ప్లుతాలుంన్ను मगणस्य प्लुताद्यन्त संपक्वेष्टाक इष्यते అనేటి లక్షణముంన్ను ఏర్పాటాయను. प्लुताद्यन्तः प्लुतः ప్లుతము ఆద్యంతాళ గలటువంటి मगणः - మగణము, संपक्वेष्टाकः - సంపక్వేష్టాకమని కళ యిందుకు ద్వికళ చతుష్కళలు చెప్పుచున్నాడు.

अयं स्वयोनिवत् ज्ञेयो द्विः कलश्च चतुष्कलः॥ 117॥

अयं - ఈ సంపక్వేష్టాకముంన్ను स्वयोनिवत् - తనకు కారణమైన షట్పితాపుత్రికం వలెనే ఆరు పాదాలు గలదిగనుక. యేకకళైనప్పుడు వొక్కొక్క పాదమందు వొక్కొక్క గురువు అన్వయించును. ద్వికళైనప్పుడు పన్నెండు గురువులు అయ్యింది గనుక, వొక్కొక్క పాదమందు రెండేశి గురువులు అన్వయించును. చతుష్కళైనప్పుడు యిరవైనాలుగు గురువులాయనుగనుక వొక్కొక్క పాదమందు నాలుగేశి గురువులు వచ్చునని తెలుసుకునేది. ఈ సంపద్వేష్టానకు పరమావధి నూటతొంబైరెండు గురువులు. యీ పరమావధి జ్ఞాపకాలు కడమవిశేషాలంనిన్ని షట్పితాపుత్రక సంపక్వేష్టాకములు యథాక్షరాలొకంచుంన్న యేకకళ అనేటి పక్షం దూషించి **చూడామణిమతం వారు** చెప్పుచున్నారు.

---

1. cf. SR,5,24cd - 25ab

एतौ यथाक्षरौ स्यातां चाचपुटश्च चतुष्कलात्।
तयोर्द्विकलयोश्चैव न स्यादेव इति स्थितिः।

एतौ - ఆరేశి గురువులు గల షట్పితాపుత్రక సంపక్వేష్టాకాలకు, चतुष्कलात् - చతుష్కళైన चाचपुटात् - చాచపుట తాళానకంటేను भेदः - భేదము, न स्यात् - లేకపోవును. యిందుకు భావము. షట్పితాపుత్రక సంపక్వేష్టాకాలు ఏకకళైనప్పుడు ఆరేశి గురువులు గలది గనుక. ద్వికళ షట్పితాపుత్రక సంపక్వేష్టాకాలకుంన్ను భేదము లేక పోవును. ఏకజాతి గల తాళాలకు యేకకళయందు సాంకర్యం గలిగినాగానిన్ని ద్వికళకుంన్ను చతుష్కళకుంన్ను సాంకర్యం రారాదనేటి అభిప్రాయంచాత ఈదూషణం చెప్పినాడని తెల్సుకునేది. इति - యిటనేటి పాద సాంకర్యం దోషం स्थितेः- వుండంగాను. యిందుకు పరిహారం చెప్పుచున్నాడు.

एतौ च द्विकलौ ज्ञेयौ पादोऽपि त्रिविधस्तथा॥ 118॥

एतौ - ఈ యధాక్షరాలైన షట్పితాపుత్రక సంపద్వేష్టికాలు, द्विकलाः - ద్వికళై నిలిచివున్నవని, ज्ञेयौ - తెలియదగ్గిది. तथा- ఆచాచపుటంవలెనే. पादोऽपि - పాదమున్ను, त्रिविधः - మూడు విధాలు. ఆరేశి పాదాలు గనుక పాద సాంకర్యదోషాలు లేవు. కడమ సకల ప్రక్రియ చాచపుటం వలెనే తెలుసుకునేది. యీ రెండుంన్ను పరమావధి తొంబైఆరు గురు గుర్వులు వచ్చునని ఈ **చూడామణిమతం** తెలుసుకునేది. ఇది కళలు. యీ కళలు గల మార్గతాళాలు అయిదుంన్ను సదాశివుని యొక్క ఐదు ముఖాలవల్లను బుట్టినని చెప్పుచున్నాడు.

सद्योजातोवामदेवाघोराश्शंकरस्य त्र।
तत्पुरुषादीशानाच्च मार्गतालस्समुद्भवः॥ 119॥

शंकरस्य - ఈశ్వరుని యొక్క సద్యోజాత మనేదింన్ని వామదేవమనేదింన్ని అఘోరమనేదింన్ని తత్పురుషమనేదింన్ని ఈశానమనేదింన్ని ఐదు ముఖాల వల్లనున్ను, मार्गतालस्समुद्भवः - మార్గతాల- చచ్చత్పుటం మొదలయ్యి ఐదు మార్గతాళాల యొక్క समुद्भवः - పుట్టుగ, అని తెలుసుకునేది. యీ మార్గతాళాలకు క్రియలు చెప్పుచున్నాడు.

तेषां पातकलायोगं शयने[श्रेयसे][1] व्याहरामहे[2]।

तेषां - ఈ మార్గతాళాలకు पातकलायोगं - పాతకళాన సశబ్ద నిశ్శబ్ద క్రియల యోగం కూర్చేటి విధము, श्रेयसे - పాండిత్యం కొరకు, व्याहरामहे - వ్యాఖ్యానం చేశేను, అని ప్రతిజ్ఞ చేశి, తాళాంగాలకు యే యే అంగాలకు యెన్నిశి క్రియలు వచ్చునంటె చెప్పుచుంన్నాడు.

क्रियाद्वन्द्वं गुरौ ज्ञेयं त्रिमात्रस्य क्रिया त्रयम्।
क्रियैकत्वं लघौ ज्ञेयं द्रुतादौ तु तदर्धकम्॥ 120॥

1. Reading based on the commentary
2. cf. SR,5,27ab

గురౌ - గురువందు, క్రియా ద్వన్ద్వం - రెండు క్రియలని, జ్ఞేయం - తెలియందగినది. త్రిమాత్రే - ప్లుతమందు క్రియా త్రయమ్ - మూడు క్రియలు, స్యాత్ - వచ్చును. లఘౌ - లఘువందు, క్రియైకత్వం - ఒకక్రియ వచ్చునని జ్ఞేయం - తెలియదగినది. ద్రుతాదౌ - ద్రుత అనుద్రుతల యంద, తదర్ధకమ్ - క్రియలో సగం ద్రుతకున్న, అందులో సగం అనుద్రుతకున్ను యీ రీతున తెలుసుకునేది. యే యే అంగము యే యే క్రియలు చాత పట్టవలెనంటేను చెప్పుచున్నాడు.

ధ్రువకాకృష్యసర్పిణ్యో ప్లుతే గ్రాహ్య గురౌ పునః।
ధ్రువకా పతితే చైవ శేషేషు ద్రువకాః స్మృతాః॥ 121॥

ప్లుతే - ప్లుతమందు, ధ్రువకా కృష్యసర్పిణ్యో - అనేటి మూడు క్రియలు వచ్చును గురౌ పునః - గురువందైతేను ధ్రువకా పతితే చైవ - ధ్రువకాపతితాలనేటి రెండు క్రియలు వచ్చును. శేషేషు - లఘు ద్రుతానుద్రుతలయందున్ను ధ్రువక - ధ్రువక లఘువందున్ను ఆ ధ్రువకలో సగం ద్రుతయందున్ను ఆ సగంలో సగమను ద్రుతయందు వచ్చునని తెలియదగినది. యీ క్రియలు దేశి తాళాల లఘు గురు ప్లుతాలకని తెలుసుకునేది. మార్గతాళాలకు వచ్చేటి క్రియలు **రత్నాకరం** వారు చెప్పుచున్నాడు.

आद्यवर्णैः पातकला निश्शंकपर्यभाषतः[1]।

సశబ్దనిశ్శబ్ద మార్గక్రియలు ఆద్యవర్ణైః - ఆ సశబ్ద నిశ్శబ్ద క్రియల యొక్క పేరులయందు వుండేటి అక్షరాలచాతను నిశ్శంకః - శార్ఙ్గదేవుడు పర్యభాషతః - పలికెను. ఆ ప్రకారం చెప్పుచున్నాడు.

चच्चत्पुटैककले|चच्चत्पुटे त्वेककले|[2] संशताशं यथाक्रमम्[3]॥ 122॥

ఏకకలే - యధాక్షరమైన చచ్చత్పుటే - చచ్చత్పుట తాళమందు, సశతాలః - స - సన్నిపాతమున్ను శ - శమ్యాను తా - తాళమున్ను, శా- శమ్యాను యథాక్రమమ్ - యీ క్రమం తప్పకుండాను. యీ నాలుగు క్రియలున్ను యెనిమిది మాత్రలున్ను రెండు వరసను వచ్చునని తెలుసుకునేది.

తాళకళావిలాసం వారి మతము చెప్పుచున్నాడు.

क्रियाष्टकेन युक्तं वा संशेत्यादि चतुष्टयम्।
प्राप्ते तु संशये प्राप्ते निर्णयोऽत्राभिधीयते॥ 123॥

ఏకకళైన చచ్చత్పుటమందు సంశేత్యాది చతుష్టయమ్ - సంశతాశాలనేటి నాలుగు మార్గక్రియలున్ను క్రియాష్టకేన - ధ్రువక మొదలైన యెనిమిది దేశిక్రియలతోటి యుక్తం

1. cf. SR,5,27cd
2. Reading based on SR,5,28ab
3. cf. SR,5,28ab

వా - కూడ వచ్చునా అని సంశయ ప్రాప్తే - సంశయం రాగాను, అత్ర - ఈ స్థలమందు, నిర్ణయః - నిర్ణయంపంబడ అర్థము, అభిధీయతే - చెప్పంబడుచున్నది.

द्रुत[ध्रुव]कादि क्रियायोगः कलया क्रियया सह।
तथा चच्चत्पुटे ज्ञेयः संपच्छंम्या पता च सम् [संपशम्या पताश्चकः]।[1]
विसर्जिता च विक्षिप्ता क्रमाज्ज्ञेयं क्रियाष्टकम्॥ 124॥

కలయా - కళ అనేటి పేరుగల క్రియయా - ధ్రువశమ్య మొదలైన మార్గక్రియల తోడను ధ్రువకాది క్రియాయోగః - ధ్రువక సర్పిణి మొదలైన దేశి క్రియల యొక్క యోగః - సంబంధము కద్దని తెలుసుకునేది. ఆ సంబంధమే చెప్పుచున్నాడు. సంపశమ్యా పతాశ్చకః - సం - సన్నిపాతమున్ను ప - పతితాను శ- శమ్యాను ప - పతితాను తా - తాళముంన్ను శ - శమ్యమును విసర్జితా విక్షిప్తాలనేటి క్రియాష్టకమ్ - యీ యెనిమిది క్రియలుంన్ను చచ్చత్పుటే - చచ్చత్పుట తాళమందు, క్రమాత్ - వరుసనే జ్ఞేయం వచ్చునని తెలుసుకునేది. యీ యెనిమిది క్రియలలోను నాలుగు మార్గక్రియలున్ను నాలుగు దేశిక్రియలుంన్ను తెలుసుకునేది. యీ తీరుననే సకల తాళాలకున్ను క్రియలు తెలుసుకునేది. మర్గక్రియలలోను దేశిక్రియలు కలిశినందుకు సంమతి చెప్పుచున్నాడు.

ध्रुवपाते प्रयोज्यास्ता नावापादौ कदाचन[2]।

ధ్రువపాతే - ధ్రువశమ్య మొదలయ్యు సశబ్ద మార్గక్రియలు ప్రయోగించే చోట ఆవాపాదౌ- ఆవాపం మొదలయ్యి నిశ్శబ్ద క్రియలు ప్రయోగించేచోట తాః - ఆ ధ్రువక సర్పిణి మొదలైన దేశిక్రియలు న ప్రయోజ్యాః - ప్రయోగించదగినది కావు అని సంప్రదాయ వచనార్థం గనుక. సంప్రదాయ సంమతం వచనం విరోధం లేదు గనుక. మార్గక్రియలయందు దేశిక్రియలు ప్రయోగించరాదు గనుక. సంశతాళనేటి మార్గక్రియలనే కూర్చి ఏక కళకుంన్ను ద్విగుణ క్రమాన ద్వి:కళ చతుష్కళకుంన్ను పట్టవలెనని **నృత్తచూడామణి వారి మతము**. యీ రెండు మతాలకుంన్ను మాకు సంమతం గనుక, దూషణ విచారం చాయలేదని తెలుసుకునేది. ఏకకళైన చచ్చత్పుటానకు మరింన్ని **రత్నాకరం వారి మతం** చెప్పుచున్నాడు.

यद्वा शताशता तालः शम्या वा द्विर्भवेदिह[3]।

ఇదం[హ] - యీ చచ్చత్పుట తాళమందు శతాశతా- శమ్య తాళముంన్ను తాలః శమ్యా వా - తాళముంన్ను శమ్యాను తాళముంన్ను శమ్యాను కూడా యెనిమిది తాళముంన్ను[క్రియలు] ఏకకళ చచ్చత్పుట తాళమందు పట్టేది. యీ పక్షమందు విశేషం చెప్పుచున్నాడు.

---

1. Reading based on the commentary
2. SR,5,15ab. This quotation from SR has already been made verse no. 50.
3. cf.SR,5,28cd

आसारितादौ शम्यादिस्तालादिः पाणिकादिषु[1] ॥ 125 ॥

आसारितादौ - చచ్చత్పుటానకు అనుగుణమైన మద్రకాది విశేష తాళమందు शम्यादि- శమ్యముందున్ను తాళం వెన్కనుంన్ను ప్రయోగించేది पाणिकादिषु - చచ్చత్పుటనకు అనుగుణమైన పాణికాది గీత విశేషాలయందు तालादि - తాళము ముందున్ను శమ్యా వెన్కనున్నొ ప్రయోగించవలెనని తెల్సుకునేది. యిది ఏకకళ చచ్చత్పుట ప్రయోగం. చాచపుట తాళానకు ప్రయోగం చెప్పుచున్నాడు.

अन्त्ये[अन्यत्]भेदद्वयं चाचपुटे भाति [चाचपुटेऽप्यस्ति][2] मुनेर्मतम्[3]।

चाचपुटे - చాచపుట తాళమందు, अन्त्यं[अन्यत्] - కడపటవి అయినా भेदद्वयं - చంచత్పుటమందు చెప్పబడెను शताशताः तालतालः - రెండు భేదాలుంన్ను मुनेः - శార్ఙ్గదేవునికి, मतम् - సంమతము. యిందుకు భావము. శమ్య తాళముంన్ను శమ్య తాళముంన్ను తాళముంన్ను తాళముంన్నుయీ ఆరుంన్ను యేకకళ చాచపుట మందు వచ్చునని తెల్సుకునేది. **తాళకలావిలాసం వారి మతము.** శమ్యా పతితాను శమ్య తాళమున్ను తాళమున్ను పతితాను కూడాను దేశి క్రియలతోను గూడిన ఆరు క్రియలున్ను ఏకకళ చాచపుటమందు వచ్చునని తెల్సుకునేది. యిది ఏకకళ చాచపుటానకు క్రియా యోగం. షట్పితాపుత్రకానకు క్రియలు చెప్పుచున్నాడు.

उत्तरे सं ततस्तालश्चताला [ततस्तालः शतालौ][4] द्विरनन्तरम्[5] ॥ 126 ॥

उत्तरे - చచ్చత్పుట చాచపుటాలకంటెను మీదటిదైనాను షట్పితాపుత్రక తాళమందు सं - సంఘాతముంన్ను अनन्तरम् - తర్వాతను द्विः - రెండు మార్లు शतालौ - శమ్య తాళాలు వచ్చును. యిందుకు భావము. ఏకకళ షట్పితాపుత్రికానకు పన్నెండు మాత్రలు గనుక. ఆ పన్నెండు మాత్రలున్ను సంఘాత తాళాలున్ను శమ్య తాళ శమ్య తాళాలున్ను మరింన్ని సంఘాత తాళాలున్ను శమ్య తాళ శమ్య తాళాలున్నుకూడా పన్నెండు క్రియలున్ను క్రమాననే వచ్చునని తెల్సుకునేది. **తాళకళావిలాసం వారి మతము** చెప్పెను. సంఘాత, కృష్యా, పద్మిని, తాళ, శమ్య, పతిత, సంఘాత, పతిత, శమ్య, తాళ, పతిత, పద్మిని - అనేటి దేశి క్రియలతో కూడా పన్నెండు క్రియలున్ను ఏకకళ షట్పితాపుత్రికానకు వచ్చునని తెల్సుకునేది. యిది ఏకకళ షట్పితాపుత్రక క్రియ ప్రయోగం. ద్వి:కళ చచ్చత్పుటానకు క్రియలు చెప్పుచున్నాడు.

निशानिताशप्रनिशा द्विकले युग्मके मताः[6]।

---

1. cf.SR,5,29ab
2. This reading is suggested based on SR
3. cf.SR,5,29cd
4. This reading is suggested based on SR
5. cf.SR,5,30ab
6. cf.SR,5,30cd

द्विकले- ద్వికళైన युग्मके - చచ్చత్పుటతాళమందు नि - నిష్క్రామమున్ను श - శమ్యాను निः -నిష్క్రామము ता - తాళాలున్ను श - శమ్యాను प्र - ప్రవేశమున్ను नि - నిష్క్రామమున్ను श - శమ్యాను मताः - సమ్మతాలు. యిందుకు భావము. ద్వికళ చచ్చత్పుటానకు యెనిమిది గురువులుగనుక. ఆ యెనిమిది గురువులున్ను నాల్గు పాదాలుకాంగా వొక్కొక్క పాదానకు రెండేశి గురువులు వచ్చునుగనుక, ఆ పాద గురువులు క్రియల పంచి వేశి ప్రకారము. S S S S S S S S - ని శా ని శా ని తా ని తా శ ప్ర శ ప్ర - ని శ ని శ అని రెండేశి గురువులు గల వొక్కొక్క పాదానకు యీ తీరున నాలుగేశి క్రియలు క్రమాననే కూర్చవలెనని తెల్సుకునేది. ఈ ద్వికళయందు సశబ్ద నిశ్శబ్ద క్రియలు కూడినవిగనుక దేశి క్రియలకు అవకాశం లేదుగనుక **తాళకలావిలాసం వారి**కిన్ని **రత్నాకరం** వారికిన్ని ద్వికళ చచ్చత్పుటమందు భేదం లేదని తెల్సుకునేది. యిది ద్వికళ చచ్చత్పుటా క్రియాయోగం. ద్వికళ చాచపుటానకు క్రియలు చెప్పుచున్నాడు.

निशताशानिसमिति ज्ञेयाश्चाचपुटे क्रमात्[1] ॥ 127 ॥

चाचपुटे - ద్వికళ చాచ[పుట]మందు नि - నిష్క్రామమున్ను श - శమ్యాను ता - తాళమున్ను श - శమ్యాను नि - నిష్క్రామమున్ను सं - సంఘాతమున్ను क्रमात् - క్రమాననే ज्ञेयः - వచ్చునని తెలియదగినది. యిందుకు భావము. చాచపుటం త్రయశ్ర జాతిగనుక మూడు పాదాలు గలది. అది ద్వికళైనప్పుడు ఆరు గురువులు వచ్చును గనుక. ఆయారు గురువులలన్ను వొక్కొక్క పాదమందు రెండేశి గురువులు వచ్చును గనుక. అప్పుడు క్రియలు అన్వయించే ప్రకారము. S S S S S S - ని శ ని శ తా శ తా శ ని సం ని సం - అని యీ తీరున మూడు పాదాలయందున్ను పన్నెండు క్రియలున్ను క్రమాననే అన్వయించునని తెల్సుకునేది. యిది **శార్ఙ్గదేవుని** మతము. **తాళకళావిలాసం వారి** మతమైతేను మొదలి పాదభాగానకు ని శ ని శ అని రెండు గురువులున్ను ఆ నాలుగు క్రియలున్ను కూర్చేది. రెండో పాదభాగానకు తాళ శమ్యలు రెండు మార్లున్ను పుచ్చుకోవద్దు. అది యే తీరంటేను. ध्रुवपाते प्रयोज्यास्ता అనేటి సంప్రదాయం చాత నిశ్శబ్ద మార్గక్రియలు వచ్చిన పాదభాగమందు దేశి క్రియలు గూడి ప్రయోగించవచ్చుననన్నాడు గనుక. తాళశమ్యాలు రెండుంన్ను సశబ్ద మార్గక్రియలు గనుక. యీ రెండు క్రియలకున్ను సహాయంగాను రెండు క్రియలు పుచ్చుకోని పాదభాగం నడిపేది. అది యే తీరంటేను. తాళ పతిత శమ్య పతిత లనేటి నాలుగు క్రియలున్ను రెండో పాదభాగం రెండు గుర్వులకున్ను క్రమాన నడిపించేది. యీ ప్రకారాన సశబ్ద నిశ్శబ్దాలైన మార్గక్రియలు కలయక, కేవల సశబ్ద క్రియలే వచ్చేనాయనా ఆ పాదభాగమందు దేశి క్రియలు యుక్తమైనట్టు కూర్చుకునేది. సశబ్దాలున్ను నిశ్శబ్దాలున్ను కూడిన పాదభాగమందు ధ్రువకాదుల గూర్చరాదు. नावापादौ कदाचन అని నిషేదించినాండుగనుక. యీ తీరున **తాళకళా విలాసంవారి**

1. cf.SR,5,31ab

మతము తెల్సుకునేది. యిది ద్వికళ చాచపుటం ద్వికళ షట్పితాపుత్రికానకు క్రియలు చెప్పుచున్నాడు.

निप्रताशनिता निचस्ता[शता] प्रनिसं तथोत्तरे[1]।

तथा - ఆ ప్రకారననే షట్పితాపుత్రికం ఆరు పాదాలు గలది గనుక ద్వికళైనప్పుడు వొక్కొక్క పాదమందు రెండేశి గురువులు వచ్చును గనుక. उत्तरं - షట్పితాపుత్రిక మందు S S S S S S S S S S S S - మొదటి పాదభాగానకు నిష్క్రామ ప్రవేశాలు రెండు మార్లు నడిపించేది. రెండో పాదభాగానకు తాళం శమ్యలు రెండు మార్లు కూర్చక, తాళ పతిత శమ్య పతితలు రెండు దేశి క్రియలు గూర్చి నాలుగు క్రియలు నడిపించేది. మూడో పాదభాగానకు निताः - నిష్క్రామ తాళాలు రెండు మార్లున నడిపించేది. నాలుగో పాదభాగానకు निशाः - నిష్క్రామ శమ్యలు రెండు మార్లు నడిపించేది. అయిదో పాదభాగానకు ताप्र - తాళ ప్రవేశాలు రెండు మార్లు నడిపించేది. ఆరో పాదభాగానకు निसा - నిష్క్రామ సన్నిపాతాలు రెండు మార్లు నడిపించేది. యిది ద్వికళ షట్పితాపుత్రికం. యీ ప్రకారాన యీ మూడు తాళాలకున్ను ఏకకళ ద్వికళలకు పాతకళాయోగం చెప్పి చతుష్కళలకు పాతకళాయోగమందు విశేషం చెప్పుచున్నాడు.

आदावधिके[क] आवापे क्षिप्ते विक्षेपकेऽन्तके[रा]।
द्विकले पादभागस्स्यात् पादभाग चतुष्कले[2]॥ **128**॥

द्विकले - చచ్చత్పుట తాళమందుల पादभागः - వొక్కొక్క పాదానకు వచ్చేది నిశా - నితా - శప్ర - నిశం - అనేది క్రియలలోను నిశా అనేది రెండు క్రియలు आदौ - మొదలియందు आवापे - ఆవాపమనే క్రియ अधिके - అధికమవుచుండగాను अन्तके - మధ్యమమందు विक्षेपके - విక్షేపమనే క్రియ क्षिप्ते - పట్టంబడుచుండగాను चतुष्कले - చతుష్కళైన చచ్చత్పుటమందు पादभागः - వొక్కొక్క పాదము स्यात् - అవును. యిందుకు భావము. ద్వికళ చచ్చత్పుటము యొక్క ప్రథమ పాదానకు 'ని శా' అనే క్రియలు రెండు కలవుగా ఆ 'ని శా' లన రెండు క్రియలకు ఆదియందు ఆవాపమనే క్రియాను, నడుమ విక్షేపమనే క్రియాను కూరిస్తేను, 'ఆ ని ని శా' అనే నాలుగు క్రియలు అనే చచ్చత్పుట యొక్క ప్రథమ పాదమందు నాలుగు గురువులకున్ను రెండు మార్లు కూర్చేది. ద్వికళ రెండూ పాదాన్ను వచ్చేది, 'ని తా' అనేది క్రియల యొక్క ఆదిని 'ఆ' అనేది క్రియాను మధ్యమమందు 'ది[వి]' అనే క్రియాను కూరిస్తేను, 'ఆ ని వి తా' ఆయను. యీ నాలుగు క్రియలకున్ను రెండు మార్లు చతుష్కళ రెండో పాదం నాలుగు గురువులకున్ను కూర్చేది. ద్వికళ మూడో పాదానకు వచ్చేది, 'శ ప్ర' అనే క్రియల యొక్క అవిని 'ఆ' అనే క్రియాను మధ్యమమందు 'వి' అన్న క్రియాను కూరిస్తేను, 'ఆ వ వి ప్ర' అనే క్రియలాయను.

---

1. cf.SR,5,31cd
2. cf.SR,5,32. The suggested readings are also based on SR.

యీ నాలుగు క్రియలకున్ను రెండు మార్లు కూరిస్తే చతుష్కళ మూడో పాదమందు నాలుగు గురువులకున్ను కూర్చేది. ద్వికళ నాలుగో పాదానకు వచ్చేది, 'ని శా' అనేది క్రియల యొక్క, 'అ వి' కి అనే క్రియలలోను ఆదిని 'ఆ' అనే క్రియాను మధ్యమమందు 'వి' అనే క్రియాను కూరిస్తేను, 'ఆ ని వి శా' అనేది క్రియలాయను. యీ నాలుగు క్రియలున్ను రెండు మార్లు అయితే చతుష్కళ నాలుగో పాదము నాలుగు గురువులకుంన్ను కూర్చవలెనని తెల్సుకునేది. యిందుకు సంగ్రహ శ్లోకం చెప్పుచున్నాడు.

आदौवानिविशं पादे ह्यानिविता द्वितीयके।
आशविप्रा स्तृतिये तु तुर्ये त्वानिविशां तथा॥ 129॥

చతుష్కళ చచ్చత్పుటం యొక్క आदौ पादौ - మొదల పాదమందు आनिविशं - ఆవాప నిష్క్రమ విక్షేప శమ్యలు రెండు వర్సల వచ్చును. द्वितीयके - రెండో పాదమందు आनिविता - ఆవాప నిష్క్రమ విక్షేప తాళాలు వచ్చును. तृतीयके - మూడో పాదమందు आशविप्रा - ఆవాప నిష్క్రమ విక్షేప ప్రవేశాలు వచ్చును. तुर्ये तु - నాలుగో పాదమందు అయితేను आनिविश - ఆవాప నిష్క్రమ విక్షేప శమ్యలు వచ్చునని తెల్సుకునేది. యీ ప్రకారాననే ద్వికళైన చాచపుట షట్పితాపుత్రక తాళాల యొక్క పాదభాగాల యందు క్రియల యొక్క ఆది మధ్యాలయందు ఆవాప విక్షేపాలు గూర్చి చతుష్కళలైన చాచపుట షట్పితాపుత్రక పాదభాగాలున్ను నడవలేనని చెప్పుచున్నాడు.

तासां च योजना माप[रूप][1]मुच्यते शास्त्रवेदिना।
आदौ त्वानिविशं पादे ह्यताविंशतिके [द्वितीयके][2]।
अनिविंशं तृतिये तु पादभागे यथाक्रमम्॥ 130॥

చతుష్కళ చాచపుట షట్పితాపుత్రక తాళాలయొక్క పాదభాగాల యందు तासां - ఆ క్రియల యొక్క యోజనారూపं - కూర్చేప్రకారం शास्त्रवेदिना - భరత శాస్త్రాభిజ్ఞుడైన విద్వాంసుని చాతను उच्यते - వివరింపబడుచున్నది. ఆ వివరించే ప్రకారం చెప్పుచున్నాడు. మూడు పాదాలయందుంన్ను 'ని శ తా శ ని సం' అనేది క్రియలు వచ్చు గనుక. చతుష్కళైన చాచపుటం యొక్క आदौ पादे - మొదలి పాదమందు आनिविशं - ఆవాప నిష్క్రమ విక్షేప శమ్యలు వచ్చును. द्वितीयके - రెండో పాదమందు आताविशं - ఆవాప తాళ విక్షేప శమ్యలు వచ్చును. तृतीयके - మూడో పాదాలమందు आनिविशं - ఆవాప నిష్క్రమ విక్షేప సంఘాతాలు వచ్చును. యా తీరున पादभागे - చతుష్కళ చాచపుట పాదభాగమందు यथाक्रमम् - క్రమం తప్పకుండాను క్రియలు వచ్చునని తెల్సుకునేది. చతుష్కళ షట్పితాపుత్రికానకు క్రియలు చెప్పుచున్నాడు.

---

1. Reading based on the commentary
2. Reading based on the commentary

प्रथमे त्वानिविप्राश्च प्यातविशं द्वितीयके।
तृतीयेत्वानिविता च चतुर्थे त्वानिविंशकम्।
आताविप्र पञ्चमे तु षष्ठेत्वानिविसं तथा॥ 131॥

చతుష్కళ షట్పితాపుత్రికం యొక్క మొదలి పాదమందు आनिविप्र - ఆవాప నిష్క్రామ విక్షేప ప్రవేశాలు వచ్చును. द्वितीयके - రెండో పాదమందు आतविशं - ఆవాప తాళ విక్షేప శమ్యలు వచ్చును. तृतीये तु - మూడో పాదమందు अनिविताः - ఆవాప నిష్క్రామ విక్షేప తాళాలు వచ్చును. चतुर्थे - నాలుగో పాదమందు आनिविशं - ఆవాప నిష్క్రామ విక్షేప శమ్యలు వచ్చును. पञ्चमे तु - అయిదో పాదమందు आता विप्र - ఆవాప తాళ విక్షేప ప్రవేశాలు వచ్చును. षष्ठे - ఆరో పాదమందు आनिविसं - ఆవాప నిష్క్రామ విక్షేప సంఘాతాలు వచ్చును. యిది చతుష్కళ షట్పితాపుత్రక. యీ చతుష్కళయందు దేశి క్రియలు ప్రవేశం లేదని తెల్సుకునేది. ఉద్ఘటానకు క్రియలు చెప్పుచున్నాడు.

उद्घटःके तु [उद्घट्टे तु स]निष्क्रामं शम्यद्वंद्वं च योजयेत्[1]।

उद्घटके [उद्घट्टे तु] - ఏకకళైన ఉద్ఘట్ట తాళమందు నిష్క్రమము [రెండు శంయాలు][2] చెప్పుచున్నాడు.

संपक्वेष्टाकस्य कलाः षट्पितापुत्रकोदिता [3]॥ 132॥

संपक्वेष्टाकस्य - ఏకకళైన సంపద్వేష్టాక తాళము యొక్క कलाः - క్రియలు षट्पितापुत्रिकोदिता - ఏకకళ షట్పితాపుత్రక తాళమందు చెప్పంబడిన సంతాశతావ[శ] తాలు రెండు మార్లు ఆరు గురువులకున్ను వచ్చును. యిది **రత్నాకర మతము. తాళకళావిలాసంవారి** మతమందు క్రియలు చెప్పుచున్నాడు.

संपतापा पतापश्च तापसंपश्चप क्रमात्।

సంఘాత: పతిత: పద్మని తాళ పతిత తాళ పతిత తాళ పద్మని సన్నిపాత పతితా పద్మని అనేటి పండెండు క్రియలున్ను యేకకళ సంపక్వేష్టాకమందు క్రమాననే పట్టేది. ద్వికళ చతుష్కళలైన ఉద్ఘట సంపక్వేష్టాకాలకు క్రియలు చెప్పుచున్నాడు.

सन्निपातस्तु नास्त्यत्र योनिवा[वद्] द्विकलादिके[4]॥ 133॥

तत्र - యీ द्विकलादिके - చతుష్కళలైన వుద్ఘటా సంపక్వేష్టాకాల యందు सन्निपातस्तु - సంనిపాతమనే క్రియ नास्ति - లేదు. योनिवत् - తమకు కారణాలయిన చాచపుట షట్పితాపుత్రికాలవలోనే క్రియలు నడిపించేది. యిందుకు భావము. सन्निपाते तु शम्यः स्यात् - అనేటి విశేష వచనం చాతను సన్నిపాత స్థానమందు శమ్య వచ్చునంనాడు గనుక. సంనిపాతమందు శమ్య అనేటి క్రియాను నిలిపి, వుద్ఘటానకు

1. cf.SR,5,37ab. The suggested readings are also based on SR.
2. missing
3. cf.SR,5,37cd. The suggested readings are also based on SR.
4. cf.SR,5,38ab. The suggested readings are also based on SR.

తనకు కారణమైన చాచపుట ద్వికళ చతుష్కళలకు వలెనే క్రియలు తెలిశి పెట్టేది, సంపక్వేష్టాకాన్ను తనకు కారణమైన షట్పితాపుత్రక ద్వికళ చతుష్కళకుంబలనే క్రియలు తెలిశి పెట్టేది. **రత్నాకరమందు** యోనివత్ అనేటి మాటయుక్తం కాదు. అది యే తీరంటేను. యీ మార్గతాళాలైదున్ను యీశ్వరుని పంచముఖాల వల్ల పుట్టిన వింతేకాని చాచపుటం వల్ల వుద్భటమున్ను షట్పితాపుత్రకల వలన సంపద్వేష్టాకమున్ను పుట్టినవి గావు. అయినాగానిన్ని చాచపుటోద్భటాలు మూడేశి పాదాలు గలిగినది గనుకనున్ను షట్పితాపుత్రక సంపక్వేష్టాకాలు ఆరేశి పాదాలు గలవి గనుకనున్ను, పాదసమ్యంచాత తమకు కారణాలని చెప్పంబడెనని తెల్సుకునేది. యిది క్రియా యోగమనేటి కళలు. ఇప్పుడు చచ్చత్పుటాది తాళాల యొక్క యేకకళాదులయందు శమ్య తాళ సన్నిపాతలకే ప్రయోగం చూడబడెగాని ధ్రువ అనేది క్రియకు యాల ప్రయోగం చూపబడలేదని శంకించి పరిహరింపుచున్నాడు.

एककलादि तालेषु न प्रयोगो ध्रुवस्य तु।
तथाऽपि च ध्रुवे मार्गे प्रयोगस्तस्य विद्यते॥ 134॥

एककलादि तालेषु - ఏకకళ ద్వికళ చతుష్కళలు గల మార్గతాళాల యందు శమ్యాతాళ సన్నిపాతాలకే ప్రయోగం చూపబడేగాని ధ్రువస్య తు- ధ్రువక్రియలైతేను न प्रयोगो - ప్రయోగం చూపబడలేదు. యిట్లని ఆక్షేపము యిందుకు పరిహారం. तथाऽपि - అవైనగానిన్ని ध्रुवे मार्गे - దక్షిణ వార్తిక చిత్ర ధ్రువాలనేటి మార్గాలలోను ధ్రువ అనేడి మార్గమందు ధ్రువ అనేది క్రియ ప్రయోగించేది. అది యే తీరంటేను. ध्रुवके मातृका कला - అనేది వచనం చాత ధ్రువ మార్గమందు ఒక మాత్ర కళగనుక ఆ మాత్రకు ధ్రువ అనేది క్రియ వచ్చును అటు గనుక. యేకకళాదులయందు ధ్రువక్రియలకు ప్రయోగం లేకున్నగానిన్ని యీ తాళాలకు ధ్రువ మార్గమందు ధ్రువక్రియ వచ్చగనుక వ్యర్థమని శంకంచరాదని పరిహారం తెల్సుకునేది. యీ క్రియలకు ధ్రువ అనేది పేరు వచ్చినందుకు నిమిత్తం చెప్పుచున్నాడు.

ध्रुवश्चित्रादि मार्गेष्वानुस्यूतत्वेन हेतुना।
कूटस्थत्वेन तत्रैव ध्रुवानामभिधीयते॥ 135॥

ध्रुवः-ధ్రువ అనేక్రియా చిత్రాదిమార్గేషు-ధ్రువశ్చిత్రవార్తికదక్షిణమార్గాలయందుంన్ను ప్రవేశించియుండుట అనే हेतुना - నాలుగు మార్గాలయందుంన్ను ధ్రువక్రియా మొదటి వచ్చుట చాతనుంన్ను तस्यैव - ఆ ధ్రువ క్రియకు ध्रुवानाम - ధ్రువ అనేది పేరు अभिधीयते - చెప్పంబడునని తెల్సుకునేది. ఇప్పుడు చచ్చత్పుట తాళానకు మార్గభేదాలచాత క్రియలు **రత్నాకర మతాన** చెప్పుచున్నాడు.

चच्चत्पुटे त्वेककले ध्रुवे च ध्रुवका मता।
ध्रुवका पतिता चित्रे वार्तिके द्वादिमे उभे।
अन्त्ये द्वे च प्रयोक्तव्ये क्रमादष्टौ च दक्षिणे[1]॥ 136॥

1. This verse occurs in Verse no. 51 earlier. c.f.SR,5,15cd-16ab.

एककले - ఏకకళా, అర్ధకళా, పాదకళ, నీచకళలుగల चच्चत्पुटे - చచ్చత్పుట తాళమందు ध्रुवे - ధ్రువ మార్గమందు నడిచేనాయనా అప్పుడు నీచకళ ఆయగనుక. ध्रुवका मता- ధ్రువకేనడుచును चित्रे - చిత్ర మార్గమందు నడిచేనాయనా అప్పుడు పాద కళాలాయ గనుక, ధ్రువక పతితలు నడుచును. वार्तिके - వార్తిక మార్గమందు నడిచేనా అప్పుడు అర్ధకళ ఆయ గనుక, ధ్రువక సర్పిణులున్నుపతాక పతితలున్ను నడుచును. दक्षिणे - దక్షిణ మార్గమందు నడిచేనాయనా అప్పుడు ఏకకళ ఆయ గనుక. ధ్రువకాది క్రియాలు యెనిమిదిన్ని క్రమాననే నడుచును. యీ కడమననే కడమ తాళాలకు తెల్సుకునేది. యీ ఐదు తాళాలుకుంన్ను దక్షిణ వార్తిక చిత్ర ధ్రువ మార్గాలనే క్రియల నడిపించవలెగాని చిత్రతమ అతిచిత్రతమ మార్గాల క్రియల నడిపించరాదు. అది యే తీరంటేను. చిత్రతమ అతిచిత్రతమ మార్గామందు ధ్రుతానుధ్రుతలు నడుచుగనుక. ధ్రుతానుధ్రుతలు లేని మార్గాతాళాలయందు ఆ రెండు మార్గాల క్రియలు నడిపించరాదు. ధ్రుతానుధ్రుతలుగల వేశి తాళాలయందు అయితేను, ఆరు మార్గాల క్రియలు నడుచుకునేది. యిది మార్గకళలు.

सीतारामं गुरुं नत्वा सोमाभट्टात्मुदातनोत्।
तन्तु तालकलावार्धि मतानां विदुषां मुदे॥ 137॥

యీ కళలు తాళపాదాలననుసరించినదై తాళ సంబంధులు ఆయ గనుక, తాళ ప్రణాలను తెల్సుకునేది. యిప్పుడు తాళాలకు లయ చెప్పగలవాండై పరివర్తనం చెప్పుచున్నాడు.

[अथ लयः]

आवृत्तेः[त्तिः] पादभागादेः परिवर्तनमिष्यते[1]।

पादभागादेः - తాళపాదభాగాదికం యొక్క आवृत्तेः - మరిన్ను మరిన్ని తిరుగుట परिवर्तनं - పరివర్తనమని इष्यते - ఇష్టమవును. ఇందుకు భావము. గీతయందేకాని నాట్యమందేకాని ఆ గీతాదులు ముగిశినదనుకాను తాళ పాదాలున్ను మరిన్ని మరిన్ని ఆవర్తించేనా అది పరివర్తనమనంబడును. లయ చెప్పేది కొరకు తాళానకు మితి చెప్పుచున్నాడు.

विश्रान्तियुक्तया काले क्रियया मानमिष्यति[2]।

विश्रान्तियुक्तया - విశ్రాన్తి అనంగాను క్రియ ముగిశిన తర్వాత కొంతచేపు వూరకే ఉండుట విశ్రాంతి అనంగాను పర్యాయాలు. विश्रान्ति - క్రియ విరతితోడను युक्तया - కూడినటువంటి काले -లఘుకాలమందలి क्रिया - సశబ్దక్రియల చాతనే కాని నిశ్శబ్ద క్రియల చాతనేకాని मानं - తాళ ప్రమాణం इष्यते - ఇష్టమవును. యిందుకు భావము. ధ్రువతాళానకు మూడు మాత్రలు గనుక, ఆ మూడు మాత్రలకున్ను

1. c.f.SR,5,43cd
2. c.f.SR,5,44ab

మూడు క్రియలు నడిచేటప్పుడు, మూడో క్రియానడిపింస్తేను తాళము ముగిశెనని తెలుసుకునేది.

क्रियानन्तरविश्रान्तिर्लयस्य[लयः सः] त्रिविधो मतः[1] ॥ 138 ॥

క్రియా - సశబ్ద నిశ్శబ్ద రూపమైన క్రియల యొక్క అనన్తర - దగ్గినది అయ్యి టువంటి విశ్రాన్తిః - విరతికాలము లయః - లయ అని పించుకోను. సః - ఆ లయ త్రివిధః - మూడు విధాలు అది యే తీరంటే చెప్పుచున్నాడు.

द्रुतो मध्यविलम्बस्य[श्च] द्रुतश्शीघ्रतमो मतः[2]।

ద్రుతలయ, మధ్యలయ, విళంబలయలు మూడు విధాలు. అందులో ద్రుతలయకు లక్షణం చెప్పుచున్నాడు. శీఘ్రతమ - శీఘ్రతమమైనది ద్రుతః - ద్రుతలయయని మతః - సంమతము. యిందుకు భావము. తాళానకు క్రియలు నడిచేటప్పుడు ఒక క్రియనడిచిన తర్వాత కొంత కాలము వూరకె వుండక మొదలి క్రియ ముగియగానే రెండో క్రియ మొదలుకొనెనా అప్పుడు క్రియల నడుమ విశ్రాన్తి లేదు గనుక లయలేదు. యెటులయినానేమి గురువుకు అవయవాలయ్ని లఘువుల యొక్కాను, ప్లుతానకు అవయవాలయ్ని లఘువుల యొక్కాను మధ్యమమందు విశ్రాన్తి లేదుగనుక లయలేదు. అలాగే ఒక అంగం యొక్క క్రియాన్తరమందు విరతి లేకనే మరి ఒక అంగం యొక్క క్రియాన్తరము ద్రుతమాయనా లయలేదు. యే తాళమైనానేమి క్రియలతో గూడా నడవగాను ఆ క్రియల యొక్క విశ్రాన్తి కాలము కొంచమాయనా ఆ కాలము ద్రుతలయనంబడును. యీ లయలు తాళాంగల సంధుల్ను వుండునని తెల్సుకునేది. మధ్యలయ విళంబలయలు చెప్పుచున్నాడు.

[द्वि]गुणाद्विगुण[णौ] ज्ञेय[यौ] तस्मान्मध्यविलम्बितौ[3] ॥ 139 ॥

తస్మాత్ - ఆ ద్రుతలయకంటేను తాళాంగాల యొక్క మధ్యమమందు యినుబడి విశ్రాన్తికాలము మధ్యలయ అనిపంచుకొనును. ఆ ద్రుత[మధ్య]లయకంటేను తాళాంగాల నడుమనినుమడి విశ్రాన్తికాలము, విలంబిత లయ అనిపంచుకొనును. యీ ప్రకారాననే దేశి మార్గ తాళాల్కు కళా భేదం చాత వచ్చిన మార్గాలకు వొక్కొక్క మార్గాలకు లయత్రయం కద్దని చెప్పుచున్నాడు.

देशीमार्गेषु तालेषु कलाभेदो ऽप्यनेकधा।
तत्र मार्गोऽप्यनेकश्च तत्र मार्गे लयत्रयम्॥ 140॥

తాళాలు రెండు విధాలు. దేశి తాళాలున్ను మార్గ తాళాలున్నవి. ఆ తాళాలయందు కలాభేదాది - కళా భేదమున్ను అనేకధా - వొక్కొక్క తాళానకు ఏకకళ ద్వికళ చతుష్కళ అనేది అనేక భేదాలు గలవు తత్ర - ఆ వొక్కొక్క కళయందు

1. BK - p.566. cf. SR,5,44cd
2. BK - p.566. cf. SR,5,45ab
3. BK - p.566, cf. SR,5,45 cd Suggested readings are based on SR

मार्गोऽपि - మార్గమున్ను అనేక దేశి తాళాల యొక్క వొక్కొక్క కళయందు ఆరేశి మార్గాలున్ను మార్గతాళాల యొక్క వొక్కొక్క కళయందు నాలుగేశి మార్గాలని అనేక మార్గాలు కలవు. तत्र मार्गे - వొక్కొక్క మార్గమందు लयत्रयम् - యీ మూడు లయలు కలవని తెలుసుకునేది. వొక్కొక్క తాళానకు వొక్కొక్క మార్గమందు లయ త్రయం గలిగినందుకు ద్రుష్టాంతం చెప్పుచున్నాడు.

एकमार्गे यथालोके गच्छन्ति पुरुषाः त्रयः।
तेषां पादगतेर्भेद द्विरतिश्च त्रिधा तथा॥ 141॥
तालाश्चापि लयाश्चापि रादिति [द्विधा] प्राहुर्मनीषिभिः।

यथा - యెటువలెనయినానాగాని लोके - లోకమందు एकमार्गे - ఒకమార్గమందు पुरुषत्रयः - ముగ్గురు పురుషులు गच्छन्ति - పోవుచున్నందురు तेषां - ఆ పురుషుల యొక్క पादगतेः - పాదన్యాసాల యొక్క సంధి వుండేది విరతికాలము కొంచము గనుక ఆ గతి ద్రుతగతి. అంతకంటే మరివొకండు మందముగా బోగాను వాని పాదన్యాస సంధుల విరతి కాలం మందమాయ గనుక, వాండిగతి మధ్యగతి. అంతకంటేన మరివొకండు మందముగా నడువగాను వాని పాదన్యాస సంధుల విరతి కాలము విళంబమాయగనుక వానిగతి విళంబగతి ఆయను. ఆ తీరుననే వొక్కొక్క తాళానకు వొక్కొక్క మార్గమందు మూడేశి లయలు కలవని తెలుసుకునేది. యీ మూడు లయలుంన్ను యేమిటి వలన తెలియవలెనంటె చెప్పుచున్నాడు.

मार्गभेदाश्चिरक्षिप्र मध्यभावोऽप्यनेकधा[1]॥ 142॥

मार्गभेदाः - దక్షిణాది మార్గభేదాలనుండి चिरक्षिप्र मध्यभावः - విళంబిత ద్రుత మధ్యాలనేటి మూండు లయలుంన్ను తెలుసుకునేది. యిందుకు భావము. దక్షిణ మార్గమందు చిరభావమైన విళంబిత లయను, చిత్ర మార్గమందు క్షిప్ర భావమయిన ద్రుతలయాను, వార్తిక మార్గమందు మధ్యలయాను వచ్చునని తెలుసుకునేది. అది యే తీరంటేను. చిత్ర మార్గమందు రెండు లఘువులు వచ్చుగనుక. ఆ రెండు లఘువులుంన్ను పది లఘ్వక్షరోచ్చారణ కాలం గలం గురువాయ గనుక. ఆ గురు కాలానన్తరమందు వుండే లయ ద్రుత లయ అనిపించుకొనును. వార్తిక మార్గమందు నాలుగు మాత్రలు వచ్చుగనుక. నాలుగు మాత్రలుంన్ను యిరవై లఘ్వక్షరోచ్చారణ కాలం గల రెండు గురువులదాయ గనుక. ఆ రెండు గురువుల యొక్క ఉచ్చారణోనంతరమందు ఉండే లయ మధ్యలయ అనిపించుకొనును. దక్షిణ మార్గమందు యెనిమిది మాత్రలు గనుక, నలుభయి లఘ్వక్షరోచ్చారణ కాలం గల నాలుగు గురువుల యొక్క ఉచ్చారణోనంతరమందు ఉండే లయ విలంబిత లయ అనిపించుకొనును. చిత్రమార్గ కళా కొంచపు కాలం గలది గనుక, ఆ కళ ఉచ్చరంచిన తర్వాత కాలం ద్రుతలయ ఆయను అని, చిత్రకళ అంటేను ద్విగుణకాలం గల వార్తిక

1. cf.SR,5,46ab

కళాకాలం గొప్పగనుక. ఆ కళోచ్చారణనంతరం విశ్రాన్తి కాలం మధ్యలయ ఆయన. ఆ వార్తికానుకంటే ద్విగుణ కాలం గల దక్షిణ మార్గకళాకాలం విలంబం గనుక ఆకళోచ్చారణనన్తర విశ్రాన్తి కాలము విలంబ లయ ఆయను. ఇప్పుడు మార్గభేదం చాత లయ భేదం కూడదని శంకింపుచున్నాడు.

मार्गा[णां] कालभेदेऽपि विश्रान्तेस्तु भेदा न हि।
तस्माल्लयश्चैकविधः कथं नु त्रिविधो भवेत्।

మార్గ.గాం [ణాం] - చిత్రాది మార్గాల యొక్క కాలభేదేऽపి - కళాకాలాలకు భేదం గలిగినగానిన్ని విశ్రాన్తేస్తు - విశ్రాన్తి కాలానకు భేదా - భేదము న హి - లేదు. యిందుకు భావము. చిత్ర మార్గమందు ఒక గురువు నడిచిన తర్వాత విశ్రాన్తి - వార్తిక మార్గమందు రెండు గురువులు మీద విశ్రాన్తి, దక్షిణ మార్గమందు నాలుగు గురువుల మీద విశ్రాన్తి గనుక. మార్గాలకు గురువుల భేదం గలిగినాగానిన్ని విశ్రాన్తి కాలం ఒకటి గనుక. లయః - లయ, एकविधः - ఒకవిధమేగనుక కథం - యెట్టు త్రివిధః - మూడు విధాలు భవేత్ - అవును. మార్గభేదాలచాత లయలు మూడు విధాలు యే తీరన తెలుసుకోవలెనేది ఆక్షేపము. యిందుకు పరిహారం చెప్పుచున్నాడు.

क्रियामार्गेण[मानेन] मार्गाणां भेदस्तेन लयस्य च॥ 143॥

క్రియామానేన - క్రియా ప్రమాణం చాతను మార్గాణాం - దక్షిణాది మార్గాలకు భేదః - భేదము తేన - ఆ మార్గ భేదంచాతను లయస్య చ - లయకున్ను భేదము. యిందుకు భావము. యెనిమిది క్రియలుగల దక్షిణ మార్గము నాలుగు క్రియలుగల వార్తిక మార్గముంన్ను, రెండు క్రియలు గల చిత్ర మార్గమనిన్ని యీ తీరున క్రియా ప్రమాణం చాత మార్గభేదం తెలిసి ఆ మార్గభేదం చాత విశ్రాన్తి కాలస్వరూపమైన లయకు భేదం తెలుసుకోవచ్చునని తెలిశేది. యిందుకు ద్రుష్టాన్తం చెప్పుచున్నాడు.

ग्रामाद्गङ्गादि मार्गास्तु त्रयः सन्निहितोऽपि च।
दूरो दूरतरश्चैव तद्गामि गमनं यथा॥ 144॥

గ్రామాత్ - గ్రామాననుండి గఙ్గాది మార్గాः - గంగకు పొయ్యే మార్గములు త్రయः - మూడు గలవు. ఆ మూడు మార్గాలుంన్ను చెప్పుచున్నాడు. सन्निहितोऽपि च - దగ్గిరవున్న మార్గముంన్ను మారతः - అంతకంన్న దూరపు మార్గముంన్ను దూరతరశ్చైవ - దూరీతరమైన మార్గమున్ను. తద్గామ - గమనం తత్ - ఆ మూడు మార్గాల యందుంన్న గామి - పోవుచున్ను ముగ్గురు పురుషుల యొక్క గమనం - గమనము యథా - యేషు వలెను. యిందుకు భావము - ఒక గ్రామాననుండి గంగకు పొయ్యేటందుకు దగ్గిరద్రోవ అంతకంటే దూరపుద్రోవ అంతకంటే మరింన్ని దూరపుద్రోవ ఆ ద్రోవలందు వొక్క రీతి గమనం గల ముగ్గురు మనుష్యులు పోచూ వుండంగాను, సంనిహిత మార్గాననుండి వచ్చిన వాండు వేగిరం వచ్చెనని

తెలియబడును. అంతకంటే దూరపుద్రోవ నడిచిన వాండు మధ్యగతివాండనబడును. అంతకంటే దూరపుద్రోవ నడిచిన వాండు విళంబానవాండనబడును. యీ ప్రకారంన ముగ్గురు యొక్క గమన క్రియనున్ను భేదం లేకున్నాగానిన్ని మార్గభేదాన ద్రుత మధ్య విళంబ గమనాల భేదం గలిగినట్టు ప్రకృతమందుంన్ను విశ్రాన్తి కాలం వొక్కటైనాగానిన్ని చిత్రాది మార్గాల యందు విశ్రాన్తి కాల ప్రమాణం భేదంచాత లయ భేదం తెలియవచ్చును. విశ్రాన్తి కాలం వొక్కటైనాగానింన్ని మార్గ భేదంచాత లయభేద మనేది **చూడామణి మతము. రత్నాకరమతమైతేను** ద్రుత మధ్య విళంబ లయలందు విశ్రాంతి కాలం వొక్కటైనదానికంటె వొక్కొక్క విశ్రాన్తి యినుమడి అధికం గనుక. విశ్రాన్తి కాలానకు స్వభావననే భేదంవల్ల వచ్చిన భేదం కాదని తెలుసుకునేది. యీ లయకు మరింన్ని చెప్పుచున్నాడు.

द्रुतादौ द्रुतमध्यादि भेदेनासावनेकधा।

द्रुतादौ - ద్రుతలయయందు మధ్యలయ విళంబలయ లయయందు[?], द्रुतमध्यादि भेदेन - ద్రుతయందు ద్రుత మధ్య విళంబాలు గలవు. మధ్యమందు మధ్య ద్రుత విళంబాలు గలవు. విళంబ మందు విళంబ మధ్య ద్రుతాలు గలవు. యీ ప్రకారాన असौ - ఈ లయ अनेकधा - అనేక ప్రకారాలు గలవని తెలుసుకునేది. యీ లయ తాళమందు యెప్పుడు గద్దంటె చెప్పుచున్నాడు.

अस्य नृत्यादिभिर्योनि लयोऽपि त्रिविधो भवेत्।
अन्यथा लयहीनस्स्यादिति प्राहुर्मनीषिणः॥ 145॥

अस्य - యీ తాళానకు नृत्तादिभिर्योगे - నృత్తా గీత వాద్యాలతోడ సంబంధంగ-ల్లుచూనుండగాను त्रिविधो लयः - యీ మూడు లయలున్ను भवेत् - వచ్చును. अन्यथा - నృత్యాది సంబంధం లేకపోయనా लयहीनस्यात् - తాళము లయలేదని పెద్దరు పలుకుదురు. ఇది **రత్నాకర మతము. తాళకళావిలాసంవారి మతము** చెప్పుచున్నాడు.

तालांतरनलवर्तिर्यः कालोऽसौ लयःनाल्लयः।

తాళాంగాల యొక్క నడుమ వుంటే కాలం లయ అనంబడును. అది యెట్లంటే చెప్పుచున్నాడు. लयनात् - తాళాంగాలనంటక వూరకేవినమాటవల్లను యీ లయ, ద్రుత మధ్యమమందు మధ్య ద్రుత విళంబాలు కలవు. విళంబమందు మధ్య ద్రుతాలు కలవు. యీ ప్రకారాన असौ - యీలయ अनेकधा - అనేక ప్రకారాలు కలవని తెలుసుకునేది. యీలయ తాళమందు యెప్పుడు గద్దంటేను యీ చెప్పిన ప్రకారాన తెలుసుకునేది. యీ లయ ద్రుత మధ్య విళంబ భేదం చాత మూడు విధాలు కలవు. యీ మూడు లయలున్ను యక్కడ వుండునంటే చెప్పుచున్నాడు.

त्र्यश्रादि जातितालेषु ज्ञेयौ मध्यविलम्बितौ॥ 146॥

त्रयश्रादि जातितालेषु - త్రయశ్ర మిశ్ర ఖండ సంకీర్ణ జాతి తాళాల యందు జేశిన మాత్రలు వచ్చు గనుక. ఆ తాళాలయందు మధ్య లయాను విళంబలయాను వచ్చుగాని ద్రుతలయ లేదు. ద్రుతలయగల స్థలం చెప్పుచున్నాడు.

द्रुतमध्यविलम्बास्तु ताले च चतुरश्रके।

సరి మాత్రలు గల చతురశ్ర జాతి తాళమందు ద్రుత మధ్య విళంబ లయలు మూండున్ను చేశి మాత్రలు గల త్రయశ్ర జాతి తాళాల యందు ద్రుతలయలేనందు సనిమిత్తం చెప్పుచున్నాడు.

त्र्यश्रखण्डादि तालेषु द्रुतोत्पत्तीर्यतो न हि॥ 147॥
तस्मान्नास्ति द्रुतः कालः त्वस्ति मध्यो विलम्बिताः।

త్ర్యశ్రాది జాతి తాళాలు అర్ధార్ధ క్రమాన తగ్గించుక రాగాను విరామద్రుత నిలుచుగాని వొక్క ద్రుత నిలుచుగనుక. तस्मात् - అధికారణం బట్టుండి ద్రుత లయలేదు. మధ్య లయ విళంబ లయలు కలవని తెలుసుకునేది. నృత్తానికి ఉపయుక్తం కాని లయ చెప్పుచున్నాడు.

लयोऽक्षरे पदे वाक्ये योऽसौ नात्रोपयुज्यते[1]॥ 148॥

అక్షరాల యందుంన్ను పాదాలయందుంన్ను వాక్యాలయందుంన్ను యో సౌ लयः - యేలయైనానేమి గద్దు, ఆ లయ अत्र - యీ తాళమందు नोपयुज्यते - యుక్తం కాదు. तालस्थस्तु लयः - తాళమందువుండేది లయైతేను तत्र - ఆ నృత్త గీత వాద్యాలయందు उपयुज्यते - ఉపయోగించును అనాడు గనుక. తాళమందు వుండేది లయ మంచిదని తెలుసుకునేది. యీ లయ తాళమందు ఉన్నదై నృత్త గీత వాద్యాలనున్ను తాళముంన్ను అలంకరించంగాను తాళ ప్రమాణమని తెలుసుకునేది. ఇది లయ అనే ప్రమాణం.

[यतिः]

యతి లక్షణం

लयप्रवृत्तिनियमो यतिरित्यभिधीयते।
समा श्रोतोवहा चान्या गोपुच्छा त्रिविधे च सा[2]॥ 149॥

लयप्रवृत्ति - లయ యొక్క ప్రవృత్తి - ప్రవర్తించేటందుకు అయిన నియమ यतिः - యతి అని अभिधीयते - పలుకంబడును. सा - ఆ యతి సమ యతిననిన్ని శ్రోతోవహం యతి: [ననిన్ని] గోపుచ్ఛయతిననిన్ని యీ మూడు విధాలు. యిందుకు భావము. లయ ప్రవర్త నియమమనంగాను, చిత్రమార్గ క్రియానంతర విశ్రాన్తి ద్రుతలయ, వార్తిక మార్గ క్రియానంతర విశ్రాన్తి మధ్య లయ, దక్షిణ మార్గ

1. cf. SR,5,46cd
2. cf. SR,5,47

క్రియానన్తర విశ్రాన్తి విళంబలయ గనుక, ఆ లయ మార్గమందు ఆ లయానీమంగా ప్రవర్తించేది, యతి అని తెలుసుకునేది. సమయతికి లక్షణం చెప్పుచున్నాడు.

आदिमध्यावसानेषु लयैकत्व[वे]समा त्रिधा[1]।

తాళము వర్తించేటప్పుడు ఆది మధ్యావసానాల యందు వొక్క లయం నడిచేనా ఆ నియమం సమయతి యనుట. వొక్క మార్గం చాత లయ నడిచేనా అది సమయతి యనుట. ఆ లయ యొక్క నియమమైన ప్రవృత్తి యతియని, లయ యతులకు భేదం తెలుసుకునేది. ఆ సమయతి त्रिः - మూడు విధాలు. మూడు విధాలయినందుకు హేతువు చెప్పుచున్నాడు. लयत्र्य विद्यत् - ద్రుత మధ్య విళంబాల మూడు లయవల్లను. యిందుకు భావము. ఆది మధ్యావసానాల యందు చిత్రమార్గం చాతను ద్రుతలయ నడిచేనది సమయతి. ఆది మధ్యావసానాల యందు వార్తిక మార్గం చాత మధ్య లయ నడిచేనా అది ఒక సమయతి. యీ తీరున దక్షిణ మార్గం చాత నడిచేనా అది ఒక సమయతి ,అని మూడు విధాల సమయతులకు తెలుసుకునేది. శ్రోతోవాహ యతి లక్షణం చెప్పుచున్నాడు.

लयत्रैध्यादादि मध्यावसानेषु यथाक्रमात् [2]॥ 150॥
चिरमध्याद्रुतलय यथा श्रोतोवहा मता[3]।

యీ శ్లోకమందు लयत्रैध्यात् - అనేటి సమయతి అన్వయించి ఐదు విళంబ లయమని తెలుసుకునేది. ఆది మధ్యావసానాల యందు क्रमात्- క్రమాననే चिरमध्याद्रुतलय - విళంబ మధ్య ద్రుతలయ వచ్చేనాయనా అది శ్రోతోవాహయతి అని मता - సంమతము. యిందుకు భావము. మొదలి దక్షిణ మార్గముంన్ను మధ్యమమందు వార్తిక మార్గమున్ను యీ ప్రకారాననే లయ నడిచేనాయనా అది ఒక శ్రోతోవాహ యతి అనిపించుకొనును. యెటువలెనైనానేమి నది మొదట నీళ్లు చాలా వస్తేను మొదల విస్తారం మరింన్నితీశి కట్టుగా నీళ్లు వస్తేను అది మధ్యగతి అవును. మరింన్ని నీళ్లు స్వల్పంగా వస్తేను అధమగతి అవును. యీ ప్రకారాననే నియమంగా విళంబ మధ్య ద్రుతలయలు నడువంగాను అన్వర్థానామమైన శ్రోతోవాహ యతి ఆయను. మరింన్ని శ్రోతోవాహ యతి చెప్పుచున్నాడు.

अन्या विलम्बमध्यास्यात् मध्यद्रुतलयापराः [4]॥ 151॥

अन्या - మరిఒక శ్రోతోవాహ యతి[5] मध्यास्यात् - విళంబ మధ్యలయలు కలది అవును. अपराः - మూండో శ్రోతోవాహ యతి, मध्यद्रुतलया - మధ్య ద్రుతలయలు కలది.

---

1. cf. SR,5,48ab
2. cf. SR,5,48cd
3. cf. SR,5,49ab
4. cf. SR,5,49cd
5. Reads 'విళంబ లయ°, in addition, has been removed, since it is -elt redundant

ఈ ప్రకారాన శ్రోతోవాహ యతి మూడు విధాలని తెలుసుకునేది. గోపుచ్ఛయతికి లక్షణం చెప్పుచున్నాడు.

द्रुतमध्यविलम्बस्स्यात् गोपुच्छाद्रुतमध्यगा।
द्वितीया स्याद्भवेन्मध्यविलम्बितलयान्विता[1]॥ 152॥

గోపుచ్ఛయతిన్ని మూడు విధాలని మూటికిన్ని లక్షణాలు క్రమాననే చెప్పుచున్నాడు. ద్రుత మధ్య విళంబ లయలు కలది ఒక గోపుచ్ఛయతి. ద్రుత మధ్య లయలు నడిచేనా అది రెండో గోపుచ్ఛయతి. మధ్య విళంబ లయలు నడిచేనా అది మూడో గోపుచ్ఛయతి. అని మూడు విధాల గోపుచ్ఛయతులు తెలుసుకునేది. మొదలు అధికంగా నడిచి కడపట కొంచమాయునా అది శ్రోతోవాహయతి అనిపంచుకొనును. అది ఈ ప్రకారాననే నడుచు గనుక మొదలు కొంచంగా నడిచిన వెనక దిరిదిగా నడిచేనా అది గోపుచ్ఛయతి అని తెల్సుకునేది. గోపుచ్ఛము మొదలు కొంచముంను తుదను గొప్ప గనుక. ఈ ప్రకారాననే యీ రెండు యతులున్ను అన్వర్థనామం గలదని తెలుసుకునేది. **చతుర సభా విలాసం వారు** యతులు ఆరు విధాలని చెప్పినారు.

श्रोतोवहा च गोपुच्छा समा च यवमध्यगा।
वेदिमध्या च विषमा षड्विधा यतिरुच्यते॥ 153॥

శ్రోతోవాహ, గోపుచ్ఛ, సమా, యవమధ్య వేదిమధ్య, విషమ యతులని ఆరు విధాలు. యవమధ్య యతికి మృదంగ యతి అనే నామాన్తరము కద్దు. వేదిమధ్య యతికి పిపిలికా యనే నామాన్తరమని తెలుసుకునేది. అల్పాంగాలు కథలనున్ను కడమ అధికంగాలు వస్తేను అది యవమధ్య యతి. అధికంగాలు కడల నుండి అల్పంగాలు నడుమనుంటేను అది వేదిమధ్య యతి. ఈ ప్రకారాన నిశ్చయించరాని యతి విషమయతి. ఈ ప్రకారాన యతులు అనేక విధాలు గలిగి వుండంగాను, యతులు మూండు విధాల చెప్పిన **శార్ఙ్గదేవుని అభిప్రాయం** ఆరుయేడులనిన్ని నిశ్చయంపరాదు. అటమీదట ఖడ్గయతి, నాగయతి, చక్రయతి పద[ర?]శుయతి మొదలయినవి కల్పించవచ్చు గనుకనున్ను ప్రధాన యతులు మూడని చెప్పితేను. కడ్మయతులు బుద్ధివంతులయినవారు తెలుసుకునేరని **శార్ఙ్గదేవుండు** మూడే యతులు చెప్పెనని తెలుసుకునేది. యీ యతి లయను ఆశ్రయించి, ఆద్వార తాళ సంబంధి అయినది అవుచున్న నృత్తాదికమును ప్రకాశింపజాయగాను తాళప్రమాణమని తెలుసుకునేది. ఇది యతి అనేటి ప్రాణం.

अथ प्रस्तारः

अथ प्रस्तारसंभूताः प्रत्ययास्सन्ति विस्मयाः।
तेषु पञ्चाङ्गसंभूतः प्रस्तारः कथ्यतेऽधुना[2]॥ 154॥

1. cf. SR,5,50
2. BK – p.400

అథ - అయిన తర్వాతను, प्रस्तारसंभूताः - ప్రస్తారం వల్ల బుట్టునటువంటి, प्रत्ययाः - ప్రత్యయాలు విస్మయాः - ఆశ్చర్యకరాలయినది सन्ति - కలవు. తేషు - ఆ ప్రత్యయాలలోపలను पञ्चाङ्गसंभूताः - पञ्च - అయిదైనటువంటి, अङ्ग - అనుద్రుతాద్యంగాల వల్లను संभूतः - పుట్టినటువంటి प्रस्तारः - ప్రస్తారము, अधुना - ఇప్పుడు, कथ्यते - చప్పంబడుచున్నది. యికను ప్రస్తరించే క్రమం చెప్పుచున్నాడు.

प्रस्तारेऽस्मिन्विजानीयात् अल्पं प्रत्यधिकं महत्।
इच्छातालं लिखेत्पूर्वं दक्षिणाद्वामगामिनम् [1] **॥ 155॥**

इच्छातालं लिखेत्पूर्वं - इच्छातालं - తన మనస్సుకు వచ్చిన తాళం తాళగతమైన అంగం మొదట వ్రాశి, अस्मिन् प्रस्तारे - యీ ప్రస్తారం నందు, अधिकं प्रति - అధికమైన అంగం గూర్చి, अल्पं - కొంచమైన అంగము, दक्षिणाद्वामगामिनम् – दक्षिणात् - కుడి భాగాన నుండి, वामगामिनम् - యడమకు వరుస నడిచేటట్టుగాను, विजानीयात् - యెరుంగవలెను. అనంగా తాత్పర్యార్థము. కుడినుండి యడమకు అధికం కిందికి దానికి తక్కువయైన అంగం బెద్ది ప్రస్తరింవలెననుట.

तथा स्थूलादि सूक्ष्मान्तं यथा संभवयोगतः।
तमेव विषयीकृत्य प्रस्तारः प्रसृतो भवेत् [2] **॥ 156॥**

तथा - ఆ ప్రస్తరించే సమయమందు स्थूलादि सूक्ष्मान्तं - स्थूलादि - అధికమైన అంగం ఆదిగాను सूक्ष्मान्त - తక్కువయిన అంగం కడపలగాను यथा संभवयोगतः - यथा संभव - సంభవించిన అంగం యోగం వల్లను तमेव विषयीकृत्य – అ స్థూల అల్పమైన అంగమే విషయీకృత్య - మహత్తుగా జేసుకొని, प्रस्तारः प्रसृतो भवेत् - प्रस्तारः - ప్రస్తారము వృద్ధి బొందింపంబడ్డది भवेत् - అవును.

वामान्त्यमहतोऽधस्तादल्पं विन्यस्य दक्षिणे।
यथोपरि तथाशेषं वामे स्थूलीकृतं न्यसेत् [3] **॥ 157॥**

వామార్యడు मतोधस्तात् - వామ, యడమకు, अन्त्य - కడపలైన महतः – మహత్తుకు, अधस्तात् - క్రిందను अल्पं - కొంచమైన అంగం विन्यस्य - నిలిపి, यथोपरि तथाशेषं - మిగిలిన కుడి భాగాన యథోపరి మీందవున్న అంగం వ్రాశేది. वामे स्थूलीकृतं न्यसेत् - ప్రస్తార సమయాన ప్రస్తార వరుసను అన్ని అంగాలుంన్ను అల్పమే, అయి మహత్తులేకుండి అల్పాంగాలు. स्थूलीकृतं - కూడి మహత్తుగా జేసుకుని. वामे – యడమభాగాన, न्यसेत् - నిలిపేది.

योगाङ्गं पृतो[यत्ततो][4] वामे लिखेदेवं पुनः पुनः।
सर्वान्नुद्रुतपर्यन्तं तथा संख्या विनिक्षिपेत् [5] **॥ 158॥**

1. BK – p.400
2. BK – p.400
3. BK – p.400
4. Reading based on BK
5. BK – p.400

తథా - ఆ యల్పాంగాలు కూడి మహత్తుగా జేసి వ్రాశేటప్పుడు సంఖ్యకు సమంగా వచ్చేటట్టుగాను, పునః పునః – మాటిమాటికింన్ని, సర్వానుద్రుతపర్యన్తం - సర్వానుద్రుతాంతం మేరగాను, ఏవం - యీ ప్రకారానను ప్రస్తరించేది, అనంగాను తాత్పర్యం - యెన్ని వర్సలా అన్ని అల్పాంగాలై మహత్తు లేకపోవుచున్నదో అన్ని వర్సలుంన్ను ఆ యల్పాంగాలు కూడి మహత్తుగా జేసి మహత్తునేయంగా మిగిలిన అల్పాంగ మహత్తుకు యడమ కడవ్రాశి పూర్వోక్త ప్రకారానను మహత్తు రెండుగా అల్పాంగము బట్టి మిగిలినవి యోగం వెంబడిని ఆ మహత్తుకు యడమకు వ్రాశి కుడిని మీందవున్నట్టుగా వ్రాశి ప్రస్తరిస్తేను ప్రస్తారమవును. యిదా ద్రుతాంత ప్రస్తారకుంన్ను లక్షణమని తెలుసుకునేది. इति प्रस्तारः

अथ संख्या

इत्यङ्गयुक्तो यस्तालः तस्य भेदाः कतीतियः।
पृच्छति प्रसभं तस्य वक्तुं संख्याङ्कसन्ततीम्[1] ॥ 159 ॥

इदि[ति] - ఈ ప్రకారాన, अङ्गयुक्तः - అనుద్రుతాద్యం గాల తోడను కూడినటువంటి, यः - ప్రస్తరింపంబడ్డ తాళము యెదిగద్దో, तस्य - ఆ ప్రస్తరింపంబడ్డ తాళానకు భేదాः – తాళభేదాలు, कतीति - యన్ని ఆయెనని, यः - యే జనుండైనాను, पृच्छति - అడిగితేను, तस्य - ఆ జనునికి, वक्तुं - ఆ ప్రస్తరించిన తాళభేదాలకు చెప్పేటందుకు संख्यांकसन्ततीम् - [2]संख्या - సంఖ్యలనేటువంటి అంకనామధేయాలు గలిగినటువంటి, వాంటి యొక్క सन्ततीम् - పంక్తిని,

प्रकल्प्याच्युतरायोऽसौ वक्ति लक्ष्यविचक्षणः।

[प्र]कल्प्य - కల్పించి, असौ - ఈ अच्युतरायः - అచ్యుతరాయల దేవుండు, लक्ष्यविचक्षणः - लक्ष्य - ఉదాహరణ యందు, विचक्षणः - నేర్పరియైన వాండై, పంక్తి, ఆ సంఖ్యాంక సంతతిని చెప్పుచున్నాడు.

पृच्छकेच्छा तालजातान् शुद्धांश समकोष्ठकान्[3]।
तिरश्चीनां वामपूर्वं विलिख्यादङ्क योजनात्[4] ॥ 160 ॥

पृच्छक् - అడిగే జనుని యొక్క, इच्छा - ఇచ్చకు వచ్చిన, तालः - తాళాల వల్లను, जाता - పుట్టినటువంటి शुद्धांश – शुद्धः - పరిశుద్ధాలైనటువంటి अंश - అనుద్రుతాద్యంగాలకు, समा - సమలైన, कोष्ठकान् - యింట్లు గలిగినటువంటి तिरश्चीनां - అడ్డమైన పంక్తిని विलिख्य - వ్రాశి, वामपूर्वं - వామ యడమభాగం, पूर्वं

1. BK – p.400
2. The commentary from here, was found after the next verse, but has been shifted here.
3. BK – p.400
4. BK – p.400

- మొదతానట్టుగాను అఙ్కయోజనాత్ – అఙ్క - లెక్కల యొక్క, యోజనాత్ - వ్రాశే ప్రకారము అథ - అటు తర్వాతను అచ్యుతరాయలు చెప్పుచున్నాడు. యీ వృద్ధి సంఖ్యలుకు అంత్యోపాంత్య తుర్యాష్టమద్వాదశాలు కూడేది. తుర్యాష్టమద్వాదశాలు లేకుంటే తృతీయ సప్తమేకాదశాలు కూడి వ్రాశేది.

Table-1

ఇది అనుద్రుత ప్రస్తారము సంఖ్య

एकद्व्यङ्कौ क्रमान्न्यस्य योजयेद्वामसंभवान्।
अङ्कानन्त्योपान्त्यतुर्याष्टमद्वादशकोष्ठगान्[1] **॥ 161॥**
तुर्याष्टमद्वादशानामभावे तु लिखेत्क्रमात्।
तृतीयं सप्तमं चैव दश चैव पुनः पुनः[2]**॥ 162॥**

एकद्वयंकौ - एक ఒకటి లెఖ్కాను, ద్వయంకౌ - రెండి లెఖ్కాను న్యస్య - వ్రాశి, పీఠికే చేశి, క్రమాత్ - వరుసనే, వామసంభవాన్ - వామ - యడమభాగాన, సంభవాన్ - పుట్టినటువంటి, అన్త్యోపాన్త్యతుర్యాష్టమద్వాదశకోష్ఠగాన్ - అన్త్య – కడపట వున్నటువంటిన్ని, ఉపాన్త్య - కడపటవున్నదానికి దగ్గిర పూర్వాన ఉన్నటువంటిన్ని, తుర్య - నాలుగోదైనటువంటిన్ని, అష్టమ - యెనిమిదోదైనటువంటిన్ని ద్వాదశ - పంన్నెండోదైనటువంటిన్ని, కోష్ఠ - యింట్లను, గాన్ - పొందినటువంటిన్ని అఙ్కాన్ - లెఖ్కను, యోజయేత్ - కూర్చ వలెను. యిటనంగా తాత్పర్యార్థము. అంత్యోపాంత్య తుర్యాష్టమ ద్వాదశకోష్టాలనున్న లెఖ్కలన్ని కలియగూడి తర్వాతి యింటను వ్రాశేదనుట. ఆ వ్రాశేటప్పుడు నాలుగోదిన్ని యెనిమిదోదిన్ని పంన్నెండోదిన్ని అయిన యింట్లు లెఖ్కలు లేకుంటేను వాండికిబదులు. తృతీయ - మూడోదిన్ని, సప్తమం - యేడోదిన్ని. ఏకాదశం చ - పదకొండోదిన్ని అయ్ని యిండ్ల లెఖ్కలు కూడి వ్రాశేది. యీ వ్రాశిన తర్వాత తుర్యాష్టమద్వాదశాలు కలిగె యిల్లు కూడి వ్రాశేదింతే కాని తృతీయ సప్తయేకాదశాలు కూడి వ్రాయంబనిలేదు. పునః పునః - యంతవృద్ధికైనా మాటిమాటికిన్ని యీలాగే వ్రాశేది.

चन्द्राद्याद्यन्तभेदास्ते मीयन्तेऽत्र समुद्भवाः[3]**।**
क्रमादेकादि संख्याङ्ककोष्ठतालां ब्रुवेऽधुना॥ 163॥

అత్ర - యీ సంఖ్యపంక్తి యందు సముద్భవాః - పుట్టిన చన్ద్రాద్యన్త భేదాః - చన్ద్ర అనుద్రుత ఆద్య - మొదటిదిగా గలటువంటి అది - మొదటనుండి అన్త్య - కడపటి దాంకాను భేదాః - తాళభేదాలు, తైః - ఆ సంఖ్యా పంక్తినున్న లెఖ్క చాతను మీయన్తే - తెలియబడును. అధునా - ఇప్పుడు, అనుద్రుత మొదలు కొన్న వరుసనే ఏకాదశ

1. BK – p.400
2. BK – p.400
3. BK – p.400

संख्याङ्ककोष्ठतालान् - एका - ఒకటిలెఖ్క ఆది - మొదలుగా గలిగినటు వంటి సంఖ్యా - సంఖ్య యొక్క అంకలెఖ్కల యొక్క, కోష్ఠ - యింళ్ల యందలి, तालान् - అనుద్రుతాది తాళాలుంన్ను, ब्रुवे - చెప్పెను, వృద్ధి క్రమం చెప్పుచున్నాడు.

अनुद्रुतो द्रुतस्सार्धं बिन्दुमात्रासपादलः।
दलौ चन्द्रदला वक्रोविधुगौ बिन्दुगौ ततः[1]।
चन्द्राकाशयुतोवक्रः प्लुता स्यात् द्वादशे गृहे॥ 164॥

అనుద్రుత మొదట అనుద్రుతాను తర్వాతను, द्रुतः - द्रुతానున్ను ఆ తర్వాతను సార్ధ బిన్దు - द्रुతలో సగం అనుద్రుత గనుక సార్ధ - అనుద్రుతంతో గూడిన బిన్దు - द्रुతాను మాత్రా - లఘువున్ను, सपादलः - లఘువులో నాలుగోపాలు అనుద్రుత గనుక. ఆయను द्रुతకు పాద द्रुతాను అనే నామం చల్లగాను सपादः - అనుద్రుతంతో గూడిన लः - లఘువున్ను, दलौ – అనంగా दः - అంటే द्रुతన్ను పేరు గనుక. द्रुతాను లఘువున్ను चन्द्रदलः - ప్రస్తార కాలాన అనుద్రుత చంద్రాకారం గనుక చంద్ర అనంగా అనుద్రుతకు పేరు గనుక. చంద్ర అనుద్రుతాను, द - द्रुతాను, ल - లఘువున్ను, वक्र - గురువుంన్ను विधुगौ - विधु - అనుద్రుతాను गौ – గురువున్ను, ततः అటు తర్వాత, चन्द्राकाशयुतोवक्रः - चन्द्र - అనుద్రుతతోనుంన్ను, आकाश - द्रुతతోనుంన్ను युतः - కూడినటువంటి, वक्र - గురువున్ను प्लुतस्य द्वादशे गृहे - द्वादशे गृहे - పంనెండోయంటి प्लुतस्य प्लुतముంన్ను

ततः परं तथैकैक कला वर्धनयोगतः[2]।
लिखेद्दपरिकोष्ठानां तदधः कोष्ठसंख्यया।
तावन्त्येव भेदास्स्युः रित्युत्तरमहोच्यताम्[3]॥ 165॥

ततः - ఆ प्लुतము తర్వాత परं - మీందటను उपरिकोष्ठानां - उपरि మీదనుంన్ను, कोष्ठानां - యింట్లకు एकैक - ఒకటొకటి అయినటువంటి कला - అనుద్రుతయొక్క, वर्धन - వృద్ధి యొక్క, योगतः - పొందిక వల్లను. लिखेत् - సంఖ్య వ్రాశేది. तदधः कोष्ठ - సంఖ్యయ. तत् - ఆ వృద్ధి పొందించి వ్రాశిన, అనుద్రుతాంగాల యొక్క अधः - క్రిందట వున్నటువంటి कोष्ठ - యిండ్లయందలి, संख्यया - లెఖ్కల చాతను तावन्त्येव - యెంత సంఖ్యవున్నదో అన్నే भेदाः - అను द्रुతాద్యంగ భేదాలు, स्युः - అవును. అనంగా తాత్పర్యం - యే అంగము క్రిందట యెంత లెఖ్కవుంచుంన్నదో ఆ యంగం ప్రస్తరించగాను అన్ని భేదాలు పుట్టినవనుట. इति - ఇదిని అడిగిన వారితో प्रत्युत्तरं उच्यताम् - చెప్పవలెను. ఇత్యను द्रुతప్రస్తార సంఖ్య. యిది అనుద్రుత ప్రస్తారానకు వృద్ధి మాన సంఖ్య అవును.

---

1. BK – p.400
2. BK – p.400
3. BK – p.400

अथ नष्टम्

येन ता पतितो भेदः किं रूपमिति पृच्छति।
तन्नष्टमुत्तरं पश्य प्रोक्तमच्युतभूभुजा[1]॥ 166॥

येन - యెవ్వని చాతనైనానేమి पतितः - అన్నోదైన భేదः - భేదము, అనంగా తాత్పర్యం - యెన్నో అంగం ప్రస్తరించంగా బుట్టిన తాళాలలోపల యెన్నో తాళానకు యెన్ని ద్రుతాద్యంగాలు ఉండవలెననుట. किं रूपमिति पृच्छते - किं रूपं – యెటువంటి రూపం వచ్చునని पृच्छते - అడుగబడితేను, అడిగితేననుట. तपः - ఆ అడిగినది. नष्टं - నష్టమనిపించును. अस्य - ఆ అడిగినవారికి ఉత్తరం ప్రత్యుత్తరం. अच्युत भूभुजा - అచ్యుతరాయల చాతను उच्यते - చెప్పంబడుచున్నది.

कति भेदानष्टताले तावत् संख्या क्रमाल्लिखेत्।
तत्प्रान्त्य पातनस्थानं पात्यास्तूपान्त्य पूर्वकाम्[2]॥ 167॥

कति - యెన్ని అయినటువంటి भेदाः - భేదాలు, नष्टताले - నష్టమైనటువంటి తాలే - తాళమునందు కలవో तावत् - అంతపర్యన్తముంన్ను संख्यां - సంఖ్యను క్రమात् - అనుద్రుతాద్యంగాలు వల్లను लिखेत् - వ్రాశేది. ఇటనంగా తాత్పర్యం - పడిపోయిన తాళానకు ప్రస్తారమునందు మొదట అనుద్రుతాద్యంగాలలో యే అంగం చున్నదో ఆ యంగం అనుద్రుతలు చేశి ఆయనుద్రుతాలు సంఖ్యామీద వరుసను వ్రాశేదనుట. వ్రాయంగా కడపటి అనుద్రుత క్రిందవున్న సంఖ్య प्रान्त्य पातनस्थानं - అని పాతన అనుద్రుతాద్యంగాలు పుచ్చి వేశేటందుకు स्थानं - నెళవు అవును. पात्यास्तु - మరి మరింన్ని పుచ్చి వెయ్యదగినటువంటి సంఖ్యలైతేను. ఉపాంత్య సంఖ్యకు. पूर्वकाम् - మొదటివైన సంఖ్యలు

पातस्थाने नष्टसंख्या प्रथमं पातयेत्ततः।
शेषतः पातयेदंकान् क्रमादेकैककोष्ठजान्[3]॥ 168॥

पातस्थाने - పాता - ఆయను ద్రుతాద్యంగాలలోను కడపటి అంగము క్రిందవున్న సంఖ్య యొక్క స్థానే - స్థానమందు, नष्टसंख्यां - నష్ట పోయినటువంటి తాళము యొక్క संख्य - సంఖ్యను, पातयेत् - పుచ్చివేశేది. ततः - అటు తర్వాతను ఆ కడపటి సంఖ్యలో పుచ్చివేయ్యంగా మిగిలిన లెఖ్కలోను शेषतः - మిగిలినటు వంటి ఉపాంత్యము మొదలుగా గలిగిన, एकैककोष्ठजान् - एकैक - వొక్కొక్క యింటనే, जान् - పుట్టినటువంటి, अङ्कान् - లెఖ్కను, क्रमात् - వరుసనే पातयेत् - పుచ్చివేశేది. అనంగా తాత్పర్యం - ప్రస్తారానకు మొదట జేశినతాన్కు యెన్ని అంగాలు వుంచున్నదో ఆయనుద్రుతాద్యంగాలలో, కడపటి అంగము క్రిందవున్న సంఖ్య వేరే వ్రాశేది. అందులో, నష్ట తాళ సంఖ్య పుచ్చివెయ్యంగా మిగిలిన లెఖ్కలలోను

1. BK – p.400
2. BK – p.400
3. BK – p.400

एकैकोष्ठांकपातेन भवेदेकद्रुतागमः।
निरन्तरे कोष्ठयुगे पतिते मात्रिकागमः[1]॥ 169॥

एकैकोष्ठांकपातेन - एक - వొక్కటైన, कोष्ठ - యిండ్ల యందలి అంక లెఖ్కలో पातेन - పుచ్చివేయటచాతను एकद्रुतागमः - एक - వొక్కటైన, द्रुत - द्रुतం యొక్క आगम - ప్రాప్తి भवेत् - అవును. निरन्तरे कोष्ठयुगे - निरन्तरे - యడబాయక కూడా వున్న कोष्ठयुगे - कोष्ठ - యిండ్ల యొక్క, युगे - యుగళమందు, पतिते - ఆ వుపాంత్యములెఖ్క పుచ్చివెయ్యంగా మిగిలిన సంఖ్యలోను పుచ్చివేయబడితేను. मात्रिकागमः - मात्रिका - లఘువు యొక్క आगमः - ప్రాప్తి, भवेत् - అవును.

मात्राहेतोस्तृतीये तु पतितो लो गुरुर्भवेत्।

मात्राहेतोः - మాత్రా లఘువు యొక్క, हेतोः - ప్రాప్తి కారణంవల్లను तृतीये तु - మూడో యింటి సంఖ్యను పుచ్చివెంత అయితేను, लः - ఆ మునుపటి లఘువు गुरुः - గురువు भवेत् - అవును.

यत्राङ्कपातनाभावो भवे त्र गुरुहेतो [चतुर्थी गः प्लुतो भवेत्][2]॥ 170॥

గురువు ఆ గురువు యొక్క हेतोः - ప్రాప్తికారణంవల్లను चतुर्थी तु - నాలుగో యింటికి పూర్వసంఖ్యలో పుచ్చివెంప అయితేను. गः - ఆ మునుపటి గురు పుదే [प्लुतो] - ప్లుతము भवेत् - అవును.

यत्रांकपातनाभावो भवेत्तस्मादनुद्रुतः।
अङ्काभावे तालपूर्तिपर्यन्तं चन्द्र लेखनम्[3]॥ 171॥

यत्र - యేకోష్ట మందలియున్న సంఖ్యనైనానేమి अङ्क - మునుపటి సేపించిన సంఖ్యలో पातन - పుచ్చివెంతయొక్క आभावः - లేమి भवेत् - అయితేను, तस्मात् - ఆ పుచ్చివెంత లేకుండుట వల్లను अनुद्रुतः - అనుద్రుతాంగం भवेत् - అవును. अङ्काभावे - యీ రీతి పుచ్చివెయ్యంగాను अङ्क - మరి లెఖ్కకు अभावे - లేమి అయితేను तालपूर्ति पर्यन्तं - ताल - తాళముయొక్క पूर्ति पर्यन्तं - కడవెళ్లేటి పర్యన్తముంన్ను चन्द्र लेखनम् - చంద్ర అనుద్రుత యొక్క వ్రాంత, भवेत् - కావలెను.

संप्रदायं प्रवक्ष्यामि द्रुतलाभादनन्तरम्।
कोष्ठमेकं त्यजेत्तेन पतितेन समन्वितम्[4]॥ 172॥

---

1. This verse is missing in the manuscript, but found interspersed in the commentary and also been commented. Further BK also gives this verse. Hence it has been included.
2. BK – p.400.The suggested reading is based on BK and parts of the verse found in the commentary.
3. BK – p.400
4. BK – p.400

संप्रदायं - సంప్రదాయమును, वक्ष्यामि - చెప్పెదనుట అది యెటువలెనంటె చెప్పుచున్నాడు. సంఖ్య మీదనున్న అనుద్రుతాద్యంగాల కడపటి అంగములు క్రిందనున్న సంఖ్యలో నష్టతాళ సంఖ్య తీసివెయ్యంగా శేషించిన లెఖ్కతోటి పాంత్యము లెఖ్క తీసి వేసితే. సపశితేన ఆపుచ్చివెంతకు వచ్చిన పాంత్యముతోను समन्वितम् - కూడిదాపున వున్న एकं - వొక్కటైన कोष्ठं - యింటి లెఖ్క त्यजेत् - విడిచివేశేది.

लघुलाभात्परं कोष्ठद्वयं ताभ्यां सह त्यजेत्।
गुरुलाभे तु तेभ्योऽथ त्यजेत्कोष्ठत्रयं तदा[1]॥ 173॥

लघुलाभात् - లఘుప్రాప్తి వల్ల परं - మీదటిదైన, कोष्ठद्वयं - మరి రెండింళ్లోపల వెన్క ताभ्यां सह - మునుపు పాలువోయిన రెండింళ్ల లెఖ్కలతో గూడా त्यजेत् - విడ్చి పెట్టేది. गुरुलाभे तु - గురు ప్రాప్తి యందైతేను तेभ्यः - మునుపు పాలు పోయిన మూడు యింట్లతో గూడాను अथ - అటు తర్వాతనున్న कोष्ठत्रयं - మూడు యింట్ల లెఖ్కలు तदा त्यजेत् - విడిచిపెట్టవలెను.

प्लुतलाभे तथा तेभ्यस्त्यजेत् कोष्ठ चतुष्टयम्।
अनुद्रुतस्त्वपातो[पात्यो]ऽथ तस्मात्त्यागो न लभ्यते[2]॥ 174॥

प्लुतलाभे - ప్లుత ప్రాప్తి అవుచునుండంగాను, तथा - అటువలెను, तेभ्यः - ఆ పాలు పోయిన నాలుగింళ్లతో గూడాను कोष्ठ चतुष्टयम् - నాలుగింళ్ల లెఖ్కలు त्यजेत् - విడిచి పెట్టవలను. अपापः - పాలు పోయిన యింటికి అపుడైతేను अनुद्रुत - అనుద్రుత వచ్చును. तस्मात् - ఆ పాలు పోయిన యింటికి మీదవున్న కోష్టానాకైతేను त्यागः - విడిచిపెట్టుట न लभ्यते - పొందంబడదు. పాలు పోయిన యింటికిమాత్రం విడిచిపెట్టేదిగాని ఆ తర్వాతవున్న యిల్లు విడిచిపెట్టవద్దు.

एवं कुर्यान्नष्ट भेदमात्रा पर्यन्तगां क्रियाम्।
तथा नष्टस्य भेदस्य रूपमायाति कौतुकम्[3]॥ 175॥

नष्ट भेदमात्र पर्यन्तगाः - నష్ట పడిపోయిన తాళం యొక్క మాత్రా యెన్ని అంగాలు గలవో పర్యన్త - అన్ని అంగాల పర్యన్తముంన్ను పొందికైనటువంటి క్రియాం - పుచ్చివేశే క్రియలను एवं - ఈ చెప్పిన ప్రకారాన कुर्यात् - చెయ్యవలెను. तथा - ఆశేషించిన లెఖ్కలోను ఆయా యింట్లలోను పుచ్చి వేశేటప్పుడు ప్రాప్తమైన नष्टस्य - పడి పోయి మళ్లా వుద్ధారాన వచ్చిన తాళం యొక్క भेदस्य - భేదం యొక్క रूपं స్వరూపం; कौतुकम् - పరీక్షకుని మనస్సుకు సంతోషమును आयाति - పొందును. పుట్టించుననుట యిందుకు లక్ష్యం. అనుద్రుత ప్రస్తారాన లఘువు పెట్టి ప్రస్తరించంగా ఆరు తాళాలు పుట్టుచున్నవి గనుక. అందులో నాలుగో తాళం పడిపోయ్ని దానికి యెన్ని

1. BK – p.400
2. BK – p.400
3. BK – p.400

అనుద్రుతాద్యంగాలు వుండవలెనంటేను. లఘువుకు నాలుగు అనుద్రుతాలు గనుక, ఆనాలుగు అనుద్రుతలు అనుద్రుత సంఖ్య మీద వ్రాయంగా నాలుగో అనుద్రుత క్రింద క్రిందవున్న అనుద్రుత సంఖ్య ఆరింటి లెఖ్క గనుక అందులో నష్టతాళం నాలుగోది గనుక ఆ నాలుగింటి లెఖ్కను పుచ్చి వెయ్యంగా శేషించిన లెఖ్కలు రెండు గనుక ఆ రెండులోనున్ను ఆ రెంటికి పూర్వాన వున్న మూటి లెఖ్క పాలు పోదు గనుక పాలు వేనందుకు అనుద్రుత లాభం కావలెగనుక అనుద్రుత వచ్చెను. ఆ రెండూ శేషించిన లెఖ్క అటు మూడో యింటి క్రిందికి జరిపి అందులో మూడో యింటి లెఖ్క రెండు గనుక రెండు రెండుంన్ను సరి అయి పాలు పోతేను ఒకయింటి లెఖ్క పాలు పోతే ద్రుతాలాభం గనుక ద్రుత వచ్చెను. ద్రుతకు పాలు పోయిన యింటితో గూడాను మరిఒక తర్వాతి ఇల్లున్ను విడిచిపెట్టేది. अङ्कभावे तालपूर्तिपर्यन्तं चन्द्रलेखनम् అన్నాడు గనుక అటు తర్వాతను ఒక యింటి లెఖ్క లేదు గనుక. తాళపూర్తికి వొక్క అనుద్రుత వచ్చెను. యీ రీతియడమనుండి కుడికేవుచ్చివెయ్యగాను వచ్చిన నష్ట తాళాంగాలు U O U - ఇన్ని అవుచున్న దిగనుక లఘువుబెట్టి ప్రస్తరించంగా ఆరు తాళాలలోను పడిపోయిన నాలుగో తాళానకు అనుద్రుతాను. స్మృత అనుద్రుతాను వచ్చెను, అని ప్రతిపాది ప్రత్యుత్తరం చెప్పేది. యిది నష్టం. ఇకను ఉద్దిష్టానకు లక్షణం.

[अथ उद्दिष्टम्]

भेदमेकं समालिख्य कतमोऽयं वदेत्यथ।
यः पृच्छति तदुद्दिष्टं तस्योत्तरमिहोच्यते[1]॥ 176॥

एकं - వొకటైన भेदं - తాళభేదమును समालिख्य - వ్రాశి अयं - ఇది తాళం భేదం कतमः - ఎన్నో వివద చెప్పుమా. इति - ఇటను अधि - అటు తర్వాతను यः - యవ్వడైనా पृच्छति - అడుగుచున్నాడ तत् - అది, उद्दिष्टं - ఉద్దిష్టమనిపించును. तस्य - వ్రాశి उत्तरं - ప్రత్యుత్తరము इह - ఈ శాస్త్రమందు उच्यते - చెప్పంబడుచున్నది.

उद्दिष्टे चेदिभेत् [च लिखेत्] संख्या सन्ततिं नष्टदत्पुन [नष्टकात्पुनः][2]।
नष्टत्पन्ने तु पतितसंख्यानन्त्ये निपातयेत्।

नष्टोत्पन्ने - నష్టమునందు उत्पन्ने - పుట్టిన యీ సంఖ్య యందు पतितान् संख्यान् - అనంగా నష్టమందు పాలుపోయ్యే సంఖ్యలు अन्त्ये - కడపటి సంఖ్యయందు निपातयेत् - తీశివెయ్యవలెను.

तत्र शेषीकृताङ्कः स्यादुद्दिष्टोत्तरं बभौ[3]॥ 177॥

तत्र - ఆ కడపటి సంఖ్యయందు शेषीकृतांकः - తీశివెయ్యంగా మిగిలినటు వంటి, अङ्कः - లెఖ్క यः - యెదిగద్దో सः - ఆ లెఖ్క उद्दिष्टस्य - ఉద్దిష్టాన్ను उत्तरं

1. BK – p.400
2. Suggested readings are based on BK
3. BK – p.400

- ప్రత్యుత్తరమై బభౌ - ప్రకాశించును. అనంగా తాత్పర్యం - మునుపు చెప్పిన నష్టమందు నడిచిన ప్రకారాన ద్రుతకు పాలు పోయిన యింటి తర్వాతి యింటి సంఖ్యవిడిచి పాలు పోయిన యిల్లు గ్రహించేది. లఘువుకు పాలు పోయిన రెండింట్లు గ్రహించిన తర్వాతి రెండింట్లు విడిచిపెట్టేది. గురువుకు పాలు పోయ్యే మూడు యిళ్లలెక్క గ్రహించి తర్వాతి మూడింళ్ల లెక్క విడిచిపెట్టేది. ప్లుతానకు పాలు పోయ్యే నాలుగింళ్ల లెక్కలు గ్రహించిన తర్వాత మరి నాలుగింళ్ల లెక్కలు వూరికే విడిచిపెట్టేది. ఆ నాలుగింళ్ల లెక్కలు గూడి పాతస్తానము సంఖ్యలో తీశివేశితే యెంత లెక్కమిగులుచున్నదో అన్నో తాళమని చెప్పేది. లక్ష్యం. లఘువు పెట్టి ప్రస్తారించంగానైన తాళాలలోను ఒక తాళానకు అనుద్రుతాననుద్రుతాను వస్తేను అది యెన్నో తాళమని అడిగితేను ఆయనుద్రుతాద్యంగాలు సంఖ్య మీంద వ్రాశిన సంఖ్య 1, 2, 3, 6 న్ను గనుక. పాలువోని మూడో యింటి లెక్కను మొదటియంటివకటి లెక్కను విడిచిపెట్టి పాలు పోయిన రెండో యింటి రెంటి లెక్క పాతస్తానము నందున్న ఆరెంటి లెక్కలో తీశివేయ్యంగా నాల్లు మిగులుచున్నవి గనుక నాలుగో తాళమని చెప్పేది. యిది ఉద్దిష్టం. యికను పాతాళ సంఖ్యకు లక్షణం.

[पाताल संख्या]

अङ्गान्यनुद्रुतादीनि तालेऽमिन् प्रतिथे सति।
भवन्ति कति इत्येवं प्रश्नः पाताल उच्यते[1]॥ 178॥

अनुद्रुतादीनि - అనుద్రుత మొదలైన अङ्गानि - అంగాల अस्मिन् ताले - ఈ తాళము प्रतिथे सति - ప్రస్తరింపంపడుచున్నగాను कति - యెన్ని भवन्ति - అవుచున్నవి इति - ఇటని प्रश्नः - అడుగుట पातालः - పాతాళమని उच्यते - చెప్పంబడును.

संख्या पङ्क्तेरधः पङ्क्तिं समकोष्ठां लिखेदथ।
तत्राप्येकाङ्कयुग्माङ्क क्रमात्कोष्ठद्वयं लिखेत्[2]॥ 179॥

संख्यापङ्क्तेः - సంఖ్య యొక్క పంక్తేः - పంక్తికి అధः - క్రిందటను समकोष्ठां - సమా సమాలైన కోష్ఠాం - యిళ్లుగల్గిన, पङ्क्ति - పంక్తిని, लिखेत् - వ్రాశేది. అథ - ఆ తర్వాతను, क्रमात् - వరుసనే कोष्ठद्वयं - కోష్ఠ - యింళ్ల యొక్క द्वयं - రెండును, एकांक युग्मांग - ఎకాంక - ఒకటి లెక్కను యుగ్మాంగ - రెంటి లెక్కను, तत्रापि - ఆ సంఖ్య క్రింద పంక్తినే लिखेत् - పీఠికెగా వ్రాశేది.

ततोऽन्त्यन्तसमं संख्यापङ्क्त्यंकं च स्वपङ्क्तिगान्।
उपान्त्यादीन् यथायोगं प्रतीन्त्यक्त्वा पुरो लिखेत्[3]॥ 180॥

---

1. BK – p.400
2. BK – p.400
3. BK – p.400

అటు తర్వాతను, అన్త్యం - కడపటి లెఖ్కను తత్సమం - ఆయంత్యానకు సమంగా మీదనున్న సంఖ్యాను పఙ్క్త్యంక - సంఖ్యాను, మక్తే - యెందలి అఙ్కం - లెఖ్కను, స్వవక్తగాన్ [స్వపఙ్క్తిగాన్] - స్వ - తన యొక్క, వక్తం [పఙ్క్తి] - వక్తిని [పంక్తిని] గాన్ - పొందినటువంటి ఉపాన్త్యాదీన్ - ఉపాంత్య మొదలుగాగల లెఖ్కను యథాయోగం - యోగం తప్పకుండాగా ప్రతీన్త్యక్తవా - ప్రతినిధులైన తృతీయసప్తమైకాదశాలు, త్యక్తవా - విడిచిపటట్టి పురః - ముందరను లిఖేత్ - వ్రాశేది.

तत्संख्या कोष्ठपर्यन्तं तदन्त्याद्यंक पञ्चकैः।
मीयन्तेऽनुद्रुतादीनां क्रमादङ्गानि लक्ष्यतः[1]॥ 181॥

తత్ - ఆ వ్రాయుట, అన్త్యాద్యంక పఞ్చకైః - అన్త్య - అంత్యము ఆది మొదలుగా గల, అఙ్క - లెఖ్కయొక్క పఞ్చకైః - అయిదింటు చాతను తత్సంఖ్యా పర్యన్తం - తత్ - ఆ సంఖ్యా - సంఖ్యాపంక్తి యొక్క, కోష్ఠపర్యన్తం - యిళ్లు యెన్ని వుంచుంన్నవో అన్తపర్యన్తమున్ను, అనంగా తాత్పర్యం - అంత్యోపాంత్యతుర్యాష్టమద్వాదశాలకు అన్త్యం - మీది లెఖ్కను లక్ష్యమైన పాతాళ సంఖ్య వల్ల అనుద్రుతాది - అనుద్రుత మొదలుగాగల అఙ్గాని - తాళాంగాలు క్రమాత్ - వరుసనే మీయన్తే - తెలియబడును. అనంగా పాతాళ సంఖ్యలో యింటింట యెన్ని లెఖ్కలు వుంచుంన్నవో అంన్ని ద్రుతలు తాళ సంఖ్యలు కలవని చెప్పేది.

Table-2

इति पाताल संख्या

[अनुद्रुतमेरु लक्षणम्]

अथानुद्रुतमेरोस्तु लक्षणं ब्रूमहेऽधुना।
कतिस्वेच्छागते ताले कृतेऽछिन्ने सुधाकराः[2]॥ 182॥

అథ - అటు తర్వాతను అనుద్రుతమేరోః - అనుద్రుత తల యొక్క మేరోః - మేరువుకు లక్షణం - లక్షణమును అధునా - ఇప్పుడు బ్రూమహే - చెప్పెను. స్వేచ్ఛాగతే తాలే - స్వ - తన యొక్క, ఇచ్ఛా - ఇచ్ఛను గతే - పొందినటు వంటి, అనంగా, తన ఇచ్ఛకు వంచిది అనుట. తాలే - తాళము అఛిన్నే కృతే - ప్రస్తరింపబడుచుండగాను సుధాకరాః - అనుద్రుతలు కతి - యెన్ని కలవంటేను.

तत्संख्या समकोष्ठांकं तिरश्चीनामधोलिखेत्।
पङ्क्तिमेकां ततश्चोर्ध्वंमूलाद्वानैक कोष्ठिकान्[3]॥ 183॥

---

1. BK – p.401
2. BK – p.401
3. BK – p.401

తత్ - ఆ ఇచ్చగతమైన తాళము యొక్క సంఖ్యా - అనుద్రుత సంఖ్యను సమ - అనుగుణమైనటువంటి కోష్ఠ - యిళ్ల అఙ్కాన్ - లెఖ్కలు గల్గినటువంటి, తిరశ్చీనామ్ - అడ్డమైనటువంటి, ఏక - వొక్కటైనటువంటి, పఙ్క్తి - పంక్తికి, అధః - క్రిందటను, లిఖేత్ - వ్రాశేది. తతః - అటు తర్వాతను. ఊర్ధ్వమూలాత్ - ఊర్ధ్వ - మీదట యొక్క మూలాత్ - మొదటి వల్ల వానేక కోష్ఠికాన్ - వాన - తక్కువైన, ఏక - వొక్కటైన కోష్ఠికాన్ - యిల్లుగలిగిన పంక్తిని, అనంగా మీదీ పంక్తి క్రింద పంక్తి ఒక యిల్లు తక్కువగా వ్రాయవలెనుట.

ततः परं द्विद्विकोष्ठवान[हीन]त्वात्सर्वपङ्क्तयः।
प्रभवन्त्यन्तपर्यन्तं तास्वंकावलिरुच्यते[1]॥ 184॥

ततः - అటు తర్వాత పరం - మీదను, द्विद्विकोष्ठवान[हीन]त्वात् - द्विद्वि - రెండేశి రెండేశి అయనా కోష్ఠ - యిళ్లు వాన[హీన]త్వాత్ - తక్కువ అవుట బుట్టుడి సర్వపఙ్క్తయః - సర్వ - సమస్తమైనటువంటిన్ని పఙ్క్తయః - పంక్తులు, అన్త్యపర్యన్తం - మెరువకతెరె పర్యన్తం ప్రభవన్తి - కలవు. అనంగా. రెండో పంక్తి తర్వాత మూడో పంక్తి మొదలుగాగల పంక్తులంన్నిన్ని క్రింది పంక్తి కంటే రెండేశి యింళ్లు తక్కువ చేశి మెరువ వ్రాశేది. తాను ఆ పంక్తుల యెందు అఙ్కావలిః - అఙ్క అంక లెఖ్కల యొక్క అవలిః - పంక్తి उच्यते - చెప్పబడుచున్నది.

एकैकं विलिखेत्तासां कोष्ठयोः पूर्वपूर्वयोः।
तत्राधः पङ्क्तिकोष्ठेषु विषमेषु यथाक्रमम्[2]॥ 185॥

तासां - ఆ పంక్తుల యొక్క కోష్ఠయోః పూర్వపూర్వయోః - మొదటి రెండేశి రెండేశి యింళ్లయందు, एकैकं - ఒకటొకటి వ్రాశేది. तत्र - ఆ మేరువయందు अधः पङ्क्ति - క్రింది పంక్తి యొక్క కోష్ఠేషు - యింళ్ల విషమేషు - విషమాలైనపుడు यथाक्रमम् - వరుస తప్పకుండానట్టుగాను.

लिखेदन्त्योपान्त्यतुर्याष्टम द्वादशकोष्ठगान्।
अङ्कान् समेषु कोष्ठेषु त्यक्तवान्त्यं पूर्ववल्लिखेत्[3]॥ 186॥

విషమేషు - విషమకోష్టాల యందు अन्त्योपान्त्य तुर्याष्टम द्वादश कोष्ठगान् - అంత్యమున్ను ఉపాంత్యమున్ను తుర్యమున్ను చతుర్థమున్ను అష్టమ ద్వాదశాలున్ను కలయంగూడంగానైన లెఖ్కలు లిఖేత్ - వ్రాశేది. సమేషు - సమకోష్టాల యందు अन्त्य - కడపటిలెఖ్కను, त्यक्तवा - విడిచిపెట్టి, पूर्ववत् - విషమాలయందు వలెనె అఙ్కాన్ - లెఖ్కలును, लिखेत् - వ్రాశేది. అనంగాను

1. BK – p.401
2. BK – p.401
3. BK – p.401

సమకోష్టాలయందు అంత్యము విడిచి ఉపాంత్యతుర్యాష్టమద్వాదశాలు కలయం గూడంగానైన లెఖ్కలు వ్రాయవలెననుట.

तुर्याष्टमद्वादशानामभावे ते[तु] यथाक्रमम्।
तृतीयं सप्तमं चैकादशं प्रतिनिधिं लिखेत्[1]॥ 187॥

तुर्याष्टमद्वादशानां - तुर्य - నాలుగో యింటి లెఖ్కను అష్టమ - యనిమిదోయింటి లెఖ్కను, द्वादशा - పండెండో యింటి లెఖ్కను అభావే - లేమి అయినప్పుడు, అనంగా, తుర్యాష్టమాద్వాదశాలు లెఖ్క పుట్టినప్పుడు యథాక్రమమ్ - వరుస దప్పక तृतीयं - మూడో యింటి లెఖ్కను सप्तमं - యేడో యింటి లెఖ్కను एकादशं च - పదకొండో యింటి లెఖ్కను, प्रतिनिधिं - తుర్యాష్టమాద్వాదశాలకు బదులుగాను लिखेत् - వ్రాశేది. అనంగా, నాలుగో యింటి లెఖ్కను పుట్టినప్పుడు మూడో యింటి లెఖ్కను యెనిమిదో యింటి లెఖ్కను పుట్టినప్పుడు ఏడో యింటి లెఖ్కను పండెండో యింటి లెఖ్క పుట్టినప్పుడు పదకొమడో యింటి లెఖ్క కూడి సమ విషమ కోష్టాల యందు లెఖ్కలు వ్రాయవలెననుట.

अथोर्ध्वपङ्क्तौ विषमकोष्टेष्वन्त्यादधस्तनम्।
अन्त्यप्रतिनिधिं कृत्योपान्त्यादि ग्रहणं भवेत्॥ 188॥

अथः - అటు తర్వాతను, ऊर्ध्वपङ्क्तौ - మీది పంక్తియందు विषमकोष्टेषु - విషమాలైన యింళ్ల యందు, अन्त्यात् - కడపటి లెఖ్క కంటెను అधस्तनम् - ఆ కడపటి లెఖ్క క్రిందిది లెఖ్క अन्त्यं प्रतिनिधिं - अन्त्यं - కడపటి లెఖ్కను प्रतिनिधिं - బదులుగాను, कृत्वा - చేశి उपान्त्यादि ग्रहणं - ఉపాంత్యము లెఖ్క आदि - మొదలుగా గల లెఖ్కలను ग्रहणं भवेत् - అనంగా తాత్పర్యం - మీది పంక్తుల యందు విషమ కోష్టాల యందు అంత్యము విడిచి దాని క్రిందట లెఖ్కను తుర్యాష్టమాద్వాదశాల లెఖ్కలను కలయం గూడి వ్రాశేది.

समेत्वन्त्यादिपञ्चात्र नास्ति प्रतिनिधिस्तथा[2]।

అత్ర - యిక్కడ సమేతు - సమకోష్టమందైతేను अन्त्यादिपञ्च - అంత్యోపాంత్య, తుర్యాష్టమద్వాదశా లు అయందుంన్నుకూడి లెఖ్కలు వ్రాశేది प्रतिनिधिः - తృతీయ సప్తమైకాదశాలు नास्ति - లేదు, అనంగా యివి కూడా వద్దనుట.

अस्मिन्मेरावधः पङ्क्तेरेकादि विषमे गृहे॥ 189॥

अस्मिन्मेरा - ఈ యనుద్రుత మేరువందు अधः पङ्क्तेः - క్రిందట పంక్తి యొక్క विषमे - విషమమైన गृहे - గృహమందు.

---

1. BK – p.401
2. BK – p.401

ऊर्ध्वपङ्क्तिक्रमेणैव तालदर्शनमुच्यते[1]।
एकत्रिपञ्चसप्तादि चन्द्रतालान्विनिर्दिशेत्॥ 190॥

ఊర్ధ్వ - మీది పఙ్క్తి - యొక్క క్రమేణైవ - వరుసనే తాలదర్శనం - తాళాల యొక్క దర్శనం ఉచ్యతే - చెప్పంబడుచున్నది. అదెటువలెనంటేను ఎక - వొక్కటైనటువంటి త్రి - మూడైనటువంటి పఞ్చ - అయిదైనటువంటి సప్త - ఏడైనటువంటి అనుద్రుతాలు ఆదిగాగల చన్ద్రతాలాన్ - అనుద్రుతాల తాళాలను వినిర్దిశేత్ - చెప్పేది. అనంగా విషమ కోష్టాలయందు యంత సంఖ్య వుంచున్నదో అంతసంఖ్య వెంబడిన అనుద్రుతలు గల తాళాలు అంన్ని అని చెప్పేది. వూర్ధ్వ పంక్తి వెంబడిన అటు తర్వాతి యింటి లెఖ్క యంత వున్నదో ఆ వెంబడి మూడు అనుద్రుతలు గల తాళాలు అన్ని అని చెప్పేది. ఆ తర్వాత యింటి లెఖ్క వెంబడి ఐదు అనుద్రుతలు గల తాళాలు అంన్ని అని చెప్పేది. ఈ వెంబడినే ఊర్ధ్వ పంక్తిని యెంన్ని యిళ్లు వుంన్నాను అంన్ని యింళ్లకుంన్ను యేడు అనుద్రుతలు తొమ్మిది ద్రుతలు పదకొండెను ద్రుతలు మొదలుగాగల భేతుసులైన అనుద్రుతలు గల తాళాలు ఆయా సంఖ్య వెంబడిని అంన్ని అని చెప్పేది.

समोर्ध्वपङ्क्तिकोष्ठस्थैः क्रमादंकैरूदीरयेत्[2]।
चन्द्रावा[ही]नां चन्द्रयुग्म चतुष्षट्चन्द्रपूर्वकान्॥ 191॥

సమ - సమాలైన ఊర్ధ్వపఙ్క్తి - మీది పంక్తుల యొక్క కోష్ఠ - యిళ్ల యెందెన్నె వున్నటువంటి అఙ్కైः - లెఖ్కల చాతను క్రమాత్ - వరుసనే చన్ద్రాహీనాం - అనుద్రుత నవాతమైన తావైనటువంటి చన్ద్రయుగ్మ - రెండు అనుద్రుతలుంన్ను షట్ - ఆరు అనుద్రుతలుంన్ను పూర్వకాన్ - మొదలుగా గల్గిన

तालान्प्रस्तारसंजातानच्युतेन्द्रनिरूपतः ।

అచ్యుతేన్ద్ర - అచ్యుత రాయల యొక్క నిరూపతः - నిర్దేశము వల్లా ప్రస్తార సంజాతాన్ - ప్రసారము వల్ల, బుట్టిన తాలాన్ - తాళాలుంన్ను ఉదీరయేత్ - చెప్పేది. అనంగా తాత్పర్యం - సమోర్ధ్వ పంక్తి కోష్టాలయందు యెటువలె లెఖ్కలు వుంచున్నదో అటువలెను మొదలు అనుద్రుతలు లేని తాళాలుంన్ను, ఆ తర్వాత రెండును ద్రుతలు గల తాళాలుంన్ను ఆరేశి అనుద్రుతలు గల తాళాలుంన్ను, మరింన్ని ఆ మీది యెనిమిది అనుద్రుతలు గల తాళాలుంన్ను మొదలైన సమాన ద్రుతలైన తాళాలు చెప్పెవలననుట.

इत्युक्त लक्षणं मेरुः लक्ष्यां निर्दिशति स्वयम्[3]॥ 192॥

ఇతి - ఈ రీతిని ఉక్త చెప్పంబడిన లక్షణం - లక్షణము గల మేరుः - అనుద్రుత మేరువు లక్ష్యాత్ - ఉపహరణం వల్ల నిర్దిశతి - చూపుచుంన్నాడు.

---

1. BK – p.401
2. BK – p.401
3. BK – p.401

Table-3

इत्यनुद्रुत प्रस्तारे अनुद्रुत मेरुः

[द्रुतमेरु लक्षणम्]

प्रस्तारेऽनुद्रुते बिन्दुहीनैकद्व्यादि संभवान्।
तालान् दर्शयितुं मेरुः प्रोच्यतेऽच्युतभूभुजा[1]॥ 193॥

అనుద్రుతే ప్రస్తారే - అనుద్రుత ప్రస్తారమందు బిన్దుహీనైకద్వ్యాది సంభవాన్ - బిందు ద్రుతతోను హీనా రహితాలైనటువంటిన్ని ఎక - వొక్కడైనటువంటిన్ని ద్వి - రెండైనటువంటిన్ని ద్రుతలు అది మొదలుగా గలిగిన, సంభవాన్ - పుట్టినటువంటి తాలాన్ - తాళాలను దర్శయితుం - చూచేదికొరకు మేరుః - మేరువు అచ్యుతభూభుజా - అచ్యుతరాయలుచాతను ప్రోచ్యతే - చెప్పంబడుచున్నది. అనంగా అనుద్రుత ప్రస్తారమునందు బిందు హీనాలైనటువంటిన్ని ఒకద్రుతతో కూడుకున్నటువంటిన్ని, రెండు ద్రుతలతో కూడుకున్నటువంటిన్ని, మూడు ద్రుతలతో కూడుకున్నటువంటిన్ని, ఏకోత్తర వృద్ధిగా ద్రుతయుక్తాలైన తాళాలును యేర్పాటు చేశేది కొరకు అనుద్రుత ప్రస్తారమునందు ద్రుత మేరువు అచ్యుతరాయల చాత చెప్పంబడుచున్నదనుట.

शशाङ्कमेरुवत्कोष्ठाः द्रुतमेरूर्विलिख्यताम्।
तत्र पङ्क्तिषु सर्वासु प्रथमे प्रथमे गृहे[2]॥ 194॥

శశాఙ్క మేరువత్ - అనుద్రుత మేరువందుంబలెనే ద్రుతమేరూ - అనుద్రుత ప్రస్తారాను ద్రుత మేరువందు కోష్ఠాన్ - యిళ్లను, లిఖ్యతామ్ - వ్రాయవలెను. అనంగా అనుద్రుత మేరువును మునుపుయేలాగున పంక్తులుంన్ను, యిళ్లుంన్ను వ్రాశినారో ఆలాగే ద్రుతమేరువుకు వ్రాయవలెననుట. తత్ర - ఆ ద్రుతమేరువందును సర్వాసు - సమస్తమైన, పఙ్క్తిషు - పంక్తులయందు ప్రథమే ప్రథమే - మొదటి మొదటి గృహే - యింటియందు

लिखेदेकाङ्कमेकाङ्कंततोऽधः पङ्क्तिरुच्यते।
त्यक्तोपान्त्यतयान्त्यादीनभावे प्रतियोगतः[3]॥ 195॥

ఎకాంక - ఎక - వొక్కటొక్కటి లిఖేత్ - వ్రాశేది తతః - యీలాగున మొదటి మొదటి యింళ్ల పీఠికలు చేశి ఒకటొకటి వ్రాశిన తర్వాతను అధః పఙ్క్తిః - పంక్తి క్రిందటి ఉచ్యతే - చెప్పంబడుచున్నది. త్యక్తోపాన్త్యతయా - త్యక్త - విడువంబడ్డది ఉపాంత్యములు గలుగుట చాతను. అన్త్యదీన్ - అన్త్య - సంఖ్యను ఆది మొదలుగాగల సంఖ్యనుంన్ను

1. BK – p.401
2. BK – p.401.Grammatical errors are rectified based on BK reading
3. BK – p.401

నభావే - తుర్యాష్టమద్వాదశాలు లేనప్పుడు ప్రతియోగతః - బెదులైన తృతీయా సప్తమైకాదశాలకు సంయోజ్య - కూర్చేది

संयोज्य विलिखेदग्रे तालसंख्यागृहावधि।
अथोर्ध्वपङ्क्तौतस्योपान्त्यस्याधस्तांपरिग्रहेत्[1] ॥ 196 ॥

సంయోజ్య - యీలాగున గూర్చి అగ్రే - ముందరి తాల సంఖ్యా గృహావధి - తాల - తాళాల యొక్క సంఖ్యా - సంఖ్యల యొక్క గృహ - యింళ్ల యొక్క అవధి - మెరగాను విలిఖేత్ - వ్రాశేది. అనంగాను తాత్పర్యం - ద్రుతమేరువందు క్రింది పంక్తిని ఉపాంత్య సంఖ్య విడిచిపెట్టి అంత్య సంఖ్యను తృతీయాముంన్ను తుర్య సప్తమ అష్టమ ఏకాదశ ద్వాదశాలు అయిన సంఖ్యలు కలయం గూడి ముందరి ముందరి తాళాన యిండ్లను కడవెళ్లా వ్రాయవలెననుట. అథ - యీలాగున వ్రాశిన తర్వాతను ఊర్ధ్వపఙ్క్తౌ - మీది పంక్తి యందు, తస్య - ఆ ఉపాన్త్యస్య - ఉపాంత్యము యొక్క అధఃస్థాం - క్రింది వున్న యింటి లెఖ్కను పరిగ్రహేత్ - పుచ్చుకునేది.

तथा पञ्चकसंयोगमश्रि[योगं अत्र][2] लेख्यं पुनः पुनः।
सर्वास्वेदं[स्त्वेवं][3] प्रतिनिधिं न कुर्यादत्र पूर्ववत्[4] ॥ 197 ॥

తథా - అటువలె ఉపాన్త్యం - క్రింది లెఖ్క పుచ్చుకొని పఞ్చక సంయోగం - పంచక ఆ వుపాంత్యము క్రింది లెఖ్కతోను, నాలుగో యింటి లెఖ్కతోను, యెనిమిదో యింటి లెఖ్కతోను, పన్నెండో యింటి లెఖ్కతోను, అంత్యముతోను యీ అయిదింటి సంయోగము కూడానట్టుగాను వ్రాయవలెననుట. సర్వాస్తు - సమస్తమైన మీది పంక్తులయింళ్ల యెందెల్ల యీలాగే వ్రాశేది. ప్రతినిధిం - ప్రతినిధిని పూర్వవత్ - ఆది పంక్తి యెదుంబలెనె న కుర్యాత్ - చెయ్యవద్దు.

అనంగా క్రింది పంక్తి యింళ్ల వ్రాశినట్లా తృతీయ సప్తమైకాదశాలు వ్రాయవద్దనుట.

तालानूर्ध्वक्रमेणैव क्रमात् द्रुतविवर्धितान्।
एकद्वित्रिचतुः पञ्चद्रुततालान्विलोकयेत्[5]।

ఊర్ధ్వక్రమేణ - వూర్ధ్వ పంక్తి యొక్క క్రమము చాతను క్రమాత్ - వరుసనే ద్రుతవివర్ధితాన్ - ద్రుత - ద్రుతల చాతను - వివర్ధితాన్ - ఏకోత్తరవృ అయినటువంటి. ఎకద్విత్రిచతుః పఞ్చతాలాన్ - ఎక - వక్కటైనటువంటిన్ని ద్వి - రెండైనటు వంటిన్ని త్రి - మూడైనటువంటిన్ని చతుః - నాలుగైనటువంటిన్ని పఞ్చ - అయిదైనటువంటిన్ని

1. BK – p.401. Grammatical errors have been rectified based on the readings in commentary and BK
2. Suggested reading based on BK
3. BK gives तदात्वेवं
4. BK – p.401
5. BK – p.401

द्रुत - द्रुతల చాత దొడ్డదైనటువంటి तालान् - తాళాలను, विलोकयेत् - చూపేది. అనంగా ఊర్ధ్వ పంక్తి క్రమాన మొదట ఒక द्रुतం గల తాళాలను రెండు द्रुతలు మూడు द्रुతలు, నాలుగు द्रुతలు, ఐదు द्रुతలు యీ ప్రకారాన యేకోత్తర వృద్ధిగాను గూర్చంబడ్డ द्रुతలు గల తాళాలను యింళ్ల వెంబడినున్న లెఖ్కలవల్ల యింన్నింన్ని అని చెప్పేది.

समेषु विषमेष्वेवं द्रष्टयं बुद्धिमत्तरैः[1]॥ 198॥

समेषु - సమాలైనటువంటింన్ని विषमेषु - విషమాలైనటువంటింన్ని యింళ్ల యందు एवं - ఈ ప్రకారానకు, द्रष्टयं - చూడదగినది.

Table-4

इति अनुद्रुत प्रस्तारे द्रुतमेरुः
अथ लघुमेरुः

लघुमेराविष्टतालः द्रुतद्विगुणसंख्यया।
कोष्ठपङ्क्तिं[2] लिखित्वात्र कुर्यात्कोष्ठत्रयोनिताम्[3]॥ 199॥

लघुमेरौ - లఘుమేరు వందు इष्टताल - యిచ్చ వచ్చినటువంటి తాళము యొక్క द्रुतद्विगुणसंख्यया - द्रुत - द्రుతల యొక్క द्विगुण - యినుమడి అయిన సంఖ్యయా - లెఖ్కచాతను कोष्ठपङ्क्तिं - कोष्ठ - యింళ్ల యొక్క पङ्क्तिं - పంక్తిని लिखित्वा - వ్రాశి अत्र - యీ లఘు మేరువందు कोष्ठत्रयोनिताम् - कोष्ठ - యింళ్ల యొక్క त्रय - మూటను उनिताः - తక్కువగా జాయబడ్డటువంటిది. అనంగా తాత్పర్యం - లఘుద్రుత ప్రస్తారమునందు ప్లుతానకు లఘువు లిఖించేటప్పుడు ఇష్ట తాళ ద్విగుణ సంఖ్యయా అని గ్రంథకారుడు చెప్పినాడు గనుక. ప్లుతం द्रुతలు వెయ్యగాను ఆరవుచున్నవి గనుక ఆయారు द्रुతలు యినుమడిస్తేను పండెండు అవుచున్నవి గనుక. ఆ పండెండు యిళ్లు గలుగ కింది పంక్తి వ్రాశేది. అటు తర్వాత మూడింళ్లు తక్కువగాను రెండో పంక్తి వ్రాశేది.

पङ्क्तिं द्वितीयां तदनु तदूर्ध्वोर्ध्वास्तु पङ्क्तयः।
चतुश्चतुः कोष्ठहीनाः कार्याः प्रान्तसमाङ्किताः[4]॥ 200॥

पङ्क्तिं द्वितीयां तदनु - రెండో పంక్తి వ్రాశి तदनु - ఆ తరవాతను तदूर्ध्वोर्ध्वास्तु पङ्क्तयः - తథ - ఆ లఘు మేరువు యొక్క ऊर्ध्वोर्ध्वाः - మీది మీదివైనటువంటి पङ्क्तयः

1. BK suggests a different reading, though it is not given in the manuscript, thus: धीमत्तरैश्च द्रष्टव्यं समेषु विषमेषु च
2. BK - संख्यां
3. BK – p.401
4. BK – p.401

- పంక్తులు చతుశ్చత్తుः కోష్ఠహీనాः - చత్తుశ్చత్తుः నాలుగు నాలుగైన కోష్ఠ - యింళ్లతో హీనాः - యెడబాశినటువంటివి గాను కార్యాः - చెయ్యవలెను. ప్రాన్తసమాకితాः - ప్రాన్త - ఆ మలయందు సమాः - సమాలైనా, అఙ్కితాः - లెఖ్ఖలు గలిగినవైయుండును.

तास्वादि पङ्क्तौ प्रथमे कोष्ठद्वन्द्वे लिखेत्क्रमात्।
एकद्व्यङ्कावथोर्ध्वासु पङ्क्तिष्वाद्यादिमे उभे [1] ॥ 201 ॥

तास - ఆ పంక్తులలోను आदि - మొదటి పంక్తి యందు, प्रथमे - మొదటిదైన कोष्ठद्वन्द्वे - కోష్ఠ - యింళ్ల యొక్క द्वन्द्वे - రెంటి యందు, एकद्व्यङ्का - एक - ఒకటి లెఖ్ఖను द्व्यंङ्का - రెంటి లెఖ్ఖను क्रमात् - వరుసనే लिखेत् - వ్రాశేది. अथ - తర్వత ऊर्ध्वासु - మీదటిదైనా पङ्क्तिषु - పంక్తులయందు आद्यादिमे - మొదటి మొదటి गृहे -యింటింటను.

क्षिपेदेकांकमेकांकं शेषकोष्टेष्वथ क्रमात्।
लिखेत्तुर्यान्परित्यज्य क्रमादन्त्यादियोगतः [2] ॥ 202 ॥

एकांकमेकांकं - ఒకటొకటిని क्षिपेत् - వ్రాశేది अथ - అటు తర్వత शेषकोष्टेषु - शेष - మిగిలినటువంటి कोष्ठ - యింళ్లయందు क्रमात् - వరుసనే तुर्यं - నాలుగో యింటను परित्यज्य- విడిచి - क्रमात् - వరుసనే अन्त्यादि योगतः- అంత్యము ఆది మొదలుగా గల వాటి యొక్క योगतः - యోగము వల్ల నుండి लिखेत् - వ్రాశేది.

तत्राष्टमद्वादशयोरभावे प्रतियोगतः।
उपरिस्थासु तुर्याधः तुर्या प्रतिनिधिर्भवेत् [3] ॥ 203 ॥

ఆ క్రింది పంక్తి యందు अष्टम - యెనిమిదో యింటి లెఖ్ఖను द्वादशयोः - పండెండో యింటి లెఖ్ఖకు, अभावे - అభావమైతేను प्रतियोगतः - ప్రతినిధులైన సప్తమ యేకాదశాలు గూడి వ్రాశేది. అనంగా క్రింది పంక్తి యందు పీఠిక వొక్కటిని రెండునుచ్చే తుర్యం విడిచి అంత్యమున్ను, ఉపాంత్యమున్ను అష్టమున్ను ద్వాదశమున్ను అష్టమ ద్వాదశాలు లేకుంటేను సప్తమైకాదశాలు కూడి యింళ్లుకు లెఖ్ఖలు వ్రాశేదనుట. उपरिस्थासु - మీది పంక్తుల యందు तुर्याधस्तुर्या - तुर्या - నాలుగోయింటికి अधः - కిందిటి యింటి నాలుగోదైనా యింటి లెఖ్ఖ प्रतिनिधिः - ప్రతినిధి भवेत् - అవును.

एवमन्त्यादिभिर्युक्त मंकमग्रे पुनः पुनः।
द्रुतवल्लघुतालं च हीनैकद्व्यादिकान्लिखेत् [4] ॥ 204 ॥

---

1. BK – p.401, Commentary interprets as गृहे
2. BK – p.401
3. BK – p.401
4. BK – p.401. The seond half of the verse is totally different in BK.

एवं - ఈ ప్రకారాన, अन्त्यादिभिः - అంత్యము ఆదిభిః - ఆదిగాగల లెఖ్కలతో యక్తము కూడుకున్నట్టుగాను, अग्रे – ముందరను పునః పునః మాటిమాటికిన్ని लेख्यं - లెఖ్కలు వ్రాశేది. అనంగా అంత్యోపాంత్య అష్టమ ద్వాదశాలుంన్ను అంత్యము క్రిందనుంన్న క్రింద పంక్తి యింటికి నాలుగోదయినట్టి లెఖ్కను గూర్చి మీది పంక్తుల యిండ్ల వ్రాశేది. द्रुतवत् - ద్రుతమేరు వందుంబలెనే వూర్ధ్వపంక్తియంబడిని हीनैकद्व्यादिकान् - हीन - లఘు హీనాలయిన విన్ని - एक – ఒకటిన్ని, द्वि - రెండుంన్ను ఆది మొదలుగాగల - लघुतालान् - లఘు తాళాల वदेत् - చెప్పేది. అనంగా వూర్ధ్వపంక్తుల యంబడిని మొదట లఘువులు లేని తాళాలని చెప్పేది. ఆ వెనక ఒక లఘువు గల తాళాలుంన్ను ఆ వెనక రెండు లఘువులు గల తాళాలుంన్ను యిన్ని న్ని అని వొక్కొక్క లఘువు యింటికి పెంచ్చుగా గూర్చి చెప్పేది. ఈ మేరువు లఘు మేరువు .

Table-5

इति अनुद्रुतप्रस्तारे लघुमेरुः
गुरुमेरु लक्षणम्

गुरुमेरावधः पङ्क्तिः सप्तकोष्ठानिता परा।
द्वितीयाद्याः पङ्क्तयस्तु वसुकोष्ठोनिता मताः[1] ॥ 205 ॥

గురుమేరా - గురుమేరు వందు అధ పఙ్క్తి - క్రింద పంక్తి सप्तकोष्ठानिता – సప్త - ఏడైన, కోష్ఠా - యిళ్లు ఊనిత - తక్కువగా గలవిగా కార్యః - చేశేది పరాः- మీదదివైనటువంటి द्वितीयाद्याः – द्वितीय - రెండోది – అద్యాः – మొదలుగాగల పఙ్క్తయస్తు – పంక్తులయితేను वसुकोष्ठोनिता - वसु - యెనిమిదైన కోష్ఠ - యిండ్లు ఊనిత - తక్కువగా గలది मताः – సంమతింపంబడ్డది.

एव2मन्त्यसमे मेरौ लेख्याधः पङ्क्तिकादिमान्।
एकद्व्यंङ्क क्रमान्न्यस्य लघोरन्त्यादि [लिखेदन्त्यादि][3] पञ्चकम्[4] ॥ 206 ॥

ఎవం - యీ ప్రకారానను అన్త్యసమే - అన్త్య - ఉపకోష్టాలకు సమే - సమాలుగా గలిగిన మేరౌ – గురుమేరు వందు, అధः పఙ్క్తి - క్రిందటి పంక్తి లెఖ్క వ్రాయతగినది. అదెటువలెనంటే వ్రాశే ప్రకారం చెప్పుచున్నాడు. आदिमान् – మొదటి యింటనుండి एकद्व्यङ्क - ఒకటొకటిన్ని द्व्यङ्क - రెండుంన్ను क्रमात् - వరుసనే न्यस्य పీఠికగా వ్రాశి, अन्त्यादि पञ्चकम् - अन्त्य - అంత్యము ఆదిగా గలిగినటువంటి సంఖ్యల

1. BK – p.401
2. Manuscript gives पुन, rading based on commentary. BK gives इत्थ
3. Reading is suggested based on the Commentary and BK
4. BK – p.401

యొక్క పఞ్చకమ్ - పంచకమును లిఖేత్ - వ్రాశేది. అనంగా అంత్యోపాంత్య చతుర్థాష్టమద్వాదశాలు అయిదుంను గూడి వ్రాయవలెననుట.

अष्टमाङ्कं त्यजेत्तत्र पुनः पुनरयं दधिः [सुधीः][1]।
तत्रतुर्यादिकोष्ठानामभावेप्रतिकल्पतः [प्रतिकल्पनम्][2] ॥ 207 ॥
अथोपरि गतास्वत्र पङ्क्तिष्वाद्यादि कोष्ठके।
अभावैकैकमेकांकं मन्त्यादीन् चतुरः क्रमात्[3] ॥ 208 ॥

తత్ర - ఆ క్రింద పంక్తి యందు అష్టమాఖ్య - యెనిమిదో సంఖ్యను త్యజేత్ - కూడక విడిచేది తుర్యాది కోష్ఠానాం - తుర్య - చతుర్థము ఆది - మొదలుగా గల కోష్ఠ - యిండ్ల లెఖ్కలకు ఆభావః - లేమి అయితేను అనంగా తుర్యద్వాదశాలు లేనప్పుడే అనుట. ప్రతికల్పనమ్ - ప్రతినిధులయిం తృతీయైకాదశాలు కూడి వ్రాయవలెనను. అథ - అటు తర్వాత ఉపరిగతాసు - మీద వుంనటువంటి పఙ్క్తిషు - పంక్తుల యందు, ఆద్యాది కోష్ఠకే - మొదటి మొదటి యిండ్లయందు ఏకైకమేకాంకం - ఏకైకం - ఒకటొకటైన అఙ్కం - లెఖ్కను అత్ర - యీ మేరువందు లిఖేత్ - విధికేలు వ్రాశేది. అన్త్యాదీన్ - అంత్యము మొదలుగాగల చతురః - నాలుగైన సంఖ్యలున్ను క్రమాత్ - వరుసనే కూడి వ్రాశేది. అనంగా అంత్యోపాంత్యతుర్యద్వాదశాలు నాలుగున్ను గూడి వ్రాయవలెననుట.

अष्टमस्याष्टमाधस्थं कृत्वा प्रतिनिधिं लिखेत्।
तुर्यादिष्वप्रतिनिधिरथ तालान्विलोकयेत्[4] ॥ 209 ॥
अधोभागादाशिखान्तं गुरूहीनमथैकगम्।
द्विगत्रिगचतुर्गादितालरुपं विलोकयेत्[5] ॥ 210 ॥

అష్టమస్య - యెనిమిదో యింటి లెఖ్కకు అష్టమధస్స్థం - అష్టం - కింద పఙ్క్తిః - యెనిమిదో యింటి లెఖ్కకు పూర్వాన యెనిమిదో యింటనుంన్న లెఖ్క ప్రతినిధిం కృత్వా - ప్రతినిధిగా జేశి వ్రాశేది. తుర్యాదిషు - తుర్యము మొదలుగాంగల వాంటియందు అప్రతినిధిం - ప్రతినిధి లేదు. అనగా మీది పంక్తులయందు తృతీయ ఏకాదశాలు చూడ పనిలేదనుట. అథ - అటు తర్వాత తాలాన్ - తాళాలను విలోకయేత్ - చూచుకునేది. ఆ చూచుకునే ప్రకారం చెప్పుచుంన్నాడు. అధోభాగాత్ - ఊర్ధ్వ పంక్తులయంబడిని కిందనుండిన్ని ఆ శిఖాంతం మీది పర్యంతముంన్ను కిందటి మొదటి యింటను గురూహీనం - గురువులు లేని తాళానుంన్ను ఆ వెనకరెండో యిల్లు మొదలుకొని. ద్విగం - రెండు గురువులు గల తాళానుంన్ను త్రిగం- మూడు గురువులు గల తాళానుంన్ను

1. Reading is suggested based on BK
2. BK – p.401, Reading is suggested based on BK.
3. BK – p.401, BK reading differs slightly
4. BK – p.401
5. BK – p.401

चतुर्गः - నాలుగు గురువులు గల తాళానుంన్ను ఆది మొదలుగాంగ ఆ తాళాలను విలోకయేత్ - చూచుకునేది.

Table-6

इति अनुद्रुतप्रस्तारे गुरुमेरुः

[प्लुतमेरु लक्षणम्]

प्लुतमेरावधः पङ्क्ति कोष्ठैकादशहीनतः।
द्वितीयां विलिखेत्वत्र तदूर्ध्वाः पङ्क्तयः पराः[1]।
द्वादश द्वादशोना स्युः दक्षिणाग्रसमन्विता॥ 211॥

